శ్రీ

స్పృశ్యాస్పృశ్య వివేకము

అను

సనాతన ధర్మ ప్రచారము.

ఇది

పశ్చిమ గోదావరి మండలస్థిత ఏలూరు పట్టణ నివాసస్థులు,
పశ్చిమ గోదావరిజిల్లా వర్ణాశ్రమ ధర్మోద్ధారక సంఘసభ్యులు నగు

బ్రహ్మశ్రీ

కలపర్తి వెంకట కృష్ణశర్మ పాకయాజి

విరచితము.

133

ఏలూరు, పట్టాభిరామా ముద్రాక్షర శాలయందు ముద్రింపబడియె.

నవంబరు, 1934.

మొదటి కూర్పు 1000 ప్రతులు.

సర్వహక్కులు గ్రంథకర్తవి]

[వెల రు **0-8-0**

ఈగ్రంథములు వలయువారు:—

ఈ దిగువనున్న చిరునామాకు వ్రాయుడు.

వి. పి. ఖర్చులు కొనువారే భరించవలెను.

వక్కసారిగా పది ప్రతులు కోరువారికి రు 4-0-0 లకే పంపబడును.

సనాతనధర్మ ప్రచారముకొరకు స్వల్పఖరీదు వేయబడినది.

చిరునామా:—

బ్రహ్మశ్రీ

కలపర్తి వెంకట కృష్ణశర్మ పాకయాజిగారు,

పవరుపేట-ఏలూరు.

పశ్చిమ గోదావరి జిల్లా.

బ్రహ్మశ్రీ కలపర్తి వెంకటకృష్ణశర్మ పాకయాజి,

[illegible]

శ్రీ మహాగణపతయేనమః.

గ్రంథపీఠిక.

సనాతన ధర్మాభిలాషులైన మహాజనులారా !

నేను చిన్నతనమునుండియు సనాతనధర్మాసక్తి గలవాడ నగుటచే పశ్చిమ గోదావరిజిల్లా వర్ణాశ్రమ ధర్మోద్ధారక సంఘ సభ్యునిగా ది 17-12-33 సం॥రం తారీఖున ప్రవేశించు ప్రసక్తికలిగినది. అంతటి నుండి అప్పుడప్పుడు జరుగు సభలలో పండితులచే సనాతనధర్మబోధలు జరుపబడుచుండెను. సనాతన ధర్మములన్నియు శ్రుతి, స్మృతి, పురాణాదులయందుండువాటిని అందరును సులభముగా గ్రహించు సాధ్యములు గానందున వివిధ గ్రంథాభిప్రాయములను క్రోడీకరించి వాటినన్నిటిని అందరికి సుబోధముగా చేయవలయునను తలంపుతోనుండి అల్పజ్ఞుడనైన నేను యీపనికి పూనుకొనుట అశక్యమని యెరిగియున్నప్పటికి సనాతనధర్మ నిర్మూలమగుచుండుటను సహించలేక యథాశక్తిగా విమర్శించి స్పృశ్యాస్పృశ్య వివేకము అను సనాతనధర్మ ప్రచారము అను పేరుతో దీనిని రచించియున్నాను. యిది కొంతవరకైనను సనాతనధర్మ బోధకు సహకారియగునని నాతలంపు. ఈ వ్యాసమును అఖిల భారతవర్షీయ దేవాలయ సంరక్షక దినమందు ది 6—5—34 తేదీని యేలూరులో సాహిత్యవిశారద బ్ర॥ కోన వెంకటాద్రియశర్మగారధ్యక్షతవహించిన సభలో ఉపన్యసించబడి ప్రశంసించబడెను. పిమ్మట యేలూరులో ఆ 1934 సం॥రం మే నెల 25, 26 తేదీలను జరిగిన ఆంధ్ర(రాష్ట్ర) వర్ణాశ్రమ ధర్మోద్ధారక సభవారిని సనాతనధర్మ ప్రచారార్థము దీనిని ప్రకటించుటకు కోరబడినది. ఆ సభవారు దీనిని ముద్రించుట కుపేక్షించినందున నేను ప్రతికాప్రచారము చేయుచుంటిని. దానిని చదివిచూచిన కొందరు పండితులున్నూ విద్వద్బృందమున్నూ

దీనిని గ్రంథరూపముగా ప్రచురించిన యెడల సనాతనులకు మిక్కిలి ఉపయోగకరముగను సనాతనధర్మ మార్గదర్శిగనున్నూ ఉండునని నాతో ప్రత్యక్షముగను జాబులమూలముగను తెల్పియున్నారు. అట్టి వారిలో ముఖ్యుడగు శ్రీవేదమూర్తులైన బ్రహ్మశ్రీ ద్వైతాద్వైతమతస్థాపకులగు శ్రీకోటీశ్వరదీక్షితులవారు శ్రీభావ సం॥రం కార్తీక శుద్ధనవమీ గురువారం ది-15-11-34 తేదీని కృష్ణాజిల్లా కైకలూరు గ్రామంలో జరుపబడిన నిశ్చయించిన శ్రీచిదానంద సరస్వతియతీంద్రుల (పూర్వాశ్రమము వేద వేదాంగవేత్తయైన బ్రహ్మశ్రీ నందిరాజు లక్ష్మీనారాయణ దీక్షితులు) వారి అరువది వక్కటవ ఆరాధన సందర్భములో జరుపబడిన సభలో సనాతన ధర్మప్రచారార్థము దీనిని గ్రంథరూపముగా ముద్రించ ప్రోత్సహించినందున ముద్రించు ప్రసక్తి కలిగినది. ఈ గ్రంథములో సర్వజనులు జననాది మరణ పర్యంతము సర్వకాలముల యందును అపవిత్రపదార్థ స్పర్శాది నిషేధపూర్వకముగా సర్వేంద్రియముల ద్వారా తమతమ శరీరములను పవిత్రము చేయుచుండుట మూలమున సాత్త్విక తేజోశక్తిని వృద్ధిచేసుకొనుచుండుటయే సనాతన ధర్మ నిర్ణయమనియును అందువలన పొందు ప్రయోజనమున్నూ వివరించబడి యున్నది. మరియు సర్వజనులు ముఖ్యముగా ఆచరించి పవిత్రులై ఉత్తమపదవి నందదగిన సనాతన ధర్మములన్నియు సాధ్యమయినంతవరకు సూక్ష్మముగా దీనిలో సంగ్రహించబడినవి. యజ్ఞములు జాతర లందు పశువధను గురించియు చర్చించబడినది. సనాతన ధర్మములన్నియు అవస్థచే పూర్తిగా ఆచరించలేకపోయినప్పటికి వాటియందు విముఖత్వము వహించక పూర్తి నమ్మకము గలిగియుండి యథాశక్తిగా ఆచరించువారందరు సనాతనులని భావించబడుదురు. దీనిలో శ్రుతి స్మృతి పురాణాదుల ననుసరించి వ్రాయబడినదే స్వల్ప హింశమున్ను సదా నమ్మక యితరమతా వేశముచే వర్తించుచు పిడివాదమును సిద్ధపడువారున్నూ పూర్వజన్మకర్మానుగుణ్యముగా బ్రహ్మ క్షత్రియ

వైశ్య శూద్ర చండాలాదులలోనున్ను యితర క్రిమికీటకా తరుగుల్మల తాదులలోనున్నున్ను జన్మలున్ను కష్టసుఖములున్ను కలుగుచుండు నను నమ్మకములేని వారందరున్ను సనాతనులుగా మొంతమాత్రము భావించబడరు. దీని తరువాత నుదహరించబడిన సనాతన ధర్మ ములాల మగు నిత్యకర్మలలో ద్విజాతులు వాడతగిన సంకల్పములో నిదగు దేశము, కాలము, కర్త యొక్క వివరము వలనగూడ సనాతన ధర్మ విషయము లనేకములు గ్రహించగలరు. ఒక్కొక్క విషయ మును గురించి సూక్ష్మాతి సూక్ష్మములగు విశేషాంశములున్నప్పటికి గ్రంథవిస్తరభీతిచే విరమించటమైనది. ఇందలి లోపములు పండితులు సహేతుకముగా తెల్పినయడల రెండవముద్రణములో సవరించుకొందును. తమ జీవితమును యోగ్యముగా నడపిననే ఉత్తమజన్మలుగాని మోక్షా ప్రాప్తతగాని కలుగునను నమ్మకముగలవారందరు ఈ గ్రంథము ఒక్కొక్క ప్రతిని వద్దనుంచుకొని పఠించుచుండిన విశేషాంశములు గ్రహించ గలరు. గనుక దీనిని పైపేరు చూచుటతోడనే నిరసించకనున్ను, దీనిని చదువుట చేతను కొంతకాలహరణ మగునని తలంచకనున్ను ఒక్కసారి యయినను నెమ్మదిగను సాంతముగను చదివిన్ని మీమిత్రు లకు జూపిన్ని గుణగ్రాహులగుదురుగాక యని విన్నవించుచున్నా వాడను.

ఇట్లు విన్నవించు సజ్జనవిధేయుడు,

పశ్చిమగోదావరి జిల్లా వర్ణాశ్రమ ధర్మోద్ధారిణీ సంఘ సభ్యులు,

బ్రహ్మశ్రీ కలపత్రి వేంకట కృష్ణశర్మ పాకయాజి,

ఏలూరు.

శ్రీ వాణీహిరణ్యగర్భాభ్యాం నమః

గ్రంథ రచన దేశకాలాది వివరం.

శ్లో॥ మహాసంకల్పజాయస్య మహదాది ప్రవర్తనం। మహాపురుష ఏతస్మిన్ మహాసంకల్ప ఈరితః॥

శ్లో॥ కన్యాదానే నదీస్నానే తులాదానాదిషు ద్విజః। ప్రాయశ్చిత్తేషు యజ్ఞాదౌ వ్రతాదిషు విశేషతః, శాంత్యాదిషు సర్వత్ర మహాసంకల్పమాదరాత్॥

సంకల్పము క్లుప్తవిధానం.

ఓం అస్య శ్రీ భగవతో మహాపురుషస్యా నంతవీర్యస్య శ్రీమదాది నారాయణస్యా చింత్యాపరిమిత మహిమా మహిత మాయాశక్త్యా క్రియమాణస్య, మహాజలౌఘస్య మధ్యే పరిభ్రమమాణానాం అనేకకోటిబ్రహ్మాండానా మేకతమే, అవ్యక్త మహదహంకారక్ష్మాధి వ్యాపస్తేజోవాయురాకాశైః సప్తావరణై రావృతేస్మిన్ మహతి బ్రహ్మాండఖండయోర్మధ్యే, పంచాశత్కోటియోజన విస్తీర్ణమహీమండలే లక్షయోజన విస్తీర్ణ జంబూద్వీపే, నవసహస్రయోజన విస్తీర్ణ భరతవర్షే, సహస్రయోజన విస్తీర్ణ భరతఖండే, మేరోర్దక్షిణదిగ్భాగే శ్రీశైలస్యేశాన్యప్రదేశే, కృష్ణాగోదావర్యోర్మధ్యదేశే, పశ్చిమగోదావరీమండల హేలాపురిస్థితస్వగృహే సమస్తదేవతా గోబ్రాహ్మణ హరిహర చరణ సన్నిధౌ॥

గ్రంథరచనకాలము.

శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య, అద్యబ్రహ్మణః, సప్తమ జన్మని, పద్మజాపరనామక పరాఖ్యస్యాయుషోర్ధం పంచాశద్వత్సరే వ్యతీతేషు, ప్రథమే హానిద్వితీయ్యప్రహరార్ధే, పంచమే శ్వేతవరాహకల్పే, పురందరాఖ్యేంద్రసహితసప్తమే వైవస్వత మన్వంతరే

నవమే బౌద్ధావతారే, ఇదానీం అష్టావింశన్మహాయుగే, ద్వాత్రింశత్సహస్రాన్విత చతుర్లక్షాబ్ద పరిమితకలాయుగే, ప్రథమపాదేపంచ త్రింశోత్తర పంచసహస్రాబ్దే వర్తమాన తృతీయ్యే శాలివాహన శకేషష్టపంచాష్ట శతోత్తర ఏకసహస్రాబ్దే అస్మిన్ వర్తమానేన వ్యావహారిక చాంద్ర మానేన శ్రీ భావనామ సంవత్సరే దక్షిణాయనే శరదృతౌ కార్తీక మాసే శుక్లపక్షే ద్వితీయాతిథౌ భార్గవవాసరే అనూరాధానక్షత్రే శుభయోగ శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ॥

గ్రంథకర్త.

అనాద్య ఉ విద్యావాసన యాస్మిన్ సంసారే, విచిత్రాభిర్విచిత్రాసు యోనిషు, పునఃపునరనేకధాజనిత్వా కేన వాసుకర్మవిశేషేణ ఇదానీంమనుష్యేషు బ్రాహ్మణ జన్మసంప్రాప్తవతో, కశ్యపవంశేజాతస్య శ్రీమాన్ కాశ్యప సగోత్రః శ్రీవేంకటకృష్ణశర్మనామధేయోహం శ్రీమత్ కాశ్యపసగోత్రస్య శ్రీవేంకటకృష్ణశర్మనామధేయస్యమమధర్మపత్నీసమేతస్యమమోపాత్త దురితక్షయద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం సనాతన ధర్మప్రచారార్థం శ్రీస్మృత్యాస్మృత్యవివేకాఖ్య గ్రంథోయం మయావిరచితః॥

ఈ సంకల్పమును సంధ్యావందనాదినిత్య కర్మలలోవాడునప్పుడు కర్తయుండు దేశము అప్పటికాలము కర్తయొక్క కుల గోత్ర నామములు కర్మయొక్క వివరము మార్చుకొనుచుండవలెను.

శ్రీరస్తు.

గ్రంథకర్త వంశాది వివరము.

శ్రీ మదార్వేలనియోగి బ్రాహ్మణవంశ సంజాతులు శ్రీకాశ్యపస గోత్రులు యజుర్వేది తైత్తిరీయ శాఖాధ్యాయులు ఆపస్తంబ సూత్రులు, క్రమాంత వేదవేదాంగాధ్యయన వేత్తలు, యజనయాజనాది షట్కర్మనిరతులై తమ విద్యా ప్రాముఖ్యతచేత ననేక మాన్యములు సంపాదించినట్టిన్ని వారి అంత్యకాలమునకు సన్యసించి కేవల యోగనిష్ఠాగరిష్ఠులై ప్రత్యక్షముగా నేడు గడియలలో బ్రహ్మరంధ్రమును భేదించుకొని పరమపద మలంకరించినట్టిన్ని శ్రీ వేదమూర్తులైన బ్రహ్మశ్రీ కలపర్తి బ్రహ్మానంద యోగివర్యులగు మహానీయుని వంశీకులమైయున్నాము. వారికి నాల్గవ పురుషుడైన శ్రీకలపర్తి వంశరాకా సుధాకర శ్రీరామ కరుణాకటాక్షవీక్షణాగ్రేసర బ్రహ్మశ్రీ జోగిరాజు శర్మ, ధర్మపత్ని శ్రీ గంగాంబగార్ల ఉభయతపోఫల జనిత జ్యేష్ఠపుత్రుడనున్నా, యజనాది షట్కర్మనిరతులైనట్టిన్ని నాకు, సన్నిహితజ్ఞాతిత్వము కలిగినట్టిన్ని వేదవేదాంగాధ్యాపకులై శ్రీలోహితసగోత్రికులైన బ్రహ్మశ్రీ సాక్షిచెరుల బ్రహ్మావధానులుగార్కి వయోధికుడనైనన్ని నిర్ధనుడనైనన్ని తలంచక కేవల పారమార్థికచింతచే కన్యాదానము చేసియున్నట్టిన్ని శ్రీశివపంచాయతన ప్రతిష్ఠాపకులైనట్టిన్ని బ్రహ్మశ్రీ కలపర్తి సీతారామశాస్త్రి పాకయాజిగారి ప్రియశిష్యుడనున్నా అగు నేను కలపర్తి వేంకట కృష్ణశర్మ యని వ్యవహరించబడుచున్నాను.

శ్రీ శాలివాహన శక సం॥ 1793 రమునకు సరియైన గత ప్రజోత్పత్తినామ సం॥ర మాఘశుద్ధ షష్ఠీబుధవారం అశ్వినినక్షత్రచతుర్థపాద బృహస్పతియుక్త కర్కాటకలగ్నమందు, నామాతామహులైన నా బాల్యాదిసమస్తపురాణేతిహాసాదిసర్వశాస్త్రబోధకులైనట్టిన్ని శ్రీహారితస

గోత్రీకులైన బ్రహ్మశ్రీ మంత్రిప్రగ్గడ పుల్లయ్యశర్మగారి స్వగృహమందు ఏలూరులో నాజననముగా నున్నది. నాకు శ్రీకౌండిన్యసగోత్రీకులైన బ్ర॥ చాట్రాతి వెంకట్రామయ్య భార్యా శ్రీ సౌభాగ్యవతియగు వెంకట సర్వలక్ష్మియను సోదరిన్ని విభక్త కనిష్ఠ సోదరుడై గతించిన శ్రీ వెంకట్రామయ్య అను శ్రీరాములు కుమాళ్ళు వివాహితులైన 1. శ్రీవెంకట జోగిరాజు 2. శ్రీనరసింహము అనువారలున్నుకలరు. నాకు శ్రీవిక్రమ సం॥ రం మాఘ శుద్ధ పంచిమీ స్థిరవారము ఉపనయనం అయినది. ఏలూరులో కొంతకాలము పూర్వవిద్యాదులు అభ్యసించ నైనది. శ్రీసర్వధారి సం॥రం నిజచైత్ర శుద్ధ చతుర్దశీ బుధవారం రాత్రి ఘ 3 గ॥వి॥లకు వృశ్చికలగ్నమందు శ్రీకాశ్యాది నిఖిల పుణ్యక్షేత్ర ములు పాదచారియై సేవించిన శ్రీ భారద్వాజ సగోత్రీకులైన బ్రహ్మశ్రీ గోవిందరాజుల బుచ్చయ్య శర్మ ధర్మపత్నీ భామాంబ గార్లకు జనించిన తృతీయపుత్రిక శ్రీ సౌభాగ్యవతియగు బాపాంబను ఏలూరులో ఆహూయసాలంకృత కన్యాదానము చెయ్యబడినది. ఆపిమ్మట శ్రీ సౌ॥ బాపాంబ నావశవర్తినియై సంచరించుచు అల్పాయుర్దాయులై గతించిన పుత్రిక పుత్రిలను కనియెను. శ్రీ హరి హర భక్తిపురస్సర ముగా దంపతులము ఉభయులము శ్రీరామేశ్వరము వారణాశీ మొద లయిన యాత్రలు సేవించిన్ని చూతవన ప్రతిష్ఠయున్నూ శ్రీ కిలక సం। జ్యేష్ఠ శుద్ధనవమీ సోమవారంరోజున ఏలూరులో సౌధనిర్మాణమున్నూ జరిగించబడినది. నేను సామన్యభూస్థితికలిగియుండి సప్తపాకయజ్ఞములు చేసి భార్యాగ్నియుంచి యథాశక్తిగా నిత్యకర్మానుష్ఠాన పరుడనై శ్రీశివపంచాయతననిత్య పూజాసక్తుడనై ప్రష్ఠిపూర్తి ఉగ్రరథాఖ్యాప మృత్యుశాంతి మహోత్సవమును జరిగించుకొని యిప్పటికి అరువది మూడవ సంవత్సరము వయస్సులో నున్నవాడనై సత్పుండితా శీర్వాదమును కోరుచున్నాను!

పండితాభిప్రాయములు.

౧

బ్రహ్మశ్రీ కలపర్తి వెంకట కృష్ణశర్మ పాకయాజిగారికి
అనేక నమస్కారములు.

మీరు వ్రాయించినజాబు చేరినది. విషయము గ్రహించినాను. స్పృశ్యాస్పృశ్యవివేకమును నేనుయుగంధరపత్రికలో చూచుచున్నాను. శాస్త్రయుక్తి అనుభవములతో దీర్ఘాలోచనతో వ్రాయబడిన గ్రంథమగుటచేత విషయములు బాగుగనే యున్నవి.....................
......అచ్చువేయించవలశినదే.......................

చిత్తగించవలెను.
క. మార్కండేయశర్మ.
మద్రాసు కీల్పాకు. ది 18-8-34.

౨

బ్రహ్మశ్రీ కలపర్తి వెంకట కృష్ణశర్మపాకయాజిగారికి నమస్కారములు.

తాము స్పృశ్యాస్పృశ్యవివేకమును ముద్రణచేయించుట మిక్కిలి మంచిది.........మీరు వ్రాసినది మాత్రము శాస్త్రసమ్మతముగా సప్రమాణముగా గలదు. సంశయములేదు...............గనుక విశదపఱచినాను.

ఇట్లు,
శ్రీ. కై. మ. కోటీశ్వరదీక్షితులు.
బెజవాడ, దీ 7—10—34.

౩

శ్రీ పశ్చిమగోదావరిజిల్లా యేలూరు పవర్ పేట వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కలపర్తి వెంకట కృష్ణశర్మ పాకయాజిగారు రచించిన స్పృశ్యాస్పృశ్యవివేకము అనుసనాతన ధర్మప్రచారము యిదివరలోనే పూర్తిగా

వినియుంటిని. ధర్మ ప్రచారము కొరకిట్టి గ్రంథములు బహుళముగా వెలువడుట మిక్కిలి యావశ్యకమని వేరె చెప్పనక్కరలేదు. సనాతనధర్మమును చక్కని సులభశైలితో పండితపామరుల కనువగురీతిని సామాన్యసామ్య యుక్తముగా నీగ్రంథమును పాకయాజిగారు రచించినందులకు సనాతన ధర్మపరులును ధర్మాసక్తులును వారికెంతయు కృతజ్ఞులనుటకు సందియము లేదు. ధర్మప్రబోధమున కీగ్రంథము అత్యావశ్యముగాన రాష్ట్రము లోనున్న సనాతన సంఘములవారీ గ్రంథము నేప్రచారణ విషయములో వాడవలయునని కోరుచున్నాను.

ELLORE, 20-10-34. (Sd.) P. Venkata Subbayya, M. A., B. L.,
President, Ellore Town V. D. Sangham.

౪

శ్రీ

ఏలూరుపురవాసులు సనాతనధర్మ మార్గానుయాయులు నగు బ్రహ్మశ్రీ కలపత్రి వేంకట కృష్ణశర్మ పాకయాజిగారు సనాతనధర్మ బోధకంబుగా రచించిన స్పృశ్యాస్పృశ్య వివేకము అను గ్రంథమును జూచి నాయిచ్చిన అభిప్రాయము.

సీ. ప్రాచీనధర్మతత్పరతమించెడు కలపత్రి వేంకట కృష్ణ పాకయాజి।
శస్త్రశిష్టాచార సరణులు జనులకు దేటతెల్లంబుగ దెలుపనెంచి। శ్రుతు
లచేస్మృతులచేసాధిదినాయాయిధర్మములునాచరణీయమార్గములును।
బ్రకటించి యెల్లరు వర్ణోచితములైన ధర్మమర్యాదలు దాటబోక
గీ. స్వస్వమతకట్టడల్ సాకకొనగ। గడగి పంచభూతములతెతారా గ్రాంగ్రాగ
జక్కగా బ్రతి విషయమును జర్చచేసి। వ్రాసె కొండొక గ్రంథంబు ప్రాజ్ఞులెన్న॥ ౧

చ. తన తన జాతికిం దగిన ధర్మవిభేదము తీరు, సాధువ
ర్తనములు గల్గుమేలు, చెడుదారులు ద్రొక్కిన మూడు కీడులుం
దనమతమున్ ద్యజింపక సనాతనధర్మపరుండు మోక్షముం
గనునని పాకయాజిమొగి గ్రంథమునన్ వివరించె నొప్పుగన్॥ ౨

చ. తనరు సనాతనార్య సుపథంబున వేంకట కృష్ణ శర్మ స
జ్జనులు గణింపగాదగిన సాధువు శిష్టుడు జాగరూకుడై
మనుగడ జక్కగానడుపు మానిసివేయును జెప్ప నేటికిఁ
మనసునకించుకంత యనుమానముదోచిన నమ్మదెద్దియుఁ॥ 3

ఇటు,

కలువలపల్లి రంగనాథశాస్త్రి, ఏలూరు.

22—10—34.

శ్రీ

శ్రీశివా.

బ్రహ్మశ్రీ కలపర్తి వేంకటకృష్ణశర్మ పాకయాజిగారికి—

మామిలా కందుకూరు అంబికానాథవరప్రసాదరావు నమస్కారములు—

మహాశయా!

'యుగంధర' పత్రికాముఖమున ప్రకటించిన 'స్పృశ్యాస్పృశ్య వివేకమను సనాతన ధర్మప్రచారము' అను వ్యాసరాజమును మొదలునుండి చివరవరకు చదివితిని. స్పృశించకూడని దానిని యేల స్పృశించకూడదో స్పృశించినందువలన కలుగు దుష్టఫలమేమో సహజములగు పంచభూతములను పంచతన్మాత్రలను, సర్వేంద్రియములను నాధారపరచుకొని యుక్తియుక్తముగా వ్రాసిన విషయములు ఆస్తికుల కెంతేని యుపయుక్తములుగ నుండుటయేగాక సవ్యవాదులయినపూర్వ పక్షులను గూడ సిద్ధాంత పక్షమునకు మరల్పగల వివరములతో నిండి యున్నవి. సంఘమునకై తాము చేసినశ్రమకు కృతజ్ఞతాభివందనములు.

ఏలూరు, 5—11—1934.

చిత్తగించవలెను,
విధేయుడు,
(సం)కం॥ అంబికానాథవరప్రసాదరావు.

౬

బ్రహ్మానంద సరస్వతి
స్వామివారి
మొహరు
ఉన్నది.

శ్రీ కాశి.
శ్రీ బిందుమాధవ ఘట్టము.
శ్రీ పంచగంగేశ్వర మఠము.
అనేక నారాయణస్మరణలు.

కలపర్తి వెంకట కృష్ణశర్మగారికి.

యుగంధర పత్రికలో స్పృశ్యాస్పృశ్యవివేక మను పేరిట మీరు వ్రాసిన వ్యాసమును చదివితిని. మన శాస్త్రములందు విశ్వాసముగలిగిన యథార్థజిజ్ఞాసువులకు మిగుల నుపయుక్తముగ నున్నది.

జగత్తుమిథ్య అని అద్వైతసిద్ధాంతము. ఇందలిపదార్థములన్నియు భావనామాత్రములు. అందువలననే భార్యాభర్తలు - పితాపుత్రాదులును భావనామాత్రము లగుచున్నారు. వారలయందు గలిగెడి రాగద్వేషాదులును, తజ్జనిజ సుఖదుఃఖములును భావనామాత్రముగ పరిగణింపబడుచున్నవి. తనకంటె భిన్నమగు వారియందు వావివరుసలతో మెలంగు ప్రతివారును విధినిషేధములను పాటించుచుండుటచేత శాస్త్రబద్ధులై స్పృశ్యాస్పృశ్యములను గమనించుచున్నారు. ప్రత్యక్షానుభవములైన విషయములే భావనామాత్రము లగుచుండగా ప్రకృతమున అనుభవమునకురాని పారలౌకిక పుణ్యపాపములు - స్వర్గనరకములు భావనామాత్రములనుట ప్రసిద్ధమై ఈ భావనలు వ్యక్తిజన్యములై పరమావధి లేక పలువిధములుగ నుండుటచేత త్రికాలవేత్తలగు మహర్షులు తమ తపోమహిమచేత రచింపబడిన శాస్త్రములను పరమ ప్రమాణముగ స్వీకరింపవలసివచ్చినది. అట్టిశాస్త్రములందు విశ్వాసముకలవారే ఆస్తికులు. నాస్తికులమని చెప్పువారుకూడ తమకిష్టమైన రీతున బోధించిన పూర్వుల గ్రంథములను నమ్మి అంధపరంపరలో చేరి మూఢవిశ్వాసముతో నంగీకరించివారి వాక్యములను ప్రమాణముగ గ్రహించి వర్తించుచున్నారు. కాబట్టి అందరును యేదో వకదానిని ప్రమాణ

ముగానైకొనియే వ్యవహరించుచున్నారు. ఇట్లుండ అపౌరుషేయముగుట చేత అనాదియైన వేదములును, తదనుసారముగ త్రికాలజ్ఞులగు మహర్షులచేత, లోకానుగ్రహార్థమై రచియింపబడిన ధర్మశాస్త్రములు ప్రమాణగ్రంథములని నమ్మి వానిలో జెప్పబడినరీతున ఐహికాముష్మిక సుఖదాయకములగు విధినిషేధపూర్వక వచనముల చొప్పున ఆచరించివున్న మనపూర్వులవలెనే మనమును ఆచరించుట కర్తవ్యము. శ్రేయస్కరమగును. కావున మన శాస్త్రోక్తములగు స్పృశ్యాస్పృశ్య విషయములను మనము ముఖ్యముగ గమనించి ఆచరింపవలయునేగాని ఇటీవల అన్యదేశమందున్న అన్యమతముల వారిచేత రచింపబడిన సాధారణ గ్రంథములను చదివి భ్రమించి, మతాంతరుల్లవలె ఆచరించుట వలన, ఇహమందు నిందయును, పరమందు హానియును పొందుట నిశ్చయము. కాబట్టి అట్టి పామర జనుల నధోగతి నొందకుండ కాపాడుటకై లోకానుగ్రహార్థముగ శాస్త్రప్రమాణములతోను, యుక్తులతోను, అనుభవములతోను, మిగుల విశేషశ్రమచేసి వ్రాసిన స్పృశ్యాస్పృశ్యదీపిక గ్రంథము చిరస్థాయియై లోకుల కుపయోగించుట నిశ్చయము. ఈ విషయమున శ్రమచేసిన మీ కనేక కృతజ్ఞతాభివందనములను చేయుచున్నాము.

శ్రేయోభిలాషి,

శ్రీ బ్రహ్మానంద సరస్వతిస్వామి.

విషయసూచిక.

	పుట.
గ్రంథారంభము	2
ఆకాశమును గురించి	4
వాయువును గురించి	4
తేజస్సు లేక అగ్నినిగురించి	5
ఆపః అనగా ఉదకమునుగురించి	5
పృథివి అనగా భూమినిగురించి	6
పంచతన్మాత్రలలోనిదగు శబ్దమును గురించి ...	7
స్పర్శను గురించి	8
ప్రస్తుతాంశమగు అస్పృశ్యతను గురించి ...	14
రూపమును గురించి	25
రసమును గురించి	26
గంధమును గురించి	29
కర్మేంద్రియములగు వాక్కు పాణిపాదపాయు ఉపస్థలచే చేయబడు పనులనుగురించి	31
మరణానంతరము విషయము	36
బ్రాహ్మణాది చాతుర్వర్ణములనుగురించి ...	42
స్పర్శసుఖాస్పదమైన పాణిగ్రహణమును గురించి ...	52
సనాతనధర్మ నియమవర్తులైన స్త్రీ పురుషులకు స్పర్శానంద మూలమైన సత్సంతానము కలుగు విధానమునుగురించి	60

అస్పృశ్యులగు చండాలాదులు పవిత్రమగు దేవాలయము లలో ప్రవేశించగూడదనుటను గురించి ...	67
హింసాజీవన విధిలో సనాతనధర్మ నిర్ణయము అను అహింసా సిద్ధాంతము	75
యజ్ఞములయందు పశువధను గురించి	80
గ్రామదేవతలు-జాతరలు	100

శ్రీ మేధా దక్షిణామూర్తయే నమః.

శ్రీ

స్పృశ్యాస్పృశ్య వివేకము.

అను

సనాతనధర్మప్రచారము.

శ్లో॥ ఓం నమో బ్రహ్మాదిభ్యో, బ్రహ్మవిద్యా సంప్రదాయకర్తృభ్యో
వంశర్షిభ్యో, నమో గురుభ్యో, నమో మహద్భ్యః॥

అస్పృశ్యతానివారణ ప్రబోధము విషయములో సనాతనధర్మ నిర్ణయమును వివరించునదిగాన స్పృశ్యాస్పృశ్య వివేకము అని నామకరణము చేయబడినది.

అస్పృశ్యతానివారణ చేయుడనియు అనాదిగా నిషేధించబడిన ఛండాలాస్పృశ్యతకూడుననియు వారలను పవిత్రమయిన దేవాలయాదులలోకూడ ప్రవేశింపజేయుడనియు విశేషప్రచారము జరుగుచుండుటచే స్పృశ్యాస్పృశ్య విచారణచేయు ప్రసక్తి కలిగినది.

స్పర్శలోనుండుగుణ దోషములను వివరించుటచే గుణగ్రాహ్యులగువారల్లు ఆవిషయములను గ్రహించి దుష్టస్పర్శనుమాని పవిత్రవంతులును ఆరోగ్యవంతులును కాగలరను ప్రయోజనముతో వ్రాయబడినది.

సనాతనధర్మములను ఆచారములను తెలుసుకొనుటకు అనుశాసనికె, శ్లో॥ ధర్మజిజ్ఞాస మానానాం ప్రమాణం ప్రథమంశ్రుతిః, ద్వితీయంధర్మశాస్త్రంతు తృతీయ్యాం లోకసంగ్రహః. అను ప్ర॥ వేదము మొదటిప్రమాణము. రెండవది ధర్మశాస్త్రము. మూడవది లోకప్రీతి యునై యున్నది. గనుక వాటిననుసరించి బుద్ధిమంతులు సావుకాశము గను సాంతముగను చదివి "హంసోయధాక్షీర మివాంబుమిశ్రం" అను ప్రకారము దోషములనువదలి గుణములమాత్రమె గ్రహింతురని నమ్ముచున్నాను. గ్రంథవిస్తరభీతిచే ఆయావిషయములలో సూచనార్థము క్లుప్తముగా నుదహరించినవాటిని బట్టి విపులముగా సూక్ష్మాతి సూక్ష్మములను గ్రహించవచ్చును.

అస్పృశ్యతానివారణ అనగా స్పర్శించ కూడకపోవుట అను దానిని నివారించుమనుటలోనే ఈసృష్టిలోనుండువస్తుసముదాయములో అస్పృశ్యములు కొన్ని కలవని సూచనయున్నది. స్పర్శ అనునది ప్రతిజీవుడు అనుభవించు శబ్ద, స్పర్శ రూప, రస, గంధంబులను ఇంద్రియవిషయంబులైన పంచతన్మాత్రలలో ప్రధానమైనదిగా నున్నది. ఆ పంచతన్మాత్రలను గ్రహించుటకు ఆధారముగానున్న భ. గీ 15 అ. శ్లో. 9. శ్రోత్రం చక్షుస్స్పర్శనంచ రసనం ఘ్రాణమేవచ, అధిష్ఠాయ మనశ్చాయం విషయానుపసేవతే. అను ప్రకారం జ్ఞానేంద్రియములైన శ్రోత్ర, త్వక్కు, చక్షు, జిహ్వ ఘ్రాణములకు మనస్సు అధిష్ఠానముగా నుండి వాటివాటి విషయములను అనుభవించుచున్నారు. ఆమనస్సు మొదలగువాటికి ఆధారముగానుండు ఈదేహోత్పత్తి విషయమును గురించి శ్రుతి॥ తైత్తిరీయము బ్రహ్మవల్లి ద్వితీయ అనువాకములో "తస్మాద్వాఏ తస్మాదాత్మన ఆకాశస్సంభూతః। ఆకాశాద్వాయుః, వాయోరగ్నిః, అగ్నేరాపః, అద్భ్యఃపృథివీ, పృథివ్యా ఓషధయః, ఓషధీభ్యోన్నమ్, అన్నాత్పురుషః, సవాఏషపురుషోన్నరసమయః." అను ప్రకారము బ్రహ్మమునుండి ఆకాశము, ఆకాశమునుండి వాయువు, వాయువు

నుండి అగ్నియు, అగ్నినుండి ఉదకము, ఉదకమునుండి భూమియు, ఈ భూమినుండి సమస్త ఓషధులును, ఆఓషధులనుండి అన్నాది భోజ్య పదార్థములును, అట్టి అన్నాదికమువలన జీవులున్నూ ఉత్పత్తియైరి. అందువలన జీవులు, సాత్విక, రాజస, తామస పదార్థములలో మొత్త మువిూదను యెట్టి పదార్థములను అధికముగా ననుభవింతురో అట్టి అన్నరసమయులుగా నున్నారు. పృథివ్యాది పంచభూత సమ్మేళనతో నుత్పత్తియైన ఆయాపదార్థానుభవ మిశ్రమ స్పర్శశరీరులై ఈజీవసృష్టికి ప్రధానముగాయున్న స్త్రీ పురుష అన్యోన్య స్పర్శానందజన్యమైన అన్నాది రసపరిణామ రూపమగు శుక్లశోణిత మిశ్రమజాతశరీరులని తెలి నది. అట్లు జన్మించినది మొదలు మరణపర్యంతము తిరిగి పృథివ్యాది పంచభూతముల స్పర్శాదికమువల్లను వాటివలననే పుత్పత్తియైన ఓషధీ జన్యపదార్థస్పర్శయు భక్షణాదికమువలననూ వృద్ధినొంది సదా జీవించ వలసియున్నది. గనుక అన్నిటిలోను అన్యోన్యము స్పర్శయే ముఖ్య మయినదిగా నున్నది. మరియు ఈదేహమునకు తాకునట్టియు, పైన పూయునట్టియు, తైలాదులు, ధరించు వస్త్రాదులు, భక్షణచేయు పానముచేయునట్టి పదార్థములున్నూ, చూచునట్టియు, ఆఘ్రాణించు నట్టియు, ధ్వనించునట్టియు మొదలగు అన్నియు ఈశరీరస్పర్శతోడనే సంబంధపడియున్నవి. కాబట్టి సమస్తజీవులు అనుభవించు శబ్ద, స్పర్శ, రూప, రస, గంధంబులలోను, పృథివ్యప్తేజోవాయురాకాశములగు పంచభూతములలోను, వాటివలననే యుత్పత్తియైన ఓషధీజన్యపదార్థ ములలోను, వాక్కు, పాణి, పాద, పాయు, ఉపస్థ, లగుకర్మేంద్రియ ములతో జేయుపనులలోను, మంచిచెడ్డలు, పవిత్రాపవిత్రములు, లేక పరిశుద్ధాపరిశుద్ధములు కలవా, లేక అన్నియు సమానములా అనియు మొదటగా ప్రత్యేకప్రత్యేకముగానున్నూ విమర్శించవలసియున్నది. పిమ్మట వివిధగుణములు గలవిగానున్న ఆయాపదార్థానుభవముచే ఈజీవులకు మంచిచెడ్డలు పవిత్రాపవిత్రములు కలుగకుండునాయనియు

ఆపిమ్మట ఈజీవులకు వేటివేటిస్పర్శవలన పవిత్రతకలుగునో వేటివేటి స్పర్శవలన అపవిత్రతకలుగునో యనియు, మలభాండమువలెనున్న ఈ శరీరముకు పవిత్రాపవిత్రములతో ప్రయోజనమేమనియు మొదలయిన సంగతులు సూక్ష్మాతిసూక్ష్మబుద్ధితో విచారించుకొనినపిమ్మటనే అస్పృశ్యతానివారణ కూడునో కూడదో నిర్ణయించుకొనతగియున్నది. అందువల్ల వాటిని క్రమక్రమముగా విమర్శించ బడుచున్నది.

ఆకాశమును గురించి.

ఆకాశము అనగా అవకాశము. ప్రతివస్తువునకులోపల వెలుపలనుండు నవకాశములో సూర్యాదిజ్యోతిర్గణముల మధ్యనుండు ఆకాశముపర్వతశిఖరములు మొదలయిన యెత్తైన ప్రదేశములయందుండు నిర్మలాకాశము, యితరములయిన యిరుకుప్రదేశములయందుండు ఆకాశము; చీకటిగదులలోను ఘటాదులయందుండు ఆకాశము, జంతుమనుష్యాదులలోనుండు హృదయాకాశము, యితర నోరు ముక్కు మొదలగు అవయవములలోను, గుహ్యాంగములయందుండు ఆకాశము, వీటిలో మంచిచెడ్డలు పవిత్రాపవిత్రములు కలవు. ఈశరీరములలో యేయేప్రదేశములందు యెట్టిఅవకాశము వుండవలెనో అట్లుండిననే తప్ప లేనియెడల అనారోగ్యముగను ప్రణాపాయకరముగను వుండును.

వాయువును గురించి.

ఆకాశములో జ్యోతిర్గణసంచార స్థానములోనుండు మహావాయువు, పర్వతశిఖరములు, మేడలు మొదలయిన యెత్తైనప్రదేశములయందుండెడి నిర్మలవాయువు, పంకా మొదలయినవి విసరుటచే గలిగినవాయువు, ఆరోగ్యవంతమయిన తూర్పు, దక్షిణ దిక్కులగాలి రోగోత్పత్తిహేతువగు ఉత్తరదిక్కు చలిగాలి, ప్రాణాపాయ కరమగు పడమటిదిక్కు వడగాలి, సముద్రగాలి, భయంకరమగు సుడిగాలి, వృక్షాదులు కూల్చునట్టి ప్రళయగాలి, యిరుకు ప్రదేశములయందుండు గాలి, సుగంధ దుర్గంధాదులనుండి వచ్చుగాలి, జంతుమనుష్యాదుల

ఉచ్ఛ్వాస నిశ్వాసవాయువు ఈ మొదలయినవాటిలో మంచిచెడ్డలు లేక పవిత్రాపవిత్రములుకలవు. కొన్నివిషవాయువులు పీల్చుటచే ప్రాణాపాయముకూడ సంభవించును.

తేజస్సు లేక అగ్నినిగురించి.

తేజస్సుఅనగా ప్రకాశము, కాంతి, ఉష్ణాదికము అయివున్నది. ఈప్రపంచములో అన్ని తేజస్సులకంటెను ప్రధానమయిన సూర్యగ్రహతేజస్సు చంద్రాంగారకాది గ్రహతేజస్సులు సూర్యప్రతినిధియైన అగ్నియొక్క తేజస్సు పాలాశాదియోగ్యసమిథలతోను ఆజ్యాదిహవిస్సులతోను మంత్రపూతమయిన స్మార్తశ్రౌతాగ్నుల యొక్క తేజస్సు, సామాన్యముగా గృహములయందుండు పచనాగ్ని తేజస్సు, బంగారము మొదలగు లోహకాంతులు వజ్రవైడూర్యాదికాంతుల తేజస్సు నెయ్యి నూనె ఆముదము మొదలయిన చమురులతో వెలిగించు దీపకాంతులు, పెట్రోలు, తెల్లకిరసనాయిలు, వీటితో వెలిగించు దీపకాంతులు, యెర్రమతాబా, తెల్లమతాబా, పచ్చమతాబా కాంతులు, సర్వజంతు మనుష్యాదులలో జఠరాగ్నిరూపముగానుండు తేజస్సు, గ్రహణములయందు మాత్రమే సంభవించు రాహుకేతుగ్రహ తేజస్సు, స్మశానాగ్నియొక్క తేజస్సు వీట్లలో మంచిచెడ్డలు, పవిత్రాపవిత్రములు కాంతిభేదములు కలవు. జంతు మనుష్యాదులలోనుండు జఠరాగ్ని మందగించిననే రోగగ్రస్థులగుటయు ప్రాణాపాయమున్నూ సంభవించును.

ఆపః అనగా ఉదకమును గురించి.

ఉదకములో ద్రవరూప పదార్థములన్నియు చేరును. వాటిలో ముఖ్యమయినవి, వర్షరూపముగా ఆకాశమునుంచి పడునట్టి నిర్మలోదకము అనేకదివ్యమయిన ఓషధీ మూలసారమై హిమాలయ పర్వతములలోనుండి ప్రవహించుచు అతిపవిత్రవంతమై భాగీరథునిచే భూలోకమునకు దేబడుటచే భాగీరథియనునామమును వహించి సర్వప్రాణుల పాప

పరిహారకమయినదని పురాణప్రసిద్ధమయినట్టిన్ని శ్రీగంగామహానదిలోని వుదకమున్ను, పుణ్యనదులని కొనియాడబడు గోదావరీ, కావేరీ మొదలగు యితరమహానదులలోని వుదకమున్నూ, యితరప్రవాహోదకమున్నూ, వాపీ, కూప, తటాకములలోని ఉదకము, పానయోగ్యమగు మధూదకము, క్షారోదకము, సముద్రోదకము, ఆకు అలము మురిగిన గుంటలలోనివుదకము, అనేక పుష్పసారమగు తేనె, చెరకురసము, నూనె, కిరసనాయిలు, కల్లు మొదలయిన అనేకద్రవపదార్థములు వీట్లలో మంచిచెడ్డలు, పవిత్రాపవిత్రములుకలవు. కొన్ని మురికినీరు మొదలయినవిగాని కొన్ని ద్రవపదార్థములుగాని తాగిన రోగగ్రస్థులగుటయూ, ప్రాణాపాయమున్నూ సంభవించును.

పృథివి అనగా భూమినిగురించి

మనము నివసించు ఈభూమండలములో అనేక భేదములుకలవు. కేవల పుణ్యాత్ములుమాత్రమే నివశించునట్టి పుణ్యభూములు, జంబూద్వీపములో పవిత్రవంతమయిన భారతఖండము, [illegible] ముగా వేదోక్తకర్మల నాచరించుచూ అనేకయజ్ఞములు చేసి చిరకాలము పాలించిన శ్రీభరతమహారాజువల్ల భరతఖండమను పేరు వహించి పవిత్రవంతముగానున్నది. ఈభరతఖండములో పురాతన ప్రసిద్ధములై అతిపవిత్రవంతములుగానున్న శ్లో॥ అయోధ్యా మధురామాయాకాశీ కాంచీ అవతింకా, పురీద్వారవతీచైవ సప్తైతే మోక్షదాయకాః. అను ప్రకారము అయోధ్య మధుర మొదలైన మోక్షదాయకములైన పుణ్యక్షేత్రములున్నూ, శ్రీశైలము రామేశ్వరము మొదలయిన పుణ్యక్షేత్రములున్ను, యింకను యితర మనుష్యప్రతిష్ఠితములైన పుణ్యక్షేత్రములున్నూ, అన్ని పంటలు పండునట్టి ఉదకస్వాస్థ్యముగల భూములు, కేవల వర్షమువల్లనే ఫలించు మెరకభూములు, పసువులకు ఉపయోగించు గోభూములు, వజ్రవైడూర్యాది నవరత్నములు దొరకునట్టి విలువగల భూములు, బంగారు, వెండి మొదలగునవి దొరకునట్టి

భూములు, యినుము నేలబొగ్గు యుత్పత్తియగు భూములు, పడచుటకైనను సాధ్యముగాని గులకరాళ్ళ మెట్టలు, గడ్డిపోచయైనను మొలవని చవిటి భూములు, యేవృక్షములును లేని యిసుక యెడారులు, దుష్ట మృగాదులచే నిండియుండి మనుష్యసంచార యోగ్యముగాని మహారణ్యములు, ధర్మలేశములేని శుద్ధకిరాత దేశములు, సూర్యరస్మి సగాలేక యెప్పుడూ మంచు కురియు దేశములు, సూర్యరస్మి అధికముగా నుండిన ఉష్ణదేశములు, అగ్నిపర్వములు కలిగి వాటిచే సదా జనోపద్రవముచే బాధపడుదేశములు, యీ మొదలైన వాటిలో మంచిచెడ్డలులేక పవిత్రాపవిత్రములు కలవు. ఆ యా భూములలో నివసించువారల ఆహారవిహారాదులు, శరీరవర్ణాదులు, వివిధములుగానుండుట ప్రత్యక్షముగాకూడ తెలియుచున్నది.

పంచతన్మాత్రలలోనిదగు శబ్దమును గురించి.

శబ్దము అనగా ధ్వని. శ్రోత్రేంద్రియముచే గ్రహించ తగినది. శ్రుతి॥ అధర్వణీయత్రిపురతాపిన్యుపనిషత్. "శ్లో॥ ద్వేబ్రహ్మణీహిమంతవ్యే శబ్దబ్రహ్మపరంచయత్ శబ్దబ్రహ్మణి నిష్ణాతః పరబ్రహ్మాధిగచ్ఛతి." అను ప్ర. పరబ్రహ్మను పొందుటకు సాధనముగాయున్న శబ్దబ్రహ్మమగు శ్రుతి స్మృతి పురాణేతిహాసములు మొదలయిన వాటిని సదా ఉచ్చరించుట, వినుటయు, జ్యోతిర్గణములలో ప్రధానమగు శ్రుతి. "అసావాదిత్యోబ్రహ్మ" అను ప్ర. ఈసూర్యుడే బ్రహ్మముగానెంచి సూర్యాభిముఖముగానుండి ద్విజాతులు, వేదమాతయగు గాయత్రిని జపమంత్రోచ్చారణ అనుదినము ప్రాతర్మధ్యాహ్న సాయంకాలముల యందు, సంధ్యావందన రూపముగా చేయుటయు, యితరదేవతామంత్రములగు శివరామకృష్ణాదిమంత్ర జపస్మరణాదులు చేయుచుండుటయు సత్పురుష సంభాషణయున్ను అతిపవిత్రవంతములుగానున్నవి. శూద్రాదులునూ వేదమంత్రోచ్చారణతప్పతక్కినవన్నియు పఠించతగియున్నది. మరియు శ్రావ్యములగు సన్నాయి, మద్దెల, వీణె, గ్రామఫోను, మొదలగు

త్రైన వాటిధ్వనులు, సంతోష వార్తలు మంచివిగా నున్నవి. విషయలోలతను గలుగజేయు నవలలు నాటకములు శబ్దము లుచ్చరించుటయు, వినుటయు యితరులను నిందించు వాక్యములు నోట వచించగూడనిదుర్భాషలు, దుఃఖవార్తలు వినుటయు, పతితసంభాషణయు చెడ్డవి. వ్యాఘ్రసింహాద్వనుల భయంకరధ్వనులు, పిడుగులు పడునట్టి మేఘధ్వనులు, వీటిలో కొన్ని భయంకరములు ప్రాణాపాయకరములు, దుఃఖజనకముగా నున్నవి. గనుక శబ్దోచ్చారణలోను వినుటలోను మంచి చెడ్డలు పవిత్రశబ్దములు అపవిత్రశబ్దములు కలవు. ఈ విషయములో సనాతనులేగాక యితర మతావలంబకులైనను దైవప్రార్థనారూపశబ్దోచ్చారణగాని యేపవిత్ర శబ్దోచ్చారణగాని చెయ్యకుండా దైవానుగ్రహ పాత్రులుగా గాని లేక పవిత్ర తేజోవంతులుగా గాని కాజాలరు. గనుక శబ్దోచ్చారణలోను, వినుటలోను పవిత్రాపవిత్ర శబ్దములు సుశబ్దాపశబ్దములు కలవని అంగీకరించక తప్పదు. అందువల్ల వాటివాటిఉచ్చారణలనుబట్టివాచ్యావాచ్యములు, శ్రావ్యాశ్రావ్యములు కలవని సిద్ధాంతము. శ్లో॥ సంధ్యాహీనో శుచిర్నిత్య మనర్హస్సర్వకర్మసు। యదన్యత్కురుతే కర్మ న తస్యఫల భాగ్భవేత్, అనగా సంధ్య ఆచరించనివాడు అశుచియగుటచే యెల్లకర్మలకును అయోగ్యుడు. యితర పుణ్యకర్మలు యేవిజేసినను వాటిఫలమును పొందడు అని దక్షవచనము.

స్పర్శను గురించి.

స్పర్శఅనగా త్వక్కుచేగ్రహించతగియున్నది. దానినితాకుట, కలియుటఅనిచెప్పవచ్చును. దీనిలో మృదు స్పర్శ, కఠినస్పర్శ, సకృత్ స్పర్శ చిరస్పర్శఅను వాటివాటికి తగినట్లు గుణభేదములు కలవు. వీణె, గ్రామఫోను, టెలిగ్రామ్, గడియారము మొదలైనవి. మృదుస్పర్శచే గుణవంతములు. మద్దెల, డోలు, నేలటపాకాయలు విసరుట, యితరులను దండించుట మొదలయినవి కఠినస్పర్శచే గుణవంతములు. బంగారునగలను ధరించిన కొన్నాళ్ళకు శరీరముయొక్క మృదుస్పర్శచే మొదటి

తానికకుతగ్గును. రాళ్లు మొదలయినవి పలుమారు స్పర్శించు చుండుట చేత క్రమక్రమముగా అరిగి గుంటలుపడును. అత్తపత్తిచెట్టును స్పృశించినవెంటనే ఆకులు ముణుచుకొనును. తైలాదులకు సుగంధ యుక్తములగు చందనము, మల్లె, గులాబీ, మొదలగువాటి స్పర్శచే సుగంధయుక్తములగును. పైవాటినిబట్టి స్పర్శవలన యేదో ఒక వికల్ప మయిన వేరొకగుణము కలుగునని సూచించబడెను. గనుక ఈశరీరము నకు యేయేస్పర్శలచే మంచియు లేక పవిత్రత కల్గునో ముందుగా వివరించబడుచున్నది. అయోధ్య, మధుర, శ్రీకాశీ మొదలయిన పుణ్య క్షేత్రసంచార రూపస్పర్శచే పవిత్రులగుదురు. పద్మరాగాది నవరత్న ధారణరూప స్పర్శచే పవిత్రులగుదురు. శ్లో. రత్నాలంకృతి ధారణం రతికరం లక్ష్మీవిలాసాస్పదం, మాన్యం కామఫలప్రదాయి సుభగం, మాంగళ్యమాయుష్కరం, ఓజః కాంతి యశః ప్రభావజననం దోషఘ్నం మత్యుజ్జ్వలం, భూతోన్మాదభయభ్రమక్లమ, విష, క్షీణేంద్రి యాపహం. అను ప్రకారము రత్నాదులు ధరించుటచే ప్రీతికరము. లక్ష్మీప్రాప్తిహేతువు పూజ్యత్వము, కోరినఫలముల సంప్రాప్తింపజేయు నవియు సౌభాగ్యము, మంగళములు, ఆయుర్వృద్ధిని, ఓజస్సును, ప్రకాశమును కలుగజేయుట భూతాదులవలన బుట్టిన ఉన్మాదభ్రమను, అలసట, విషభయము, క్షీణేంద్రియత్వమును హరించును. బంగారు భూషణములను ధరించుటచే "శుచిస్సౌభాగ్య సంతోషదాయకం కాంచ నం స్మృతం" అను ప్రకారము పవిత్రతయు సంతోషము, సౌభాగ్యము కలుగును. రుద్రాక్షధారణను గురించి సామవేదీయ రుద్రాక్షజాబాలో పనిషత్తులో శ్రుతి "భగవన్ కాలాగ్నిరుద్రః త్రిపురవధార్థమహం నిమీలితాక్షోభవన్ తేభ్యోజలబిందవో భూమౌపతితాస్తే రుద్రాక్షా జాతా సర్వానుగ్రహార్థాయ, తేషాం నామోచ్చారణ మాత్రేణ దశ గోదాన ప్రదాన ఫలం. దర్శన స్పర్శనాభ్యాం ద్విగుణ ఫలమత ఊర్ధ్వం వక్తుం న శక్తోస్మి, అని యుండుటచే రుద్రాక్షధారణ రూపస్పర్శ. అతి

పవిత్రవంతమయినది. భద్రాక్షలు, స్ఫటికములు, తులసిపూసలు, పవిత్ర స్థలములయందలి మృత్తుచే ఊర్ధ్వ పుండ్రధారణ, పవిత్రభస్మముచే త్రిపుండ్రధారణ మొదలయినవి పవిత్రములు. నర్మద బాణలింగములు సాలిగ్రామము మొదలగువాటిని పూజారూప స్పర్శచేతను; అశ్వత్థ, తులసీ, బిల్వాది వృక్ష ప్రదక్షిణ పూజా రూప స్పర్శచేతను పవిత్రత కలుగును. గోవును పూజారూప స్పర్శచేతను వాటితాలూకు పంచ గవ్యములు అనగా పాలు, పెరుగు, నెయ్యి, మలము, మూత్రం, భక్షణాదిక ముచే అతి పవిత్రులగుదురు. గులాబీ, సంపెంగ, మల్లె మొదలగు సువాసన పుష్పధారణ, చందనము, కర్పూరము మొదలగు సుగంధస్పర్శచేతను పవిత్రవంతముగనుండును. శ్లో. గంగాగంగేతి యోబ్రూయాత్ యోజనానాం శతైరపి ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణులోకం సగచ్ఛతి, అనగా అనేక యోజనముల దూరములందుండి యైనను శ్రీగంగామహానదిని స్మరించిన మాత్రముననే విష్ణులోకము నొందునని యున్నది. అట్టి పవిత్రమయిన శ్రీగంగామహానదిలోని వుదక స్నానపానాదుల స్పర్శచే అతిపవిత్రులగుదురు. గోదావరి, కావేరి, మొదలగు మహానదులలోని వుదకస్నానపానాది స్పర్శచేతను పవిత్రులగుదురు. తక్కిన యితర ప్రవాహోదకములలోను వాపీకూప తటాకాదులలోను ఆయా వుదకములనే గంగోదకములనుగా స్మరించుచూ అభిమంత్రించుచూ స్నాన పానాదులను చేయుచుండిన పవిత్రులగుదురు. వాట్లలో ఒకదానికంటె నొకటి న్యూన పవిత్రములుగానుండును. "తేజోధికో భవేద్భాను" అను జ్యోతిశ్శాస్త్ర వచనము ననుసరించి సూర్యగ్రహకాంతి ధ్యాన దర్శనాది స్పర్శచే తేజోవంతులగుదురు. గనుకనే ముందుగా సూర్యప్రార్థనారూప దర్శనాదులు నిర్ణయించియుండిరి. సూర్యకాంతి తగులనిది జీవరాసులు వృద్ధినొంది తేజోవంతములు కాజాలవు. ఓషధిపతియగు చంద్రగ్రహకాంతి స్పర్శచే ఓషధులు సత్వవంతములగును. వాటివలన మనోదార్ఢ్యత కలుగును. బ్రాహ్మణ గ్రహములగు గురు శుక్ర గ్రహకాంతి స్పర్శచే

యితర పాపగ్రహశాంతి స్పర్శచే గలిగిన దోషనివృత్తి పూర్వకమయిన జ్ఞాన సుఖములు కలుగును. గనకనే బ్రాహ్మణాది చాతుర్వర్ణ్యులు గురు శుక్రగ్రహశాంతి ప్రసారము లేని మూఢ కాలములయందు వివాహాది శుభకార్యములు చెయ్యకుండుటకు కారణమైయున్నది. పవిత్రవంతములయిన మోదుగుసమిధలు రావి సమిధలు మొదలగువాటితో మంత్రపూతముగా ప్రజ్వలించబడి ఆజ్యాదిహవిస్సులు హోమము చేయుచుండు స్మార్తాగ్ని శ్రౌతాగ్నులయొక్క స్పర్శ ప్రతిదినము ద్విజాతులకు శరీరమునకు తగులుచుండుటచే క్రమక్రమముగా పవిత్రతేజోవంతులగుదురు. అందువల్లనే ద్విజాతులకు "అగ్నిర్దేవోద్విజాతీనాం" అను ఉత్తరగీతావచన ప్రకారము ఆమరణాంతము అగ్నిహోత్రములుంచుటకు కారణముగానున్నది. అయోధ్య, మధుర, శ్రీకాశీ, రామేశ్వరము మొదలగు అనాది పుణ్యక్షేత్రములలోనివన్ని యితర ప్రతిష్ఠితములయిన దేవాలయములలోనివన్ని యగు ఆయామూర్తి పవిత్రతేజోస్పర్శ దర్శనముచేయువారి శరీరమునకు తగులుటచే పవిత్రులగుదురు. గనుకనే ఆయాదేవాలయములలోని మూర్తి దర్శనమునకు కారణముగానున్నది. గాని ఆ యా దేవాలయములలోని మూర్తివంతములకు లేక దేవతాసాన్నిధ్యమునకు లేక పవిత్రత తేజస్సునకు భంగము కలుగకుండునట్లు బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రపతిత రజస్వల చండాలాదులు యేయే దూరవ్యవస్థలోనుండి మూర్తిదర్శనము చేయవలసినదిగా శాస్త్రనిర్ణయమున్నా అనాదిగానుండు ఆచారమున్నా గలదో అట్లే దర్శించవలెను. అట్లుగానియెడల తను దుష్ట తేజస్సువలన ఈశ్వర తేజస్సునకు న్యూనతకలుగజేసిన పాపము సంభవించును. ఏయే ఆధారములవలన దేవాలయములలోని దేవుని దర్శించిన పుణ్యముగలదని నమ్మకముగలదో వాటినిబట్టియే బ్రాహ్మణాదిజాతి మతాచార వ్యవస్థలోనుండి దేవుని దర్శించుటతోనే పవిత్రులగుదురు. ఘ్రాణేంద్రియమునే సదా సుగంధద్రవ్యములనే ఆఘ్రాణించుటచే ఆరోగ్యవంతులును

పవిత్రవంతులును అగుదురు. పర్వతశిఖరములు, మేడలు మొదలగు యెత్తైన ప్రదేశముల, నిర్మలవాయుస్పర్శయు, తూర్పుదిక్కు దక్షిణ దిక్కుగాలి స్పర్శలు పవిత్రములు, రేచక పూరక కుంభకములచే పరిశుద్ధవాయువును పూరించుటయు కుంభించుటయు, విడుచుటయు అనునట్టి ప్రాణాయామమును వాయుస్పర్శచే సదా శరీరము అతిపవిత్రవంతముగా నగుచుండును. యాజుషీయు అమృతనాదోపనిషత్తు శ్రుతి. "యథాపర్వత ధాతూనాం దహ్యంతే ధ్మమనాన్మలాః, తథేంద్రియ కృతాదోషా దహ్యంతే ప్రాణధారణాత్. ప్రాణాయామైర్దహేద్దోషాన్ ధారణాభిశ్చకిల్బిషం" అను ప్రకారము పర్వతసంబంధమయిన కఠిన లోహాదులను కరగుటకు అగ్నిని ప్రజ్వలింపజేయు సాధనముగాయున్న ఊదుడుగొట్టముచే ఆలోహాదులయందుండే మలాదులను పోగొట్టి పవిత్రముచేయునట్లుగనే ప్రాణధారణవలన ఇంద్రియ కృతములయిన దోషములు దహించబడును. ప్రాణాయామమువలన ఇంద్రియకృతదోషములు కాల్చివేయబడును. ధారణవలన పాపములు నశింపజేయును. యిదియే అభివృద్ధిజెందినకొలది యోగభ్యాస మగ బడును. యిందువలన అణిమాదిసిద్ధులు కూడ పొందగలుగును. శ్లో. అణిమా మహిమాచైవ గరిమాలఘిమాతథా, ప్రాప్తిః ప్రాకామ్య మీశత్వం వశిత్వం చాష్టభూతయః. అనునవి అష్టసిద్ధులుగా నున్నవి. ఈ శరీరములో నుండు హృదయాకాశాంతర్గతుడగు మనోజ్యోతిని పవిత్రము చేయుటకుగాను శివరామ గోవిందాది భగవన్నామోచ్చారణ సదాచేయుచుండుట పవిత్రశబ్దాదులనే వినుచుండుట అను శబ్దాది స్పర్శచేతను క్రమక్రమముగా పవిత్రతేజోవంతుడగును, అందువలననే ప్రతిరోజు ద్విజాతులు త్రికాలములయందు గాయత్రీ జపమున్నూ యోగ్యులైన గురూపదేశపూర్వకముగా లభించిన వివిధములుగానున్న యితరదేవతా మంత్రజపాదులచేతనున్నూ హృదయ స్పర్శాదికము సదాచేయుచుండుటకు కారణముగా నున్నది. తన్నగ్రహణాదు జిహ్వాం

ద్విజులచే రాజస, తామస, పదార్థములను వదలి పదార్థసాత్వికపదార్థానుభవస్వరూపమే చేయుచుండుటచే క్రమక్రమముగా పవిత్రులగు చుందురు.

వస్త్రధారణలో శ్లో. బ్రాహ్మణ్యస్యసితంవస్త్రం నృపతే రక్తముల్బణం, పీతం వైశ్యస్య శూద్రస్య నీలం మలవదిష్యత ఇతి. బ్రాహ్మణులు తెల్లని వస్త్రము, క్షత్రియులు యెఱ్ఱని వస్త్రమును, వైశ్య శూద్రులు పచ్చని వస్త్రమున్నూ ధరించవలసినది. నీలవస్త్రము మలవత్తుగా భావించి త్యజించవలసినది. శ్లో. స్నానం దానం తపోహోమ స్వాధ్యాయః పితృతర్పణం, వృథాతస్య మహాయజ్ఞా స్నీలీసూత్ర స్యధారణాత్. అని యుండుటచే నీలీసూత్రముతో గూడిన వస్త్రధారణతో జేయబడు స్నాన దాన జపాదులు నిష్ఫలములగును. ద్విజాతులు ధరించు యజ్ఞోపవీతము బ్రహ్మోపనిషత్తు శ్రుతి. కర్మణ్యధి కృతా యేతు వైదికే బ్రాహ్మణాదయః, తేభిర్ధార్య మిదంసూత్రం క్రియాంగం తద్ధివైస్మృతం. అను ప్రకారము వేదవిహితమగు గాయత్రీ ఉపాసనాదికర్మలయందు అధికారము గల బ్రాహ్మణాదులచే యజ్ఞోపవీతమును బాహ్యమునకు క్రియారూపముగా ధరించబడుచున్నది. పర బ్రహ్మోపనిషత్తు శ్రుతి. ఏవం బహిర్లక్షిత కర్మశిఖాజ్ఞానోపవీతం గృహస్థస్యాభావ బ్రాహ్మణ త్వస్య కేశ సమూహశ్శిఖ, ప్రత్యక్ కార్పాస తంతుకృతోపవీతత్వం. అను ప్రకారము బ్రాహ్మణత్వ యోగ్యతాసిద్ధి సాధకములగు సంధ్యావందన యజ్ఞాదికర్మ లాచరించు వారలు తలవెంట్రుకల ముడివై చూచుకొనునట్టి శిఖయును ప్రత్యక్షముగా పత్తితో వడకబడిన నూలుతోనున్న ఉపవీతమును మంత్రపూతముగా ధరించుటచే నిశ్చితి పవిత్రవంతులును బ్రహ్మతేజోశక్తిగలవారలును అగుదురు. జ్ఞానశిఖయు, జ్ఞానయజ్ఞోపవీతమును గల యతులు శ్రుతి. "సశిఖం వపనంకృత్వా బహిస్సూత్రం త్యజేద్బుధః, యదక్షరం పరబ్రహ్మ తత్సూత్రమితిధారయేత్" అను ప్రకారము జుట్టుతో కూడ కేశఖం

ధనము చేసుకొని బాహ్యమునకు ధరించిన యజ్ఞోపవీతమును తీసి వేసి నాశరహితమగు పరబ్రహ్మ మేదికలదో దానినే యజ్ఞోపవీతముగా ధరింతురు.

ప్రస్తుతాంశమగు అస్పృశ్యతనుగురించి.

అస్పృశ్యత అనగా స్పృశింపకూడనివాటిని వివరించబడుచున్నది. దుష్టపదార్థస్పర్శచే శిష్టపదార్థములకు చెరుపుగాని దుష్టపదార్థములకు చెరుపులేదు. శ్లో॥ "గోమాత్రమాత్రేణ పయోవినష్టం, తక్రస్య గోమూత్ర శతేనకింవా, అత్యల్పపాపై ద్విషదశ్చుచీనాం, పాపాత్మనాం పాపశతేనకింవా." అనగా పాలలో గోమూత్రబిందువు పడినయెడల అవి విరిగిపోవును. చల్లలో గోమూత్రబిందువు లెన్నిపడినను చెరుపు లేదు. అట్లే పవిత్రవంతులైన వారలకు [illegible]లి స్వల్పపాపములకైనను విపత్తుకలుగును. సహజపాపులైనవారలకు యెన్నిదుష్టకర్మలుచేసినను చెరుపుయుండదు. బంగారుకు పాదరసస్పర్శచే రంగుమారును. పాదరసమునకు బంగారుస్పర్శచే చెరుపులేదు. పాతివ్రత్యస్త్రీకి పరపురుష స్పర్శచే కూడిరాని చెరుపు సంభవించును. వేశ్యకు చెరుపులేదు. కలరా మశూచి మొదలగు వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యవంతులు తాకినయెడల కూడిరానిచెరుపు కలుగును. రోగగ్రస్తునికి చెరుపులేదు. అద్దమునకు మలినస్పర్శచే కాంతి మాసిపోవును. మలినమునకు చెరుపులేదు. ఎలక్ట్రిక్ తీగెను స్పర్శించిన ప్రాణాపాయము సంభవించును. తీగెకు చెరుపు లేదు. చుంచుతాకిన పదార్థములు దుర్గంధయుక్తములగును. చుంచుకు చెరుపులేదు. సర్పవృశ్చిక వ్యాఘ్రాదులను స్పర్శించిన ప్రాణహాని సంభవించును. వాటికి ఏమిన్ని చెరుపుయుండదు. అగ్నినిస్పర్శించిన కాలును. అగ్నికి చెరుపులేదు. దుష్టతేజస్సుగల ఛండాలాదులను పవిత్రతేజస్సుగల బ్రాహ్మణాదులు స్పర్శించినయెడల నష్టతేజస్కులై చెడుదురు. ఛండాలాదులకు ప్రత్యక్షముగా చెరుపులేదు.గాని బ్రాహ్మణాదుల పవిత్రతేజస్సును నష్టపరచిన దోషము సంభవించును. విషమ

ములగు గులకరాళ్ల మెట్టలు, మనుష్యసంచారములేని మహారణ్యములు, చెట్లు చేమలులేని యిసుకమెడారులు, ధర్మలేశములేని కిరాతదేశములు, సూర్యరశ్మిలేక కేవలము మంచుకురియుదేశములు, మిక్కిలి ఉష్ణప్రదేశములు, అపాయకరమగు అగ్నిపర్వత ప్రదేశములు, ఏపైరుకును యోగ్యముకాని బ్రహ్మహత్యాదోషయుక్తములైన ఊసరక్షేత్రములు, యివి మొదలగువాటిలో సంచారరూపస్పర్శవలన ప్రాణాపాయములగను, చెడ్డను కలుగచేయునవిగను ఉండును. యిత్తడి యినుము మొదలగువాటిలో చేయబడిన భూషణములు బంగారువలె నటింపజేయు కృత్రిమభూషణములు, కృత్రిమరత్నాదులు ధరించుటచే తేజోహీనులగుదురు. శ్రీమద్రామాయణములో నుదహరించిన ప్రకారము వశిష్ఠపుత్రుల శాపవశమున త్రిశంకుడు పొందిన ఛండాలత్వములో నీలివస్త్రధరుండును తలవెంట్రుకలు ముడుచనివాడును అగు మొదలైన దుర్లక్షణములు కలవాడగుటచే ఛండాలులకువలె జుట్టు ముడి లేకుండుటయు ఛండాలధారణకు చెప్పబడిన నీలివస్త్రమును ధరించుటయు బ్రాహ్మణాది చాతుర్వర్ణ్యులకు నిషిద్ధము. అగ్నిమండలపు చెట్టును దూలగొండికాయను స్పర్శించిన విశేషబాధ కలుగును. శనినివాసమగు విభీతకవృక్షమునీడనుండుట, స్పర్శించుటవలన శనిపీడగలుగును గనుక తాక కూడదు. అమేధ్యాదులను స్పర్శించుట కూడదు. మురికి గుంటలలోని ఉదకముస్నానపానాదుల కుపయోగించుట త్రాగుటకు అనర్హములగు శ్లేష్మోదకాదులు వీటిచే అనారోగ్యమును అపవిత్రతయు కలుగును. హేమాద్రియందు "శ్లో॥ సింహకర్కటయోర్మధ్యే సర్వానద్యో రజస్వలాః, తాసుస్నానం నకుర్వీత వర్జయిత్వాసముద్రగాః." సముద్రగాములైన మహానదులు తప్ప తక్కిన అన్నినదులున్నూ సింహ కర్కట మాసములకుమధ్యను రజస్వలా దోషయుక్తములుగ నుండును. గనుక స్నానాదులకు నిషేధము. మహానది షుభవిత్యేక్త. "ఆదౌతు కర్కటేదేవి మహానద్యో రజస్వలాః,

త్రిదినం చ చతుర్థేహ్ని శుద్ధాస్యుర్జాహ్నవీ యథా." అనుప్ర॥ మహానదులైనను కర్కటమాసాదియందు మూడురోజులు రజోదోషయుక్తములై నాలుగవదినమున గంగోదకమువలె పవిత్రములగునని యున్నది. గనుక ఆ యా కాలములందు సర్వనదులు రజోదోషయుక్తములై బ్రహ్మహత్యాదోషరూపమగు అతికల్మషమగు నురుగు తెప్పలతో చేరియుండును గాన స్నానాదులకు అపవిత్రములుగా నుండును శ్లో॥ "సర్వేషామేవ వర్ణానాం సూతకే రాహుదర్శనే, సచేలంతు భవేత్ స్నానం సూతకాన్నం చ వర్జయేత్." అని బ్రహ్మకైవర్తమునందున్న ప్ర॥ సూర్యచంద్రగ్రహణములయందు మాత్రమే కలుగునట్టి రాహు, కేతు కాంతి ప్రసారమువలన బ్రాహ్మణాది నాలుగువర్ణముల వారికిని సూతకము సంభవించుననియు ఆ సమయమునుండి కట్టుబట్టలతో స్నానము చేయవలసినదనియు విధించియున్నది. మరియు "శ్లో॥ చండాలాజాతిస్తుసహా సంహికేయః కేతుశ్చ జాత్యంతక మేవమాన్యః." అను జ్యోతిశ్శాస్త్ర వచనప్రకారము రాహు కేతు కాంతి ప్రసారము చండాల స్పర్శవలెనే అందరికి స్నానదాన జపాదులచే పవిత్రులగుచున్నారు. ఆయా గ్రహణ సమయములయందుండు సస్యాదులు మొ॥ వాటికి యేదో విధమైనట్టి కొంత చెరుపున్నూ కలుగును. గర్భిణీస్త్రీలకు రాహుకేతు కాంతి ప్రసరించినను లేక దానియందే వారలు ధ్యానయించినను అంగవైకల్యాది కురూపులు జన్మించుదురు. గ్రహణముపట్టిననక్షత్రము ఆరు మాసములువరకు వివాహాదిశుభకార్యములకు త్యాజ్యము, అని జ్యోతిశ్శాస్త్రము విధించుచున్నది. శ్మశానాగ్నియొక్క కాంతిప్రసారము వలన అపవిత్రులగుదురు. అదేవిధముగా సహజ అపవిత్రులయినవారి తేజోస్పర్శవలన అపవిత్రులగుదురు. ఉత్తరదిక్కుగాలి పశ్చిమదిక్కు వడగాలి సుడిగాలి దుర్గంధయుక్తముగుగాలి స్పర్శాదులవలన అనారోగ్యమును అపవిత్రులును అగుదురు. దుష్టఉచ్ఛ్వాసనిశ్వాసవాయు స్పర్శచే అపవిత్రులు. జిహ్వేంద్రియముచే అనుభవించు వాటిలో నిషిద్ధములగు

శ్రుతి. "మద్యం మాంసంచ లశునం, పలాండు, శిగ్రుమేవచ, శ్లేష్మాతకం, విడ్వరాహా మభక్ష్యంవర్జయేన్నరః." అనగా కల్లు, మాంసము, వెల్లుల్లి, నీరుల్లి, ములగ, శ్లేష్మాతకం, ఊరపందిని మొదలయిన అభక్ష్య పదార్థములను వర్జించవలసినది. గంజాయి, పొగాకు మొ॥ మత్తుద్రవ్యములున్నూ యింకను యితరశాస్త్రములలో నిషేధించబడియున్న పదార్థములనున్నూ భక్షణరూపస్పర్శ చేయుటచే అపవిత్రులగుదురు. రజక, చండాల, రజస్వలాది అపవిత్రుల శబ్దోచ్చారణ భగవదారాధన మొ॥ పవిత్రకార్యములు చేయునప్పుడు వినుట, వారితో మాటలాడుట, విషయలోలతనుబోధించు శబ్దాదులను వినుట వచించుట యనునట్టి స్పర్శలు అపవిత్రములు. దేవలమహర్షి "శ్లో. సల్లాపా స్పర్శనిశ్వాస సహ శయ్యాసనాశనాత్, యాజనాధ్యాప నాద్యోనాత్పాపం సంక్రమతే నృణాం." అనగా మాటలాడుట, ముట్టుకొనుట, ఊపిరివిడుచుట, కలసి పరుండుట, కలసికూర్చొనుట, కలసి భోజనము చేయుట, యాజనము, అధ్యాపనము, యోనిసంబంధము అను వీటివలన ఒకనిశరీరములోనుండి వేరొకని శరీరములోనికి పాపము సంక్రమించునని చెప్పియున్నారు. తన తల్లిగర్భములోనుండి తాను జన్మించియు స్తన్యపానము చేసియున్నప్పటికి తిరిగి ఆయా అవయవములను వయోవంతుడై స్పృశించకూడదు. ఏమనిషి అయినను తనశరీరము అయినప్పటికి అధమావయవములను ఆయా సమయములందేతప్ప యితరసమయములలో తాకకూడదు. తన భార్యఅవయవములకున్నూ తనచెల్లెలుకూతురు మొదలగువారిఅవయవములకున్నూ భేదము లేదుగదాయని వారిని స్పృశించకూడదు. చేతితో తాకినదానివలెనే పాదముతో తాకిననేమని పాదముతో తాకకూడదు. చేతితోనైనను, కాలితోనైనను, కఠినముగా తాకకూడదు. అన్యస్త్రీని తాకినమాత్రముచేతనే దోషముండునాయని అంగస్పర్శగాని, ఆలింగనముగాని, ముద్దుపెట్టుకొనుటగాని కూడదు. స్త్రీసంభోగముకూడ స్పర్శసుఖములోనిదేగదాయని స్పర్శదోషములేదన్నీచెప్పినను

ప్రతిస్త్రీనిస్పర్శించుటకు సిద్ధపడకూడదు. కలరా, ప్లేగు, మశూచి మొదలగు సంక్రామికరోగగ్రస్తులను తాకకూడదు. తనభార్యయయినను యితర స్త్రీయయినను బహిష్టుఅయిన స్త్రీలను ఇంద్రుని బ్రహ్మహత్యాదోషయుక్తులగుటచే నాలుగవనాడు శుద్ధిపర్యంతరము తాకకూడదు. జాతాశౌచ మృతాశౌచముగలవారలను శాస్త్రనియమితశుద్ధి పర్యంతము తాకకూడదు. స్నానాదులచే తానుపవిత్రుడైయుండి అపవిత్రుడుగానున్న తనకుమారుని సగా తాకకూడదు. తమకంటె అగ్రవర్ణమువారిని అందరుమనుష్యులేకదాయని తాకకూడదు. తమకంటె హీనవర్ణమువారినిన్ని తాకకూడదు. ఒకవేళరయిళ్ళలోను జనసమ్మర్దముగల సభాదులయందును అవశముచే తాకుటను పురస్కరించుకొని యెల్లపుడును తాకుటకు సిద్ధపడకూడదు. సదా అమేధ్యపదార్థ భక్షణసేయునట్టి శునక, శూకర గార్ధభాదులను తాకగూడదు. శునక శూకర కుక్కుటాదులను మృతగోమాంసభక్షణాదులను సదాచేయునట్టిన్ని దుర్గంధయుక్తములయిన చర్మకారాదివ్యాపారాదులను చేయునట్టిన్ని వంశపారంపర్యము దుష్టరజోశుక్లములచే జన్మించినట్టిన్ని దీర్ఘసాంక్రామిక దుష్టతేజస్కులైనచండాలాదులను తాకకూడదు. పవిత్రాపవిత్ర తారతమ్యములనుబట్టే పారాశరస్మృతిలో శ్లో॥ "యుగంయుగ ద్వయాచ్చైవ త్రియుగంచ చతుర్యుగం చండాలాది శూతికోదక్యాపతితానా మధఃక్రమాత్." అనగా చండాలులకు నాలుగుకాండ్లదూరమును, ముట్టువాండ్లకు రెండుకాండ్లదూరమును పాపాత్ములకు వకకాడిదూరమున్ను నిర్ణయించబడి ఆదూర వ్యవస్థకు లోనయినయెడల అపవిత్రులగుదురనియు చెప్పబడియున్నది. శ్లో॥ "చండాలస్పర్శనే సద్యః ఆదిత్యమవలోకయేత్, చండాల స్పర్శనేచైవ సచేలస్నానమాచరేత్" అనగా చండాలునిస్పృశించినతోడనే ముందుగా తేజోవృద్ధికొరకు సూర్యుని చూడవలయునని కట్టుబట్టలతో స్నానము చేయుమనియు విధించియుండిరి. సామవేదీయసన్యాసోపనిషత్తులో "ఘోరమంత్యజమివ, జ్ఞాతచరదేశం చండాలవాటికామివ పరిత్యజ్య"

గ్రామమునకు వెలుపల నివాసమేర్పరుచుకొని వారలలోకూడ ననేక హీన తరగతులుగా నెన్నబడినవారియొక్క అస్పృశ్యతపాటించుటయు యిప్పటికిన్ని ఆచరణలోనున్నది. మాలవాండ్లలో మాలలనియు, శివకంఠ మాల్లలనియు, మాలదాసరివాండ్లనియు, మాలమాష్టీన్ వాండ్లనియు పంబల్లవాండ్లనియు, మాలబోగమువాండ్లనియు, గుఱ్ఱంమల్లాయకులమనియు, వారలలో వకరికంటెవకరు తక్కువగా నెన్నబడుచు గుర్రంమల్లాయకులము వానిని మాలగూడెమునకు వెలుపలనేయుంచుటయు, వానిని పైవారలు తాకినయెడల స్నానముచే శుద్ధులగుటయు ఆచరణలోనున్నది. మాలలు అనువారలు మాదిగలు అనువారలను తాకరు. మాదిగవాండ్లలో మాదిగ మాష్టీన్వాండ్లు కొమ్ముల వాండ్లనియు మాదిగబోగమువాండ్లు డెక్కలవాండ్లనియు వారలలోవారలు వకరికంటెఒకరు తక్కువగానెన్నబడుచు డెక్కలవానిని మాదిగగూడెమునకు వెలుపలగానుంచుటయు వానినితాకిన స్నానముచే శుద్ధులగుటయు ఆచరణము లోనున్నది. యింకను వారిలో దేశభేదముచే అనేక హీనజాతులుండవచ్చును. పైనవివరించిన చండాలాదులలో వారలలో వారలు అనేకతరగతులుగానుండి స్పర్శదోషము పాటించు చుండుటయు, అన్యోన్యభోజనములుగాని, వివాహసంబంధములుగాని లేశము లేకుండుటయు సహజముగానున్నది. ఒకయిల్లుతగులబడుచుండగా మధ్యనున్న యిల్లు పడగొట్టుటయు కలరా మొదలగు వ్యాధిగ్రస్తులను వూరివెలుపల గుడిసెలలో నుంచుటయు, లోకులకున్ను వారికిన్ని మంచికొరకేగాని ద్వేషమూలకము ఎట్లుకాదో అట్లే సర్వభూత దయాళువులయిన మహాఋష్యాదులు, శిలతరు, గుల్మ క్రిమికీటకాదులున్ను జంతుమనుష్యాదులయిన అన్ని ప్రాణులున్ను తదితరప్రాణులకు హానిలేకుండా క్రమక్రమముగా నుత్తమోత్తమజన్మల నెత్తుటద్వారా తుదకు మోక్షమునందుటకు తగిన సాధనమూలములగు ధర్మశాస్త్రములనిర్ణయించిరేగాని యెవరికిన్ని చెరుపుకలుగు నుద్దేశ్యము లేదు. గనుక మనము శాస్త్ర

బద్ధులమై యుండవలెను. శ్లో. "శ్రుతిస్మృతి మమైవాజ్ఞే యస్తే ఉల్లంఘ్య వర్తతే, ఆజ్ఞాచ్ఛేది మమద్రోహీ సమేవధ్యతమోమతః." అనుప్రకారం భగవదాజ్ఞలగు శృతిస్మృతులను మీరినడచువారలు నాకు ద్రోహము చేసినవారలగుదురని యుండుటచే బుద్ధిపూర్వకముగా చండాలాదులను స్పర్శించి నష్టతేజోవంతులయిన బ్రాహ్మణాదులున్నూ ఉత్తమజన్మల నెత్తుటకు ప్రయత్నించు బ్రాహ్మణాదులను వారి పవిత్రతేజస్సును తమదుష్టతేజస్సువలన బుద్ధిపూర్వకముగా భ్రష్టత జేయునట్టి చండాలాదులున్నూ తమకంటెతక్కువ దర్జాలోనుండు మనుష్యక్రిమికీటకాదిజన్మల నెత్తవలసివచ్చును. భ. గీ. అ 16శ్లో. 19 తానహంద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్, క్షిపామ్య జస్రమశుభ నాసురీశ్వేవ యోనిషు. అను ప్రకారంనాకు శత్రువులయిచెడుమనస్సుగలనీచులను యెల్లప్పుడు రాక్షసాంశగల నికృష్టజన్మలనెత్తునట్లుగా జేయుచున్నానని చెప్పబడియున్నది.

సనాతనాచారప్రకారము పవిత్రతేజస్సుగలవారలు దుష్టతేజస్సుగల వారలను సమీపించినయెడల లేక స్పర్శించినయడలను సూదంటురాయి యినుమును ఆకర్షించునట్లును ఎలక్ట్రిక్ తీగెపయిన చేయివైచిన తేజస్సును ఆకర్షించి ప్రాణహీనుని జేయునట్లును ఒక తెల్లమతాబాను, యెర్రమతాబాను సమీపముగా వెలిగించినయెడల ఆరెంటియొక్క మిశ్రమయిన వేరొక కాంతికలుగునట్లును దుష్టతేజస్సును ఆకర్షించి పవిత్రతేజస్సు క్రమక్రమముగా క్షీణించును. దుష్టస్పర్శాదులవలన చెరుపుకలిగిన పిమ్మట కలిసిరానిస్థితిలో విచారించుటకంటె ముందుగనే శ్రద్ధవహించుట మేలుగనుండును.

శ్లో. "హరిశ్చంద్రో నలోరాజాపురుకుత్సఃపురూరవః, సగరఃకార్తవీర్యశ్చ షడేతే చక్రవర్తినః." అనుప్రకారంషట్చక్రవర్తులకంటెపూర్వపువాడైన హరిశ్చంద్రుని తండ్రియగు త్రిశంకుమహారాజును వసిష్ఠుని పుత్రులిచ్చిన శాపమువలన ఆగంతుకముగా సంక్రమించిన చండాలత్వమును పోగొట్టుటకు మేనితో స్వర్గముకుపంపించెదనని ప్రతిజ్ఞ చేసినవిశ్వా

మిత్రుడు తనతపశ్శక్తినంతయు ధారవోసినను స్వర్గమునందుంచలేక పోయెను. ఇంద్రునిచే చండాలుడా నీవు అచటనుండతగవు, అని తల క్రిందుగా త్రోయబడినట్లు శ్రీమద్రామాయణములోని త్రిశంకుని చరిత్రమున తెలుపుచుండగా పారంపర్యక్రమాగతముగా సహజచండాలు లయిన వారిని తాకకూడదని వేరేచెప్పవలయునా?

వెనుకటి చరిత్రాంశము లట్లున్నను ప్రస్తుతము తురుష్కులను, యితర ఘోరపాపులయిన వారలను తు[illegible] చండాలురను తాకుచుం డుటలేదా యనినను అస్పృశ్యత పాటించు[illegible] సనాతను లెవరును బుద్ధి పూర్వకముగా తాకరు. ఒకవేళ ప్రమాదవశమున తాకినను ఆయా సమయ ములకు తగినట్లుగా ప్రాయశ్చిత్తాదులు చేసికొనుచుందురు. అయినను కొన్ని విశేష కాలములయందును, ఆపదలయందును పారాశర్యులవారు యేర్పర్చినట్లు. 'ఆపత్కాలే తు సంప్రాప్తే శౌచాచారం న చింతయేత్, స్వయ ముద్ధరేత్ పశ్చాత్ స్వస్థో ధర్మం సమాచరేత్. దేశభంగే ప్రవాసే వా వ్యాధిష్ వ్యసనేష్వపి, రక్షేదేవ స్వదేహాని పశ్చాద్ధర్మం సమాచ రేత్.' అనియు బృహస్పతి 'తీర్థే వివాహే యాత్రాయాం సంగ్రామే దేశవిప్లవే, నగరగ్రామదాహే చ స్పృష్టాస్పృష్టిర్న దుష్యతే' అను ప్రకారము వ్యవస్థలున్నవి. ఆపత్కాలమునందును దేశోపద్రవము సంభవించినప్పుడును అన్యస్థల సంచారమునందును రోగగ్రస్తుడై నప్పుడును విశేష విచారము, లేక దుఃఖసంప్రాప్త కాలములయందును శౌచాచారములను పాటించకున్నను దూష్యులు కారనియు, అట్టి వాటి యందు తన దేహరక్షణ చేసుకొని స్వస్థుడైన పిమ్మటనే ధర్మమాచరించ వలెననియు పారాశర్యులవారును పుణ్యనదీ స్నానాదులయందును వివా హాదులయందును పుణ్యదేశ సంచార యాత్రాదులయందును యుద్ధా దులు జరుగు కాలములయందును దేశోపద్రవములయిన భూకంపాదులు తటస్థమయినప్పుడున్ను నగరముగాని ఊరుగాని కాలుచున్నప్పుడున్ను స్పర్శదోషము పాటించకున్నను దూషించబడరు అని బృహస్పతియు వ్యవస్థల

నేర్పరచి యుండుటచేత అట్టి కాలములయందు తప్ప యితర కాలముల యందు స్వస్థావస్థలో అస్పృశ్యత పాటించియే తీరవలెను. బ్రాహ్మణాదులు వారి వారి స్వధర్మము ప్రకారము ఆచరించుటలేనే యికను అస్పృశ్యతతో మాత్రము ప్రయోజనమేమి? దీనినితొలగించకూడదా? యనుట సరికాదు. వ్యావహారికమునందు ప్రభువు తన ఆజ్ఞావ్యతిరేకు లయిన దుర్మార్గులను యెట్లు శిక్షించునో అట్లే పారమార్థికమునందును ఈశ్వరుడు తన ఆజ్ఞావ్యతిరేకులయిన దుర్మార్గులను శిక్షించును. మరి కట్టుబాట్లలోనేమి, రాజకీయ వ్యవహారములలోనేమి, వారలలో వారలు పరస్పరము బోధించుకొన్న శాస్త్రనియమబద్ధులుగా నుండుట క్షేమము గాని కొన్ని అక్రమములు చేయుచున్నవారని తెలిసియు తిరుగ కొన్ని అక్రమములు చెయ్యమని బోధించుట న్యాయముకాదు. స్పర్శదోషము పాటించనక్కరలేదని చెప్పువారు సహితము ఈ సృష్టిలో కొన్ని అస్పృశ్యములు లేవని చెప్పజాలరు గనుక యథార్థముగా శాస్త్రనియమములను యెంతవరకు పాటించగలిగిన అంత మేలును పొందగలరు. సనాతన మత వ్యతిరేకియైన ఆర్యమతస్థాపకుడగు శ్రీ దయానందస్వామిచే సత్యార్థ ప్రకాశికలో చండాలుర శరీరములు దుర్గంధపరమాణువు లతో నిండియుండుననియు చండాలాది నీచులచే దినగూడదనియు పవిత్ర పదార్థములనే భక్షించు బ్రాహ్మణ బ్రాహ్మీశరీరములు వలన దోషరహితముగు రజవీర్యములు పుట్టుననియు వ్రాయబడి యుండెను. దానిని బట్టి పవిత్ర పరమాణువులు గల బ్రాహ్మణాదులు దుర్గంధ పరమాణువులు గల చండాలాదులను తాకగూడదని వేరే చెప్ప వలయునా ? తత్వజ్ఞాన సమాజమువారు పవిత్రాపవిత్ర తేజస్సులు కలవనియు, పవిత్ర తేజస్సు గల వారలు ఆపవిత్రతేజస్సుగలవారలను సమీపించిన యెడల దుష్టతేజస్సు సంక్రమించుననియు తేజస్సునకు ఆకర్షణశక్తికలదనియు చెప్పియుండిరి. అందువలనసహజఅపవిత్రులయిన సదా అపవిత్ర పదార్థ భక్షణాదులు చేయుచు దుష్టతేజస్సుగల చండా

లాదులను సమీపించకూడదని స్ఫురించుటలేదా ? శ్రీ గాంధీగారు జన్మించియుండిన జైనమతములో గూడ అస్పృశ్యత పాటించినట్లును తాము 12 సం॥ రముల వయస్సు కలిగినప్పుడు చండాలురను స్పర్శించినపుడెల్ల తల్లిగారు సచేలస్నానము చేయించుచుండెననియు యంగు యిండియా పత్రికలో వ్రాసుకొని యుండుటచే జైనమతములో కూడ అస్పృశ్యత పాటించినట్లుండలేదా ? శ్రీ శివనాథశాస్త్రి యమ్. ఏ., గారు విరచించిన బ్రహ్మసమాజ చరిత్ర సంపుటము 1 పుట 39 లో నుండి సంగ్రహించి 1932 సంవత్సరము జనవరి 2 తేదీని త్రిలింగ పత్రికలో బ్ర. కా. బ్రహ్మయ్యశాస్త్రిగారు వ్రాసియుండిన ప్రకారం బ్రహ్మసమాజస్థాపకుడగు శ్రీరామమోహన్ రాయిగారు కూడ వేదపఠన మందిరములోనికి బ్రాహ్మణేతరులు యెవరును ప్రవేశించకూడదని చేసిన యేర్పాటునుబట్టిచూడగా అస్పృశ్యత పాటించియే యున్నట్లు తెలియుటలేదా? పైనడుదహరించిన ప్రకారము యితరమతముల లో కూడ అస్పృశ్యత పాటించియున్నట్టి సూచనలుండగనున్నూ, సృష్ట్యాది నుండియిప్పటివరకు సనాతనాచార ప్రకారం ఆచరణలోనుండగనున్నూ, శృతి స్మృతి పురాణాదులలో చండాలాదులస్పృశ్యకూడదని ఘంటాపథముగా నిర్ణయించబడియుండగను, ఆచండాలాదులలోనేవారలలోవారలు యిప్పటికిని అస్పృశ్యతపాటించుచుండగను, ఆచండాలులలోనే బహుమంది మాకు దీనివలన ప్రయోజనములేదని వాదించుచుండగను యిట్టివాటి నన్నిటిని గమనించక త్రోసివైచి తమ స్వేచ్ఛాప్రకారము అస్పృశ్యతా నివారణము చేయుడని ప్రచారము చేయువారిని మత ద్రోహులందురో, మత సంస్కర్తలందురో పాఠకులే గ్రహించుకొందురు గాక. 'యస్మిన్ దేశేయదాచారః పారంపర్యక్రమాగతః, శృతి స్మృత్యవిరోధేనస్సదాచారస్సఉచ్యతే' అను ప్రకారంశృతిస్మృతులకు విరోధములేనిదిన్ని పారంపర్యక్రమాగతముగా వచ్చునదిన్ని యేయేదేశములందు యేది శిష్టాచారముగ పెద్దలచే ఆచరించబడుచున్నదో నదియే

శ్రేష్ఠమయిన ఆచారమని చెప్పబడుచున్నది. గనుక చండాల స్పర్శ సనాతనాచార విరుద్ధము. పైన వ్రాసిన అనేక సంగతులను బట్టి అస్పృశ్యత కలిగియుండుటచే ఈ ప్రపంచసృష్టిలో స్పృశ్యాస్పృశ్యములు కలవు.

రూపమును గురించి.

రూపము అనగా ఆకారము. నేత్రేంద్రియముచే దర్శించతగినది. సూర్యాదిజ్యోతిర్గణములను పూజ్యమయిన దేవతామూర్తులను సత్పురుషులను, సాధువులను శ్రోత్రియుని స్మార్త శ్రౌతాగ్నులను తులసి అశ్వత్థాది పవిత్రవృక్షములను గోవులను పుణ్యనదులు మొ. వాటిని దర్శించిన పుణ్యము కలుగును' 'శ్లో. అగ్నిచిత్ కపిలాసత్రీ రాజాభిక్షుర్మహోదధిః, దృష్టమాత్రాః పునంత్యేతే తస్మాత్పశ్యేతనిత్యశః' అని మనువచనానుసారము యజ్ఞము చేసినవానిని, నల్లనియావును, నిరతాన్నదాతను, ధర్మతత్పరుడునైన రాజును, సన్యాసిని, సముద్రమును వీటిని చూచిన మాత్రముననే పవిత్రులను జేయునట్టివి గనుక నిత్యమును దర్శించవలెను. మనోహరమయిన చిత్తరువులను పుష్పఫలాదులను చూచిన నేత్రానందమున్ను సంతోషమున్ను కలుగును. 'రోచనం చందనం హేమం మృదంగం దర్పణంమణిం, గురుమగ్నించ సూర్యంచ ప్రాతఃపశ్యేత్సదాబుధః' అను మత్స్యపురాణవచనానుసారము, గోరోజనము, మంచిగంధము, బంగారము, మద్దెలను, అద్దమును, మణులను, గురువును, అగ్నిని సూర్యుని ప్రాతఃకాలమందు దర్శించుటమంచిది. అంగవైకల్యుని, ముక్కిడి, దుర్మార్గుని, ప్రసిద్ధపాపిష్టుని, అంధుని, నపుంసకులను ప్రాతఃకాలమందు దర్శించకూడదు. దిగంబరుని, దిగంబరస్త్రీని, కామేచ్ఛచే పరస్త్రీలను చూడకూడదు. నీటిలోతననీడను చూచుకొనకూడదు. తనభార్యను ఆవలించుచుండగను, కాటుకపెట్టుకొనుచుండగను, అభ్యంగనము చేయుచుండగను ప్రసవించుచుండగను చూడకూడదు. చోరవ్యాఘ్రాదులను జూచిన భయమున్ను దుఃఖమున్ను

కలుగును. స్త్రీపురుషులలో యెవరయినను యితరులు దర్శించవచ్చినప్పుడు తమముఖవిలాసము చూపవలయునేగాని గుహ్యాంగములు మొ. చూపకూడదు. పైన ఉదహరించిన దృష్టి మూలములయిన స్పర్శచే పవిత్రాపవిత్రములు కలవు. వీటినే వీక్ష్యములు అవీక్ష్యములు అని గ్రహించవలెను.

రసమును గురించి.

రసము అనగా జిహ్వేంద్రియముచే అనుభవించబడు ఓషధులు మొదలయినవి. అవి తీపి, పులుసు, కారము, వుప్పన, చేదు, వగరు అను షడ్రసయుక్తములైనవియు ఓషధీసంభవమైనవి యయియుండవి. అట్టిఓషధులను గురించి విచారించగా మృతులయినవారిని సగాజీవింప జేయగలిగిన సంజీవి మొదలయినవికలవనిరామాయణములోను శరీరము తూట్లుపడునట్లు యుద్ధముచేసినను మరునాటికే యధాస్థితిగా నుండునట్లుచేయు ఓషధులు కలవని శ్రీ మహాభారతములోను ప్రమాణములుకలవు. ఆయుర్వేదములో చెప్పిన ప్రకారము కొన్నిఓషధులు సేవించిన చిరంజీవిత్వము కలుగునవియు కలవు. సోమలత, బోడతరము మొదలగు వివిధరోగ నిర్మూలనముచేసి కాయసిద్ధిని కలుగజేయునవియు అంజూరపండు ద్రాక్ష మొదలగురక్తవృద్ధినికలుగజేయునవియు వుసిరికాయ, గుంటకలగర మొదలగు మేధాశక్తిని కలుగజేయునవియు సరస్వతిఆకు, వస మొదలగు వాచాలత్వమును గలుగజేయునవియు నాగముషిణి, తెల్లజిల్లేడు మొదలగు సర్పవిషమును సగా హరింపజాలినవియు భూశర్కరదుంప, రత్నపురుష, పెద్దపల్లేరు మొదలగు వీర్యవృద్ధికరములుగను, ఉమ్మెత్త మొదలగు పిచ్చిని గలుగజేయునవిగను వుల్లిపాయ, కల్లు, మొదలగు బుద్ధి భ్రంశమును కలుగజేయునవిగను నాభి మొదలగు ప్రాణాపాయకరములుగను నున్నవి. గోధుమలు, యవలు, పచ్చ పెసలుమొదలగు సాత్వికగుణమును కలుగజేయునవిగను, మొక్కజొన్నలు, జొన్నలు, చోళ్ళు, ఆళ్ళు, కొర్రలు, మొదలగు రజోతమోగుణములను కలుగజేయునవిగను, యింకను వివిధములుగానున్న ధాన్య

ములు, కాయలు, పండ్లు, దుంపలు మొదలగు వివిధగుణములు కలుగ జేయునవియు అనేకములు కలవు. మరియు బంగారము వజ్రవైడూర్యాది నవరత్నములు భస్మాదులమూలముగా భక్షించుటచే సర్వరోగనిర్మూల నమై అధిక తేజోవంతులును పవిత్రులును అగుదురు. యింకను తబిసీళ్ళు తెలియగోరువారు అందుకు యేర్పడిన గ్రంథములు చూడనగును. యిట్టి వివిధములుగా నున్న ఓషధులు మొదలయినవాటిలో మంచి చెడ్డలు, పవిత్రాపవిత్రములు కలవు. యెట్టి పదార్థానుభవము చేసిన మనో జ్యోతిప్రకాశము అట్టివిధముగా మారును. శ్రుతి ఛాందోగ్య ములో 'అన్నమశితం త్రేధా విధీయతే, తస్యయస్థవిష్ఠోధాతు స్తత్పురీషం భవతి, యోమధ్యమస్తన్మాంసం యోణిష్ఠ స్తన్మనః', అనగా జిహ్వేంద్రి యముచే భుజించబడినఆహారము మూడువిధములుగా భాగించబడి అందుస్థూలాంశము పురీషముగను మధ్యమాంశము మాంసముగను సూక్ష్మాంశము మనస్సుగను పరిణమించుచున్నదని తెలుచున్నది. గనుక పవిత్రపదార్థములు అనుభవించిన యెడల మనోజ్యోతిప్రకాశము పరి శుద్ధతేజోవంతముగను అపవిత్ర పదార్థానుభవమువలన అపరిశుద్ధ తేజో వంతముగను మారునని స్పష్టపడుచున్నది. మనుష్యులచే భుజించబడు ధాన్యాదులు సంపాదించునప్పుడు అనేకజీవహింసాపూర్వకముగా సంపా దించక తప్పనివగుటచేతను శ్లో. 'వృక్షాంఛిత్వా మహీంభిత్వా హత్వాతు క్రిమికీటకాన్, కర్షకః ఖలయజ్ఞేన సర్వపాపైః ప్రముచ్యతే' అనుప్రకారము వ్యవసాయదారుడు వృక్షాదులు నరకునప్పుడున్ను, భూమిని దున్నునప్పుడున్ను అనేకములగును చీమలు, కప్పలు యర్రలు మొదలయినప్రాణులు చంపబడకుండ తప్పని వగునట్టిపాప ములను ఖల యజ్ఞము అనగా ధాన్యాదులను పండించినపిమ్మట కళ్ళమును లోనికివచ్చి యాచించినవారలకు ధాన్యాదులను దానము చేయుట చేతను ఆదోషమును పోగొట్టుకొనవలెను. అట్టుల సంపాదించబడిన ధాన్యాదులను సగా తిరిగి భుజింపక, త్యాగ్యముగ చేయుటకుగాను

పాటని ఖండనీ, పేషిణీ, చుల్లి, ఉదకుంభీచ మార్జని అనుపంచసూనదోష
ములు అనగా తరుగుట, నూరుట, ప్రొయ్యిమీదనుంచి ఉడకబెట్టుట,
నీటికడవలుంచుట, ఊడిచి అలుకుట అను అయిదువిధములయిన
హత్యాదోషములను పోగొట్టుటకుగాను అన్నసంస్కారద్వారా ఆత్మ
సంస్కారార్థము, దేవయజ్ఞ పితృయజ్ఞ భూతయజ్ఞ మనుష్యయజ్ఞ
బ్రహ్మయజ్ఞములను పంచయజ్ఞములను వైశ్వదేవాదులున్నూ ప్రతి
దినమున్నూ ద్విజాతులుచేసి భ. గీ. అ. 3 శ్లో. 13 "యజ్ఞశిష్టాశినః
సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః" అను ప్రకారము అట్టి యజ్ఞ శేష
మగు పదార్థమును భుజించుటచే సర్వపాప పరిహారకమై క్రమక్రమ
ముగా పవిత్రులగుచుందురు. ప్రాణులలో సంచరించు ప్రాణవాయువు
వాటివాటి వృత్తిభేదమునననుసరించి ప్రాణాపాన వ్యానోదాన సమాన
ములను పంచప్రాణములకు తృప్తి కలుగజేయుట మూలముగా తేజ
స్కముడగుటకు వేరువేరుగా జిహ్వయందు అయిదుఆహుతులును ఆజ్య
సహితమగు హవిస్సునుంచుటయును పవిత్రస్పర్శచే "సర్వక్రతుయాజి
నామాత్మయాజి విశిష్యతే" అను ప్రకారము తాను అన్నిక్రతువులు
చేసినంతటి పవిత్రుడగుటయే గాక శృతిఛాందోగ్యము పంచము ప్రపా
ఠకము చతుర్వింశతిఖండః ద్వితీయానువాకము "అథయ ఏతదేవం
విద్వానగ్నిహోత్రం జుహోతి, తస్య సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు
సర్వేష్వాత్మసు హుతంభవతి" అను ప్రకారము సర్వలోకములం
దుండునట్టిన్ని సర్వభూతములం దుండునట్టిన్ని సమస్త ఆత్మలయందును
పవిత్రతేజోవృద్ధి యగునట్టుల హోమము [illegible]. శూద్రు
లున్ను వేదమంత్రోచ్చారణరహితముగా పంచయజ్ఞాదులు చేయవల
యును. ఇట్టి అనేకవిధములయిన యజ్ఞాదులలో ఏదైయినను చేయ
కుండ ద్విజాతులు భుజించరు గనుక అట్టి యజ్ఞశేషమగు పదార్థము
యితరులు భుజించిన్ని పవిత్రులగుదురు. గనుకనే పవిత్రులయినవారి
చేతి అన్నాదిపచనపదార్థ భక్షణచేయుటచే క్రమక్రమ పవిత్రవంతులుగ

చేయును. అట్లు పవిత్రతకొరకు పైనవివరించిన యజ్ఞాదుల [illegible] చేయక స్వేచ్ఛగా అన్నాదిపదార్థములను భుజించువారలు "భుంజతే తే త్వఘం పాపా యే పచంత్యాత్మకారణాత్" కేవల తమదేహపోషణార్థము మాత్రమే నుపయోగించునటుల పచనాదికముచేసి భుజించువారలు పాపమునే భుజించువారగుచున్నారు. అనగా అపవిత్రులయి చెడుచున్నారు. భ. గీ. అ. 4 శ్లో. 31 'నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ' అను ప్రకారము పై జెప్పబడిన యజ్ఞకర్మలలో నొకటియును జేయని వానికి ఈలోకములో నయితము సౌఖ్యము గలుగదు. అట్టివానికి పరలోకప్రాప్తి యెక్కడిది? అనగా లేదనుట. జిహ్వేంద్రియము చేననుభవించు స్వభావదుష్టములగు తమోగుణ పదార్థములను సంస్కారదుష్టములగు పంచయజ్ఞాది రహితముగను భుజించిన అపవిత్రులయి క్రమక్రమముగా చెడుదురు. సర్వసములైన బ్రహ్మజ్ఞానులయిన సన్యాసులు నగా సన్యాసోపనిషత్ శ్రుతి. 'అభిశస్తంచ, పతితం, పాషండం, దేవపూజకం, వర్జయిత్వాచరేద్భైక్షం, సర్వవర్ణేషుచాపది.' అను ప్రకారము, ప్రసిద్ధవ్యభిచారులు, పాపిష్ఠులు, పాషండులు, దేవపూజకులైన పూజారులు మొదలగువారివద్ద భిక్షగొనగూడదు. అనగా అట్లు భిక్షగొనిన అపవిత్రులగుదురు. ఆపత్కాలమందుమాత్రమే అన్నివర్ణములవారివద్ద భిక్షగొననగును. కేవల తత్వజ్ఞానులు యోగాభ్యాసకులు నగా "యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు" అనుప్రకారము కేవలసాత్వికాహారభక్షణనియమమునే చేసినయెడల పవిత్రులగుచుందురు. గనుక పైనవ్రాయబడిన అనేకవిషయములనుబట్టి విమర్శించగా జిహ్వేంద్రియముచే ననుభవించు రసాదులలో పవిత్రాపవిత్రములు భక్ష్యాభక్ష్యములు కలవని రూఢియగుచున్నది.

గంధమును గురించి.

గంధము అనగా ఘ్రాణేంద్రియముచే శ్వాసమూలముగా గ్రహింపబడగిన వాసనలుగా నున్నవి. ఘ్రాణేంద్రియముద్వారా జరుగు ప్రాణ

వాయుసంచారమును రేచకపూరక కుంభకముల చే నియమించుటయే ప్రాణాయామమనబడును. దర్శనోపనిషత్ శ్రుతి. 'రేచకం పూరకం ముక్త్వా కుంభకం నిత్యమభ్యసేత్, సర్వపాప వినిర్ముక్తః స్సమ్యజ్ఞాన మవాప్నుయాత్. మనోజవత్వ మాప్నోతి పలితాదిచ నశ్యతి, ప్రాణాయామైక నిష్ఠస్యనకించిదపి దుర్లభం, తస్మాత్సర్వప్రయత్నేన ప్రాణాయామాన్ సమభ్యసేత్. అను ప్రకారము ప్రాణాయామమును నిత్యము అభ్యసించువానికి సమస్తపాపములు పోగొట్టబడి శ్రేష్ఠమయినజ్ఞానము కలుగుటయేగాక దుర్లభమయిన కార్యమెద్దియు లేకుండును.

చందనము, కర్పూరము, కస్తూరి, మల్లె, గులాబి మొదలగు పుష్పవాసనలు ఆరోగ్యములుగను సువాసనలుగను పవిత్రవంతములుగను వుండును. వుల్లిపాయ, గంధకము మొదలగువాటి వాసనలు కేవల దుర్గంధములగు మలమూత్రాదిదుర్వాసనలు, అనారోగ్యకరములుగను, అపవిత్రములుగను వుండును. అపవిత్రుల ఉచ్ఛ్వాస నిశ్వాసవాయువులు అపవిత్రములుగానుండును. క్లోరోఫారం మొదలగు కొన్నివస్తువులు మూర్ఛనిన నిశ్చేష్టితులగుటయు ఒకానొకప్పుడు ప్రాణాపాయముకూడ సంభవించుటయు గలదు. గనుక ఆఘ్రాణములలో పవిత్రాపవిత్రములు, ఆఘ్రాణములు, అనాఘ్రాణములు కలవు.

పంచేంద్రియ విషయంబులైన, శబ్ద, స్పర్శ, రూప, రసగంధంబులలో మంచిచెడ్డలు, పవిత్రాపవిత్రములు కలవని నిరూపించబడెను. సనాతనధర్మశాస్త్రము లన్నియు దేహము పవిత్రవంతముగా చిరకాలము నిల్చుటకుగాను ఇంద్రియములను నియమించుటనే బోధించును. ఉ. గీ. శ్లో. 'ఇంద్రియాణాం నిరోధేన దేహేపశ్యంతి మానవాః, దేహేనష్టే కుతోబుద్ధి బుద్ధినాశే కుతోజ్ఞతా.' ఇంద్రియములను నియమించుటచేతనే ఈదేహమును ఆరోగ్యవంతమైనదానినిగా చూచుచున్నవారు. దేహము చెడిపోయినయెడల బుద్ధియెక్కడిది? బుద్ధినశించినయెడల తెలుసుకొనుటదేముండును?

కర్మేంద్రియములగు వాక్కు, పాణి, పాద, పాయు, ఉపస్థ, లచే చేయబడు పనులనుగురించి.

వాక్కు అనగా నోటవచించు శబ్దములు సుస్వరముగాను, మృదువుగాను, భగవద్విషయములుగాను నిజమును తెలుపునవిగను ఉచ్చరించునవి మంచివిన్ని పవిత్రములున్నూ అగును. అపస్వరములుగను కఠినాక్షరములుగను లోకనిందాపరములుగను యితరులను కపటముతో మోసగించునవిగను, అనృతములుగను విషయలోలతను బోధించునవిగను ఉచ్చరించబడు శబ్దములు చెడ్డవిన్ని అపవిత్రములున్ను అగును.

పాణి అనగా చేతితో చేయుపనులు అనేకములుగానున్నవి. వాటిలో ప్రధానము స్పర్శగానున్నది. పవిత్రముగా యెన్నబడిన శిలా వృక్ష జంతుమనుష్యాదులను తాకుట పూజించుట మొదలగునవి పవిత్రములు, సద్గ్రంథములు వ్రాయుట, చిత్తరువులు వ్రాయుట, అనేక చిత్రవిచిత్రములైన గృహములు వాపీకూప తటాకాదులు నిర్మించుట, ఈశ్వరపూజ దానధర్మములుచేయుట,మంచివి పవిత్రకార్యములు. అపాత్రగ్రంథములు వ్రాయుట, వాపీకూపతటాకాదులు పాడుజేయుట, కత్తులు, కర్రలు మొదలయినవాటి సహాయముతో యితరులకు అనేక విధములయిన హింసలు కలుగజేయుట, పవిత్రతేజస్సుకు భంగము కలుగులాగున అమేధ్యమును అమేధ్యభక్షణ చేయునట్టి శునక, శూకర గార్దభాదులున్నూ అనాదినుంచి అపవిత్రులుగానున్న చండాలాదులను తాకుట మొదలగు చెడ్డవిన్ని అపవిత్రములున్నూ అయియున్నవి.

పాదములతో సంచరించుటలో పుణ్యక్షేత్రములు, దేవతలు, పెద్దలు ధర్మపరిపాలన చేయురాజును దర్శించుటకు వెళ్ళుటమంచివి. పవిత్రములు, జారత్వ చోరత్వములకు జేయుసంచారము యితరదుర్మార్గకార్యములకు సంచారము అపవిత్రస్థల సంచారము గోబ్రాహ్మణహానికొరకు సంచారమున్నూ చెడ్డవిన్ని అపవిత్రములు.

పాయురింద్రియము మలవిసర్జనాత్మకమైనది. గ్రామబహిః ప్రదేశములయందును, యితరులకు చెరుపులేని దూరప్రదేశములందును, రహస్య స్థలములయందును, మలవిసర్జన చేయుట మంచిది. దేవాలయములు, నదీతీర సమీపములందును, మార్గములందును, యితర పవిత్రస్థలముల యందును మలవిసర్జనచేయుట చెడ్డయున్నూ అపవిత్ర కార్యమున్నూ అగును.

ఉపస్థమనగా స్త్రీపురుషజన నాధారమయిన గుహ్యేంద్రియము. ఆరోగ్యమయిన సజాతీయమైన సత్సంతానము బడయుటకు తగిన శాస్త్రీయమయిన విధానముగా వివాహబంధముతో నున్నవారలు సంగమించుటయు ప్రశ్నోపని షత్ శ్రుతి, ఏతే ప్రస్కందంతియే దివారత్యా సంయుజ్యంతే, బ్రహ్మచర్యమేవ తత్యద్రాత్రౌ రత్యాసంయుజ్యంతే అను ప్ర. పగలు స్త్రీసంభోగము చెయ్యక రాత్రులయందు మాత్రమే చేయుట పవిత్రవంతముగ నున్నది. సత్సంతానము బడయుటకు మాత్రమే ఈ మొదలయిన నియమములు శాస్త్రములయందు నిర్ణయించబడియున్నవను జ్ఞానము లేశములేక పశువులకంటెను అక్రమముగా నియమాతిక్రమణముగా సంగమించుట అపవిత్రము. అందువలన హిరణ్యాక్ష హిరణ్యకశిపులవలెను రావణ కుంభకర్ణాదులవలెను లోకకంటకులైన దుర్మార్గసంతానము కలుగును. ఇందునుగురించి ముందువిపులముగా వివరించబడును.

ఇంతవరకు విమర్శించిన సంగతులవలన సమస్తజీవులు సర్వేంద్రియములద్వారా అనుభవించు పంచభూతములలోను వాటివల్లనే యుత్పత్తియైన ఓషధులలోను పంచతన్మాత్రలగు శబ్ద, స్పర్శ, రూప, రసగంధంబులలోను వాక్కు, పాణి, పాద, పాయూపస్థలగు కర్మేంద్రియముల వృత్తులలోను మంచి చెడ్డలు, లేక పవిత్రాపవిత్రములు కలవని నిరూపించబడెను. యిందుల ప్రయోజనమేమనగా పవిత్రపదార్థానుభవమువలన పవిత్రవంతులుగను అపవిత్రపదార్థాను భవమువలన

అపవిత్రులుగనునుందురనియు పవిత్రపదార్థములకు అపవిత్రపదార్థ స్పర్శాదులచే నెట్టిఅపవిత్రతగనుండునో అట్లే పవిత్రపదార్థానుభవముగల బ్రాహ్మణాదులకు అపవిత్రపదార్థానుభవముగల ఛండాలాదులస్పర్శము వలన అపవిత్రతకలుగుననిగ్రహించతగియుంటును. పై నవివరించినప్రకారం ఇంద్రియవృత్తుల ద్వారా యెంతవరకు పవిత్రపదార్థానుభవము చెయ్యగలిగిన నంతవరకు పవిత్రుడగును. "వశేహియస్యేంద్రియాణి తస్యప్రజ్ఞా ప్రతిష్ఠితా" అను గీతావచనము ననుసరించి యెవనికి యింద్రియములు స్వాధీనములై యుండునో వానియొక్క ప్రజ్ఞయే స్థిరగౌరవనీయముగానుండును. ఈ ప్రపంచములోనుండు సర్వవస్తువిభాగమును ఉత్తము, మధ్యమ, అధమ నిర్ణయరూపమయిన భ. గీ. 14 అ 5 శ్లో॥ సత్వం రజస్తమ ఇతిగుణాః ప్రకృతిసంభవాః అనియు 18 అ 40 శ్లో॥ నతదస్తి పృథివ్యాం వాదివిదేవేషువాపునః, సత్వం ప్రకృతి జైర్ముక్తం యదేభిస్యాత్రిభిర్గుణైః, అను ప్రకారము సత్వగుణము, రజోగుణము, తమోగుణము అనియు సమస్త పదార్థములు విభజింపబడి యున్నవి. మరియు యిట్టివిభాగమునకు లోబడనివస్తువు ఈభూమియందుగాని స్వర్గమునందుగాని దేవతలయందుగాని లేదు. ఆ విభాగము పాఠకుల సౌకర్యార్థము 1 వ తరగతి, 2 వ తరగతి, 3 వ తరగతి అని గ్రహించవచ్చును. యిదివరలో పంచభూతాదులు మొదలగువాటి విమర్శలో యోగ్యములనియు, పరిశుద్ధములనియు మంచివియనియు పవిత్రములనియు వాడబడినవన్నియు ఒకటవతరగతికి చేరిన ఉత్తమమయిన సాత్వికపదార్థములనియున్నూ, అయోగ్యములనియు, అపరిశుద్ధములనియు, చెడ్డవియనియు అపవిత్రములయినవనియు వాడబడినవన్నియును 2, 3 తరగతులకు చేరిన మధ్యమ అధమమయిన రాజసతామస, పదార్థములనియున్ను గ్రహించవలయును. ఈదేహికి సాత్విక పదార్థానుభవములో భ. గీ. 14 అ 6 శ్లో. తత్రసత్వం నిర్మలత్వాత్ ప్రకాశకమనామయం, సుఖ సంగేన బధ్నాతి జ్ఞానసంగేన

చానఘు. సత్వగుణము స్వచ్ఛమైనదియు నిర్మలముగా ప్రకాశించునదియు ఉపద్రవరహితము అయియున్నది. సత్వగుణము జీవుని సుఖముతోనున్నూ జ్ఞానముతోనున్నూ జేర్చుచున్నది. గనుక స్వాతికపదార్థానుభవమువలన పవిత్రులగుచుందురు. ఈదేహమునకు పవిత్రాపవిత్రములతో ప్రయోజనమేమి? ఆత్మఅంతయు సమానమేనని తలంచకూడదు. శ్రు. ఉపాధినానాత్వాత్; ఆత్మనానాత్వం అను ప్రకారం వివిధభూషణరూపముగానున్న బంగారము అని సామాన్యముగా వాడబడుచున్నను వాటివాటివన్నెనుబట్టి పరీక్షించి కొన్నికొన్ని పుటములువేసిననే తిరిగి మేలిమి బంగారములో చేర్చదగును. అట్లే భ గీ. 5 అ-15 శ్లో. అజ్ఞానేనావృతంజ్ఞానం తేనముహ్యంతిజంతవః 16. జ్ఞానేనతుతదజ్ఞానం యేషాంనాశితమాత్మనః, తేషామాదిత్య వజ్జ్ఞానం ప్రకాశయతి తత్పరం. ఈ యాత్మననురించియున్న జ్ఞానము, అజ్ఞానములేక అవిద్య, మాయయనుదానిచే నావరించబడి అవివేకులయిన సంసారులను మోహింపజేయుచున్నది. అట్టిఆత్మ వినాశకరమైన అజ్ఞానమును జ్ఞానముచేతను నశింపజేసినపిమ్మటనే సూర్యప్రకాశమువలె ఆత్మ ప్రకాశింపజేయును. అవిద్యాసహితుడైన ఆత్మయే జీవుడనబడును. అవిద్యానివృత్తియొక్క న్యూనాధిక తారతమ్యవ్యవస్థను బట్టియే అధమ, మధ్యమ, ఉత్తమ జన్మలు కలుగుచుండును. అవిద్యానివృత్తికొరకు సర్వేంద్రియములద్వారా సాత్వికపదార్థానుభవముచే ఈస్థూలదేహమును సదాపవిత్రముచేయుచుండిన సూక్ష్మదేహము పవిత్రమగును. సూక్ష్మదేహము పవిత్రమయిన కారణదేహము పవిత్రమగును. శృతి. హృదంతర్జ్యోతిపురుషః అనుప్రకారం హృదయాంతర్గతుడగుమనోజ్యోతిస్వరూపుడైన జీవుడు యెంతటి సాత్విక తేజోశక్తిని సంపాదించగలిగిన అంతటి జ్ఞానాధిక్యముగల సాత్వికజన్మలుపొందును. భిక్షాధికారి మొదలు లక్షాధికారియు ప్రభువువరకున్నూ న్యూనాధిక తారతమ్యాదర్జాయున్నూ సౌఖ్యమున్ను అనుభవించుటకు "ధనమూల మిదం

జగత్" అనునట్లు ఈ ప్రపంచములో ధనమే ప్రధానముగానున్నది. అట్టిధనమును న్యాయార్జితముగా సంపాదించుటలో ఈదమ్మిడియేకదా, ఈకానియేగదాయని నిరసించక సంపాదించి వృద్ధిచెయ్యవలెను. ఆవృద్ధి చేసిన ధనములోనుంచి అత్యవసరమైన ఖర్చునేతప్ప యితర దుర్వ్యాపారములకు లేశము ఖర్చుపెట్టకనున్నా ఆఖర్చుపెట్టునప్పుడున్నా ఈదమ్మిడియేగదా, ఈకానియేగదాయని నిరసించక జాగ్రత్తగా నిల్వ చేసినవే ద్రవ్యవృద్ధిని అందువల్ల సౌఖ్యమున్నూ పొందును. అదేవిధముగా తాను ఉన్న జన్మకంటె ఉత్తమమయిన జన్మగాని స్వర్గాదిభోగములుగాని యింద్రాదిదేవతాజన్మలుగాని తుదకు మోక్షముగాని పొందగోరువారందరు సాధ్యమయినంతవరకు శక్తిలోపము లేకుండా ఈదేహమును సదా పవిత్రము చేయుచుండుటకు ముఖ్యసాధనమైన ప్రాణశక్తిని విద్యుత్తున్ను, పవిత్రశక్తిని లేక పుణ్యమును అను పర్యాయ పదములచే వాడదగిన సాత్విక తేజోశక్తిని సర్వేంద్రియముల ద్వారా శ్రుతిస్మృత్యాది ధర్మశాస్త్రవిధిననుసరించి సంపాదించుచుండవలెను. అట్లు పుణ్యముసంపాదించుటలో స్వల్పాంశమునగా వదలక పాపలేశము దొర్లనీయక పుణ్యము వృద్ధిచేసుకొనుచుండవలెను. పాపలేశమువల్ల కొంతపుణ్యము తగ్గిపోవుచుండును. ఈ దేవతాదర్శనమువలన వచ్చునది స్వల్పపుణ్యమే గదాయనియు చండాలులను ఒకసారిస్పృశించిన వచ్చునది స్వల్పపాపమేగదాయనియు నిరసించక జాగ్రత్తగా మరణ పర్యంతము పుణ్యమునులేక సాత్విక తేజోశక్తిని వృద్ధిచేసుకొనుచుండవలెను.

ఈ ప్రపంచములో ధనము సంపాదించుటకు హింసా, చోర, వ్యభిచారాదులచే సంపాదించు ద్రవ్యజీవనులు మొట్టినిందనీయులుగ నుండురో అట్లే పరలోకసాధనకు ఈశ్వరాజ్ఞలగు శ్రుతిస్మృత్యాదుల లోని విధివిధానములకు వ్యతిరేకముగా మొట్టి సాత్వికశక్తినిలేక పుణ్యమును సంపాదించువారైనను నిందనీయులే యగుదురు.

మరణానంతరము - ఉ॥ గీ॥ 1అ 49శ్లో॥ ధర్మాధర్మౌమన శ్చైవ పంచభూతానియానితు ఇంద్రియాణిచపంచైవయాశ్చాన్యాపంచదేవతాః॥ జీవేనసహాగచ్ఛంతి యావత్తత్వం నవిందతి, మనసా సర్వథాతావన్నిత్య మేవాభిమానినః॥అనుప్రకారం ధర్మాధర్మములుమనస్సు మొ॥ యున్నూ జీవోపాధియగు లింగశరీరముతో పోవుచుండును. సనాతన ధర్మ శాస్త్ర నిర్ణయమునుబట్టి పూర్వజన్మయు, పరజన్మయు కలవనియు పూర్వజన్మలలో చేసికొనిన పుణ్యపాపకర్మల యొక్క న్యూనాధిక తారతమ్య వ్యవస్థలన దగిన శిలా, తరు, క్రిమి, కీటక, జంతు మనుష్యా దులలో జన్మలు కలుగుచుండుననియు తెలియవలెను. మనుష్యులలో బిచ్చగాడు, కుంటియు, గ్రుడ్డియు, వికలాంగులు మొదలైన హీనజన్మలు కోరుకొనకుండ యెట్లు సంభవించుచున్నవో అట్లె చండాలులుగా బుట్టుటయు పూర్వజన్మ కర్మాను గుణ్యమైన పాపాధిక్యము చేతనే సంభవమైనవేనని గ్రహించక పోవుట అనాలోచనయే మైయున్నది. వీరు చండాలురుగారు, వీరువైశ్యులుగారు, వీరు బ్రాహ్మణులుగారు అని వూహాపోహాలచే నల్లబడిన కుతర్కవాదముల కంటె అనాదినుంచి పారంపర్య క్రమాగతముగా అనుభవములో నుండిన్ని లోక ప్రతీతి యున్నూ ప్రత్యక్షనిదర్శనముగా నున్నవి. అస్పృశ్య జాతులు, చండాలురని, అంత్యజులని, పుల్కసులని, మాతంగ, దివాకీర్తి, జనంగమః శ్వపచులని శృతిస్మృతి నామలింగాను శాసనాది నిఘంటులలోను వాడబడి వారివారి నడవడికి దగిన అర్థమిచ్చుచుండుటను బట్టియు నిదర్శనములుగా నున్నవి. పుల్కసుడనగా పెద్దలను స్పర్శచే చెరచువాడనియు, దివాకీర్తిఅనగా పగలు స్మరించ తగనివాడనియు జనంగమః అనగా జనులచే దొలగి పోవువాడనియు మాతంగ అనగా గ్రామమధ్యమును బొందనివాడనియు యీమొదలైన యుత్పత్తి అర్థములచే స్థితిగతులను తెల్పునవిగ నున్నవి. వాటిననుసరించి ఆంధ్రదేశములో చెప్పరాని వాండ్లనియు, ముట్టరానివాండ్లనియు, పంచమ్ములనియు మాలలనియు,

మాదిగలనియు, యింకను వారు వారు చేయు పనులను బట్టి వివిధ నామములతో వాడబడుచును వారలచే చెప్పుకొనబడుచును వున్నారు. వారల మెప్పుగోరువారు కొందరు తమగౌరవాతిశయమును తెల్పుటకు గాను యివీవరలో ఆదిమాంధ్రులని వాడజొచ్చిరి. వారలందరి కంటెను అధిక గౌరవ సూచనార్థము చండాలు రందరిని శ్రీగాంధిగారు హరిజనులని పిలువజొచ్చిరి. అంతటినుండి వ్యాసము లలో పండితులు సగాహరిజనులని విధిలేక వాడజొచ్చిరి. శ్రీ గాంధిగారు హరిజనులని అందరికి సమానముగా నామకరణము చేయు టయేగాని వారలలో వారలకుండుఅస్పృశ్యతను తొలగించ జాలకపోగా యితరచాతుర్ వర్ణ్యులను మాత్రమువారిని తాకుడని నిర్బాధ ప్రచా రము చేయుచు అట్లు చెయ్యనివారిని శిక్షించుటకుగాను ప్రభుత్వశాసన ములు చేయించుటకు కూడ భగీరథ ప్రయత్నములు చేయుచున్న వారు. యిదియెట్టి అహింసా తత్వమో వూహించ వీలులేదు. శ్రీగాంధి గారు వాడిన హరిజనశబ్దములో హరియనగా విష్ణువు అనిఅర్థమును వాడి నట్టు తలంచిననుఆవిష్ణువుసృష్టి చేయునిమిత్తం బ్రహ్మనుసృజించగా చరా చర ప్రపంచము బ్రహ్మచే సృష్టింపబడెను. గానిచండాలురను మాత్ర మే సృష్టించియుండలేదు- అట్లయినను వారలను బ్రహ్మజనమనవలశి యుండును- వారలేగాక అందరును బ్రహ్మజనమే అగుదురు- హరిజన మనగా హరిభక్తులను అర్థమునందు వాడిరనుటకున్నూ వీలులేదు. ఏమ నగా హరిభక్తులు అనుశబ్దము కేవల హరిభక్తి కలవారియందే వాడ బడవలెను గాని అట్లు హరిభక్తిలేని ప్రహ్లాదుని తండ్రియగు హిరణ్య కశిపుడు మొదలైన వారలయందువాడకూడదు-చండాలురుఅందరు హరి భక్తులనుట సాహసకృత్యము. హరిభక్తులు అన్ని జాతులలోను ఉండ వచ్చును. వారలలో శివకంఠమాలలు, మాదిగలు మొదలయినవారు కేవల శివభక్తులుగానున్నారు- ఒకవేళ హరియనగ కోతికిన్ని అర్థముం డుటచేతను పాశ్చాత్య సిద్ధాంతులలో కొందరచే కోతులచే మనుష్యు

యుత్పత్తియైగియను అపసిద్ధాంతముండుటచేతను లేక రాములవారికి రావణ వధార్థము సుగ్రీవాది వానరులు సహాయపడి యుండుటచేతను కోతులను అర్థముక్రింద వాడి నటూహించుటకును వీలు లేదు- యేమనగా వారలు కోతులవలె వర్ణవావృ లులేకుండ సంచరించువారును స్పర్శ దోషము పాటించని వారు నుగారు. వారలలో వారలు మాలలు మాదిగెలు మొదలైన అంతశ్శాఖలలో స్పర్శదోషము తప్పక పాటింపు చున్నారు. ఆకోతులలోకూడ నల్లనివి- పచ్చనివి, తోక లేనివి, కొండ ముచ్చులు, మొదలైనఅన్యోన్య భేదములుకలిగియున్నవి. యికనురాముల వారికిసహాయము చేసినసుగ్రీవాది వానరులు దైవాంశా సంభూతులును కామరూప, కామ గమనము గలవారును అద్భుతశక్తిమంతులును, అయ్యి ఉన్నారు. గనుక వారలతో పోల్చుటకు జాత్యాపిలు లేదు. హరియనగ జాతిగా సామ్యములేని కప్ప మొదలయిన వాటిఅర్థమునందు వాడి తనుటకు వీలులేదు. ఒకవేళ శాక్తేయులు, మొదలయిన వామాచార్యు లు కొందరు ఉల్లిగడ్డకు వ్యాసులనియు, తెల్లగడ్డకు శుకదేవులనియు, మద్యపానము చేయువారిని దీక్షితులనియు, వేశ్యాది వ్యభిచరించి భ్రష్టు లగు స్త్రీలను, కాసీవాసిని, ప్రయాగవాసిని, అనియు మద్యమునకు సుజ్ఞానరసమనియు మాంసమునకు మోక్షద్రవ్యమనియు, మొదలయిన పవిత్రనామములతో గూఢముగా వ్యవహరించునట్లుగా చండాలుర యందు హరిశబ్దమువాడియుండ వచ్చుననుటకున్నూ వీలులేదు. యేమ నగా చండాలులను హరిజనులని బహిరంగముగా వాడుటచేతను నామ మునందు పవిత్రముండిన పదార్థమందుకూడ పవిత్రముండునా? పతితీర కాయ్య ములైన అంతనెయ్యి యుండునా? యిట్లు యేఅర్థమునందు హరి జనశబ్దము వాడినది నిర్ణయించ సాధ్యముగానిదిన్ని ఆచండాలురలో కూడ బహుమంది యిట్టి వ్యాస్యపద వాచ్యులమైతిమని యిప్పటికిని తెలిసికొని యుండనట్టిన్ని హరిజన శబ్దముకంటె పారంపర్య క్రమాగత ముగా చిరకాలమునుంచిన్ని శ్రుతిస్మృత్యాదులయందు ప్రత్యేకనిర్ణ

నేను అనుభవమున్ను గల యిదివరలో ఉదహరించిన అనేక పర్యాయ పదములుచే వాడబడు చండాలురు వీరేయని నిర్ణయించతగియున్నది. ఇట్లుయినను చండాలురు వీరుగారనునప్పుడు హరిజనులు మాత్రమెట్లు గుదురు? సోదరభావము అనుశబ్దమువలెనే హరిజనశబ్దమును ఐకమత్య సాధనకు వాడినామనుటకున్ను వీలులేదు. ఏమనగా? సోదరులలో అందరికి ఐకమత్యముండినగదా సోదరభావము అనివాడుటచే ప్రయోజనముండును? రావణకుంభకర్ణ విభీషణాదులలో విభీషణుడు రాముల వారితో కలసి రావణాదులవధకు తోడ్పడిన సోదరభావమా? సోదరులయిన సుందోపసుందులు తిలోత్తమయను అప్సరస్త్రీ మోహముచే అన్యోన్య కలహముచేసి మరణించిన సోదరభావమా? తీరనివైరము గల సోదరీలగు దితి, అదితిపుత్రులగు దేవరాక్షసుల సోదరభావమా? రాజ్యభాగముకొరకు ఘోరయుద్ధము చేసిన సోదర సంతానమగు పాండవదుర్యోధనాదుల సోదరభావమా? భాగలబ్ధికై స్వల్పద్రవ్యమునకైనను అన్యోన్య హత్యలకు సగా సిద్ధపడు యిప్పటివారిలోని సోదరభావమా? దేనిని ఆధారము చేసుకొని సోదరభావమని వాడుదురో యిదియు అర్థై అయివుండును.

సోదరభావము అని ఐకమత్యసాధన కొరకు వాడుటకంటె మిత్రభావమని వాడుట యోగ్యముగ నుండును. ఏది యెట్లున్నను అన్ని శరీరములలోనిది రక్తమేగదా? యని వాదించుచూ రక్తభేదము లేదనుట సరికాదు. రంగు వకటి అయినప్పటికి రక్తములో గుణభేదము కలదు. ఏమనగా? కేవల సుగంధయుక్తములయిన ఓషధులను మూలికలె భక్షించునట్టియు శ్రీకృష్ణాది అవతార పురుషులున్నూ యితర రాజులున్నూ ధరించ యోగ్యమయినట్టిన్ని బంగారము కంటెను హెచ్చింపు విలువగలిగినట్టిన్ని కస్తూరి యుత్పత్తిజేయు కస్తూరి మృగముది రక్తమున్నూ సదా అమేధ్యాదులనే భక్షించు పందియొక్క మద రక్తమున్నూ భేదముగలదు. మరియు అడవులుకొండలు మొదలైన చోటి

యందే సంచరించుచు సమస్త ఓషధులు మాత్రమే భక్షించునట్టిన్ని యజ్ఞాదుల యందుపయోగించుటకు తగినట్టిన్నీ మేకయొక్క రక్తము కున్నూ సదా అపరిశుద్ధ పదార్థ భక్షణచేయు కుక్కయొక్క రక్తము కున్నూ భేదముగలదు. అదేవిధముగా యివిపరలో చెప్పిన వేదప్రమాణము శ్రుతి "పురుషోన్నరసమయః" ననుసరించి జననాది మరణపర్యంతము రజోతమోగుణపదార్థములను సాధ్యమయినంతవరకు త్యజించి సర్వేంద్రియముల ద్వారా సాత్విక పదార్థానుభవమునే అధికముగా పారంపర్య అనుభవించునట్టి సమానజాతీయులైన సాత్విక బీజక్షేత్రోద్భవులయిన స్త్రీ పురుషుల శుక్ల శోణితములవలన జన్మించినట్టిన్ని తమ తల్లిదండ్రుల ఫోటోలు అనునట్లుగా ప్రత్యక్షనిదర్శనముగా నున్న స్వరూప గుణాదులలో కొన్నియైనను కలిగియుండిన్ని తిరిగి జననాది మరణ పర్యంతము జీవితకాలములో సర్వేంద్రియములద్వారా సాత్విక పదార్థానుభవమునె అధికముగా చేయునట్టిన్ని బ్రాహ్మణ శరీర రక్తము కున్నూ మరియు జననాదిమరణపర్యంతము సాధ్యమయినంతవరకు సాత్విక పదార్థములను త్యజించి సర్వేంద్రియముల ద్వారా రాజస, తామస, పదార్థములనే అధికముగా పారంపర్యము అనుభవించునట్టి సమాన జాతీయులయిన రాజస, తామస బీజక్షేత్రోద్భవులైన స్త్రీ పురుష శుక్ల శోణితములవల్ల జన్మించినట్టిన్నీ తమ తల్లిదండ్రుల ఫోటోలు అనునట్లుగా ప్రత్యక్ష నిదర్శనములుగానున్న స్వరూప గుణాదులలో కొన్నియైనను కలిగియుండిన్ని తిరిగి జీవిత కాలములో సర్వేంద్రియముల ద్వారా రాజస, తామస, పదార్థానుభవములనె అధికముగా జేయునట్టి క్షత్రియ, వైశ్య, శూద్ర, చండాలాదుల శరీర రక్తముకున్నూ గుణభేద తారతమ్యము లేదని వస్తు గుణానుభవమునైనను గ్రహించ గలవా రెవ్వరును పలుకజాలరు. గనుక బ్రాహ్మణుల రక్తముకున్నూ తదితరులైన చండాలాదుల రక్తముకున్నూ వంశ పారంపర్యము అనుభవించు పదార్థములనుబట్టి పవిత్రాపవిత్రములగు రక్తభేదముగలదు. పవిత్ర

శుక్లశోణితములకు జన్మించినవారలు పవిత్రులుగను, అపవిత్ర శుక్ల శోణితములకు జన్మించినవారలు అపవిత్రులుగను వుందురని వేరే చెప్పవలయునా? మరియు అంత్యకాలమునకు అనగా మరణసమయమునకు నిలిచియుండు దేహముయొక్క స్థితి ననుసరించి బ్రహ్మపురాణె- శ్లో॥ తతశ్చ యాతనాదేహం క్లేశైశ్చ ప్రతిపద్యతే। తత్కర్మజం యాతనార్థమమాతా పితృసంభవం। తత్ ప్రమాణవయోవస్థా సంస్థానైః ప్రాక్తనం యథా అను ప్రకారము పూర్వము వుండు రూపము, వయస్సు అవస్థలను కలిగియున్నట్టిన్ని తల్లిదండ్రులకు జన్మించనట్టిన్ని పుణ్యపాపకర్మలు అనుభవించుటకు యాతన శరీరము కలుగజేయబడును. అట్టి యాతనాశరీరముతో "యామ్యలోకం ప్రపన్నస్య పురుషస్యతథాయమః, యోనీంశ్చనరకాంశ్చైవ నిరూపయతికర్మణేతి॥ అను ప్రకారము యమలోకము జేర్పబడి తాను జేసిన కర్మకుదగిన యెట్టి యోనియందు జన్మించవలసినదియు అనుభవించవలసిన నరకములనున్నూ యమునిచే నిరూపించబడిన నరకానుభవము కాగానే తిరిగి జన్మించును. "తత్రతం బుద్ధి సంయోగం లభతే పూర్వదైహికం" అను గీతావచన ప్రకారము తిరిగి పూర్వదేహ సంబంధమయిన బుద్ధి మొదలైన వాటినే కలిగియుండును. యిట్లు "అనేక జన్మ సంసిద్ధస్తతో యాతిపరాంగతిం॥" అనుప్రకారం అనేకజన్మలయందు జేయబడిన పాపపరిహార పూర్వకమయిన కర్మలచే పవిత్రులై తుదకు మోక్షము నొందుదురు గనుక యేవిధముగా జూచినను ఈదేహమును సర్వకాల సర్వావస్థలయందును సర్వేంద్రియములచేతను పవిత్రము చేయుచుండిననే హృదయాకాశమునందుండు మనోజ్యోతి ప్రకాశము సాత్వికమగు స్వచ్ఛమయిన తెలుపుగా ప్రకాశించును. అందునుబట్టి పవిత్రతేజస్సు వృద్ధియగును. ఈదేహము ఒకలాంతరను పోల్చదగియుండును. వాటిలో తెల్లఅద్దముగల లాంతరు, యెర్రఅద్దముగల లాంతరు, పచ్చఅద్దముగల లాంతరు నల్లఅద్దముగల లాంతరు మొదట లాంతర్లు చేయువాడి యేర్పాటువలెనే బ్రహ్మ, క్షత్రియ, వైశ్య,

శూద్రులను వారివారి పూర్వజన్మ గుణకర్మలనుబట్టి ఈశ్వరునిచే సృష్టించబడెను. ఆయాకారంగులుగల లాంతరులలోని దీపములు ఆయాకారంగులవలె ప్రకాశించును. అట్లే హృదయాకాశములోని ఆత్మజ్యోతిరంగులున్నా నాలుగు విధములుగా ప్రకాశించును. వాటిని లోపలను, వెలుపలను, పొగ, దుమ్ము, మసి, కాకుండ పరిశుద్ధము చేసినచే ప్రకాశము స్వచ్ఛముగా నుండునట్లే బ్రాహ్మణాది శరీరముల కున్నా లోపలను వెలుపలను దుష్ట స్పర్శాదులు లేకుండ చేసినచే మనోజ్యోతి ప్రకాశము స్వచ్ఛముగనుండును. మరియు ఆయాలాంతరు లలో పోయు పెట్రోలు, కిరసనాయిలు, యెర్రకిరసనాయిలు మొదలయినవాటివలన దీపం రంగులు మారునట్లుల సాత్విక, రాజస, తామస పదార్థానుభవమువలన మనోజ్యోతిరంగులు మారుచుండును. ఆయా లాంతరులను సీమసున్నము మొదలైనవాటిచే యెంత పరిశుభ్రము చేసినను ఆయారంగులలో అనగా తెల్పు, యెఱుపు, పచ్చ, నల్పురంగులలో మిక్కిలి అధికప్రకాశముగలవియగును. అట్లే బ్రాహ్మణాది శరీరము లను పవిత్రములుగ జేసినయెడల ఆయాజాతులలోని వారలకంటె శ్రేష్ఠు లుగా నెన్నబడుదురు. యెఱుపు, పచ్చ, నలుపు రంగుల అద్దములను యెంత పరిశుద్ధము చేసినను తెలుపురంగుగా మార్చలేనో అట్లే క్షత్రియ వైశ్య శూద్రాదులు ఈ జన్మయందే సాత్వికతేజో శక్తిగలవారలు. అనగా బ్రాహ్మణులుగా గాజాలరు. కల్లు, సారాయి, నూనె మొదలైన పోశిన మట్టికుండను యెంత పరిశుద్ధము చేసినను పూర్వపువాసనలు వదలనట్లిరీతిని ప్రస్తుతము చండాలాదులను స్నానాదులచే పైకి యెంత పరిశుద్ధము చేసినను వంశపారంపర్యము బీజరూపముగ వచ్చు దుష్ట తేజస్సు ఈ జన్మయందే వదలను. బ్రాహ్మణాది చాతుర్వర్ణములను గురించి యాజ్ఞవల్క్యమహర్షి శ్లో॥ బ్రాహ్మణా క్షత్రియా వైశ్యాః శూద్రాశ్చద్విజ సత్తమ। యేచాన్యేభూత సంఘానాం వర్ణాస్తాం చాపినిర్మమె॥ బ్రాహ్మణానాం సితోవర్ణ క్షత్రియాణాం చలోహితః।

వైశ్యానాం పీతకో వర్ణః శూద్రాణాం మసిత స్తథా॥ మనుష్యులలో నేగాక సకల స్థమయిన పంచభూత సృష్టిలోనున్న యావత్తు వస్తు జాలములో నున్నూ నాలుగు వర్ణములు అనగా రంగులు గలవనియు వాటిలో ధవళ లేక తెలుపు రంగుగలవి బ్రాహ్మణములనియు యెరుపువర్ణము గలవి క్షత్రియములనియు పీత లేక పచ్చరంగుగలవి వైశ్యములనియు నలుపు లేక అసితవర్ణము లేక మూడురంగులు కలసిన మిశ్రమము అనగా నలుపువర్ణముగలవి శూద్రములనియు చెప్పెను. అందువల్ల ఈ సృష్టికి ప్రధానములగు సూర్యాది గ్రహములలోను, నవరత్నముల లోను, రుద్రాక్షలు స్ఫటికములలోను, వృక్షజాతు మనుష్యాదులలోను నాలుగు వర్ణములు లేక నాలుగు రంగుల తేజస్సుగల జాతులు కలవు అని తేలుచున్నది.

తైత్తిరీయము శృతి॥ అజామే కాంలోహితశ్శుక్ల కృష్ణాంబహ్వీః ప్రజాంజనయంతీగుమ్ సరూపాం॥ అను ప్రకారము సహజార్థమయిన యెరుపు, తెలుపు, నలుపు రంగులుగా పోల్చదగిన రజ, సత్వ, తామస గుణాత్మకములగు మాయ తన స్వరూపసమానమయిన యెరుపు, తెలుపు, నలుపు ఆత్మజ్యోతి తేజోరూపములు గల అనేకమంది ప్రజలను పుట్టించు చున్నది. అనగా యెఱుపు తెలుపు నలుపు, మిశ్రమను అనుమనో జ్యోతిప్రకాశముగల క్షత్రియ బ్రాహ్మణ శూద్ర వైశ్యులనుపుట్టించు చున్నదని తేలుచున్నది.

భ. గీ. 4 అ 13 శ్లో॥ చాతుర్ వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశః॥ అను ప్రకారం పూర్వజన్మసంబంధమయిన సాత్వికగుణకర్మలు, రాజస, గుణకర్మలు తామస గుణకర్మలు, మిశ్రమ గుణకర్మలు వీటి భాగములనుబట్టి నాలుగు రంగుల తేజస్సు గలవారలను అనగా బ్రాహ్మణాది నాలుగు జాతులను సృష్టించినానని చెప్పిన దానిని బట్టియు తెలుపు, యెరుపు నలుపు మిశ్రమములను నాలుగు రంగులు అని తేలుచున్నది.

ఒకవేళ పైసంగతులనుబట్టి బాహ్యముకు కనపించే రంగులను బట్టి వస్తుజాలములో తెల్లనివి బ్రాహ్మణములనియు మెరసినివి క్షత్రియములనియు, పచ్చనివి వైశ్యములనియు, నల్లనివి శూద్రములనియు చెప్పదలచిన యెడల హాస్యాస్పదమగును. యికనేమనగాసదరు రంగులు హృదయాంతర్గతుడుగనున్న మనోజ్యోతియొక్క రంగులనియు, బాహ్యముకు కనుపించని యితర వస్తుజాలములో వాటివాటి అంతర్గత తేజస్సు యొక్క రంగులనుబట్టియు బ్రాహ్మణాది నాలుగుజాతులలో జన్మలు కలుగుచున్నవనిన శ్రుతియుక్తి అనుభవయుక్తముగ నుండును. వస్తుజాలములో అంతర్గత తేజస్సు వాటివాటి గుణములనుబట్టియు మనుష్యులలో అంతర్గత తేజస్సుయొక్క రంగులు వారుజేయు సాత్వికాది కర్మలనుబట్టియు పొగయున్నచోట అగ్నియున్నదని గ్రహించునట్లు తెలుసుకొనదగియుండును. సర్వజ్ఞుడయిన ఈశ్వరుడు ఆయా ఆత్మజ్యోతిరంగులకులనుగుణ్యమైన బ్రాహ్మణాది జాతులయందు జన్మలు కలుగజేయుచున్నాడు. శ్రుతి. ధ్యానబిందూపనిషత్తు "అధ్యాత్మ నిర్ణయంవ్యాఖ్యాస్యేహృదిస్థానే అష్టదళపద్మం వర్తతే తన్మధ్యే రేఖావలయం కృత్వాజీవాత్మరూపం" జ్యోతి రూప మణుమాత్రం వర్తతే......... పూర్వదళే విశ్రమతె పూర్వదళం శ్వేతవర్ణం తదాభక్తి పురస్సరం ధర్మమతిర్భవతి, తదాగ్నేయ దళేవిశ్రమతే తదాగ్నేయ దళం రక్తవర్ణం తదా నిద్రాలస్యమతిర్భవతి, యధా దక్షిణదళే విశ్రమతే తద్దక్షిణ దళం కృష్ణ వర్ణంతదాద్వేష కోపమతిర్భవతి, యదానైఋతి దళే విశ్రమతె నైఋతిదళం నీలవర్ణం తదాపాపకర్మ హింసామతిర్భవతి, యదోత్తర దళే విశ్రమతె తదుత్తరదళం పీతవర్ణం తదాసుఖ శృంగార మతిర్భవతి......యదాసంధి సంధిషుమధ్యే మతిర్భవతి" అను ప్రకారము ఆత్మజ్యోతిఆయాదిక్కులదళములయందు సంచరించునప్పుడు తెలుపు,యెరుపు,పచ్చన,నలుపు నీలి మొదలగురంగులుగా మారుచుండునని యు దానినిబట్టియే వారివారి బుద్ధులుకూడ వివిధములుగా

నుండుననియు తేలుచున్నది. గనుక జీవితకాలములో సహజముగా శ్వేతవర్ణముగల హృదయకమలము యొక్క తూర్పు దళమందు ఆత్మజ్యోతి సంచారముగలవారలు సాత్వికగుణ ప్రధానులగు బ్రాహ్మణులుగను శ్వేతవర్ణముగల తూర్పుదళము రక్తవర్ణముగల ఆగ్నేయ దళముయొక్క మధ్యను ఆత్మజ్యోతి సంచారముగలవారలు రెండింటి మిశ్రమగుణములగు సత్వగుణముతో గూడిన రజోగుణ ప్రధానులైన రాజులుగను కృష్ణవర్ణముగల దక్షిణ దళమునందు సకృత్తుగను పీతవర్ణముగల ఉత్తరదళమందు ప్రధానముగను ఆత్మజ్యోతిసంచారము గలవారలు తమస్సుతో గూడిన రజోగుణప్రధానులైన వైశ్యులుగను, పీతవర్ణముగల ఉత్తరదళమందు సకృత్తుగను కృష్ణవర్ణముగల దక్షిణదళమందు ప్రధానముగను ఆత్మజ్యోతి సంచారముగలవారలు రజోగుణముతో గూడిన తమోగుణ ప్రధానులైన శూద్రులుగను కృష్ణవర్ణముగల దక్షిణ దళమందు సకృత్తుగను నీలవర్ణముగల నైఋతిదళమందు ప్రధానముగను ఆత్మజ్యోతి సంచారము గలవారలు చండాలాదులుగను జన్మించుచున్నవారని తెలియుచున్నది. యిదివరలో భుజించు సాత్వికాది పదార్థములచే మనస్సున్నూ అదేవిధముగా పరిణమించునని వ్రాసియుంటిమి. అందువల్ల అధిక ప్రకాశముగల తేజస్సుగలవారలు తమకంటె తక్కువ ప్రకాశముగల తేజస్సుగలవారలను స్పర్శాదులవలన నష్టతేజోవంతులై చెడుదురు. గనుక చండాలాదుల స్పర్శ చాతుర్ వర్ణ్యులకు నిషేధము భగవద్గీతలలో నాలుగు వర్ణములే చెప్పబడియున్నవనియు అస్పృశ్యతనుగురించి చెప్పబడనే లేదనియు తలచుట భావ్యము కాదు. ఏమనగా నాలుగువర్ణములున్నవని వప్పుకున్నవారలు, వారలఅన్యోన్య సాంకర్యముచే అనేక వర్ణములు కలుగునవియు బ్రాహ్మణ, క్షత్రియ వైశ్య శూద్రజాతులకంటె భిన్నములైన గీతలలో వాడబడిన శ్వపాక, పాపయోనయః, అను శబ్ద వాచ్యులైన హీనజన్మలు కలవారు కలరనియు గ్రహించవలెను. ప్రధానజాతులు నాలుగనియేగాని సంకర

జాతులు లేవని అభిప్రాయము కాదు. వేదములలో కూడ నాలుగు వర్ణములేగాక యితర వర్ణములగు కులాల, చండాల, అంత్యజ వైఖానస, పారద్విజాదులు కలవని యున్నది. సర్వోపనిషత్సారమగు భగవద్గీతలలో శౌచము అని వాడబడిన శబ్దమునకు శుచివల్లనయినది శౌచము. అట్టి శుచిత్వము అపవిత్రముగా నుండు పదార్థ జంతు మాను ష్యాదులను స్పృశించకుండిననే కలుగును. అది అస్పృశ్యతగాక మరే మగును? శౌచం అనగా సాంకర వర్జనం నిందిత సంసర్గ అభక్ష్యాది పరిహార పూర్వకం స్వధర్మ వ్యవస్థాపనం శౌచం ఇతిస్మృతిః॥ శాండిల్యోపనిషత్ శృతి॥ శౌచం నామద్వివిధం। బాహ్యమాభ్యంత రం చేతి. తత్రమృజ్జలాభ్యాం బాహ్యం। మనశ్శుద్ధిరాం తరంతదధ్యాత్మ విద్యయాలభ్యతే॥ అను ప్రకారంమృత్తుచేతను, జలముచేతను, బాహ్యశౌచం అనుటచే అస్పృస్యత పూర్వకమయిన పరిశుద్ధిగానుండుటయే యగును. భ. గీ. 1 అ 13 శ్లో॥ అచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మ వినిగ్రహః॥ అని జ్ఞాన సంపాదన సంగతులలోనున్నా 16 అ 3 శ్లో॥ తేజఃక్షమా ధృతిశ్శౌచ మద్రోహోనాతి మానితా॥ అను దైవీగుణములలో నున్నా అదే అధ్యాయం 7 శ్లో॥ నశౌచం నాపిచాచారోన సత్యం తేషు విద్యతే॥ అను ప్రకారము రాక్షసాంశగలవారలకు బాహ్యాభ్యం తర శుద్ధియు ఆచారము, నిజము పలుకుటయు వుండదని చెప్పబడి యున్నది. గనుక ఆయాశ్లోకములయందు వాడబడిన శౌచశబ్దమును బట్టి అస్పృశ్యతను గ్రహించవలెను. మరియు దైవాంశము గలవారలు పవిత్రులుగను, రాక్షసాంశగలవారలు అపవిత్రులుగ నుందురనియు తెలియుచున్నది. గ్రంథబాహుళ్యమగు సర్వోపనిషత్తులను క్లుప్తపరచి వాటి వాటి సారమును సూక్ష్మార్థముచే బోధించబడినవి భగవద్గీత లుగానున్నవి. పైన శృతిలోనున్న ప్రకారంతత్రమృజ్జలాభ్యాంబాహ్యం అను ప్రకారము మృత్తుచేతనున్న జలముచేతనున్న బాహ్యశుద్ధి చేసుకొనవలెనని చెప్పబడియున్నది. శ్లో॥ శుద్ధదేశే మృదాసేయ

కృత్యాద్గాత్రాన్ను లేపనం, మూత్రపార్థివ సంయుక్తం భౌమస్నానం విదుర్బుధాః॥ అన్న ప్రకారం ప్రత్యక్షస్నానాసక్తి అసంభవనములలో పవిత్రస్థలములయందుండు మన్నును తీసికొనివచ్చి పార్థివమంత్ర సంయుక్తముగా వంటికి పూసుకొనుట భౌమస్నానమని చెప్పబడియున్నది. ....

పవిత్రస్థలములు అనగా శ్లో॥ పర్వతాగ్రే నదీతీరే ధర్మక్షేత్రే విశేషతః॥ సింధుతీరేచ వల్మీకే తులసీ మూల మృత్తికా, మృద ఏతాస్తు సంగ్రాహ్యావర్జయే త్వన్యమృత్తికాః॥ పర్వతాగ్రములయందలిదిన్ని, మహా నదీతీరములయందలిదిన్ని, పుణ్యక్షేత్రముల యందలిదిన్ని, సముద్ర తీరములయందలిదిన్ని, తులసి, బిల్వము మొదలైన పవిత్రవృక్ష మూలముల యందలిదిన్ని, మృత్తికనుగ్రహించవలెను. గాని యితర మృత్తికలుపనికిరావు. జలముచేతను, పవిత్రతకుతగిన శ్రీగంగాది మహానదులలోని ఉదకమే శ్రేష్ఠము. గనుక జననాది సర్వకాల సర్వావస్థల యందును ఆమరణాంతమువరకున్నూ తుదకు మృతదేహదహనాదికము వరకున్నూ యిదివరలో వివరించిన ప్రకారము అస్పృశ్యతపాటించుటయే సనాతనధర్మశాస్త్ర నిర్ణయములో ప్రధానముగా నున్నది. అస్పృశ్యత నివారణవలని చెరుపులను గురించి ప్రత్యక్షముగా కొన్ని గ్రహించగల్గినను పూర్తిగా గ్రహించుటకు అతీంద్రియ ద్రష్టలైన సనాతనధర్మ ప్రచారకులయిన మహాఋష్యాదులు కనిపెట్టి వ్రాసిన సూక్ష్మాతి సూక్ష్మములైన ధర్మశాస్త్రాధారముననే నిర్ణయించుకొనవలసి యున్నది. వాటి వాటి అర్థమును గ్రహించుటకుకూడ సూక్ష్మబుద్ధియే కావలెను. సూర్యకాంతి గ్రహించలేనిదివాంధమగు ఘూకమువలె స్థూలబుద్ధిగలవారలకు బోధపడుటయే దుర్లభముగానుండును. యేమతవిషయములలో చర్చించి విమర్శించునప్పుడు ఆయామత విషయమైన నిర్ణయ గ్రంథములను లేక శాస్త్రములను బట్టియే విమర్శించి నిర్ణయించుకొనవలసినదేగాని యితర మాత గ్రంథములలోని ధర్మములను ఆచారములను పురస్కరించుకొని సనాతనధర్మ నిర్ణయమునుగాని ఆక్షేపణలుగాని చెయ్యకూడదు. ఒక

వేళ చెయ్యవచ్చును అనువారలు ద్విజాతులకు సగా జందెములు అక్కఱలేదు. జాతిమతాచారములతో ప్రసక్తి లేకుండా బ్రహ్మవిచారము చెయ్యవచ్చును. బ్రహ్మసమాజము వారినిర్ణయప్రకారమున్నూ చండాలులను సగా జందెములు వేసి పవిత్రులను జేయవచ్చునను ఆర్యసమాజమువారినిర్ణయ ప్రకారమున్ను మధుమాంసాది నిషిద్ధాహార విహారములయందుండు సమస్తజాతులవారును తత్వజ్ఞానము సులభముగా లభింప జేసుకొనవచ్చునను. తత్వజ్ఞాన సమాజమువారి నిర్ణయముల ప్రకారమున్ను యింకను అనేక తండోప తండములుగా బయలుదేరుచున్న ఆయాసమాజధర్మములప్రకారమున్నూ అన్యోన్యవిరుద్ధములుగానున్న వేటినిబట్టి నిర్ణయించెదరో లేక సంస్కరించెదరో నిర్ణయించసాధ్యముగాదు. అయినను పై సమాజములలో దేనిలోనో నొకదానిలో చేరియుండి గోముఖవ్యాఘ్రమువలె గూఢముగా వాదించు వారిని తెలుసుకొనిన వెంటనేతానును సనాతన ధర్మీయుడననియే చెప్పుటకు సిద్ధపడును. గాని యేరామమోహనరాయిగారో, యే దయానందస్వామిగారో, యే ఆనిబిసెంటు దొరసానిగారో యెవరో యొకరు కొంతకాల నిర్ణయము క్రిందటను స్థాపించబడిన సమాజములును సనాతనములని చెప్పుటకు వీలులేదని మాత్రము గ్రహించరు. సనాతనధర్మము సృష్టిప్రారంభము నుంచి యేర్పడియున్నది. సంఘ సంస్కర్తలమనువారు యేమతసంఘముకు చేరినవారలు యేమతసంఘమును సంస్కరించెదరు. అట్లు సంస్కరించుటకు యేమతసంఘమువారు యెప్పుడు కోరుకొనియుండిరి. అట్లు కోరుకొనినవారుంకీన యెడల వారి మతములనే సంస్కరించవలెనేగాని అన్యమతములను సంస్కరించు నధికారమెక్కడిది? ఒకవేళ యెవరు కోరుకొనకపోయినను తామే లేని అధికారమువహించి సంస్కరించెదమను సంఘ సంస్కారులందరి అభిప్రాయము సయితం ఏకీభవించియుండునా? అట్లు ఏకీభవించక భిన్నాభిప్రాయములతో నుండిన

యేసంఘ సంస్కర్తలమాటలను వినవలసియుండును. ఒకవేళ సంఘ సంస్కర్తలు అందరు ఏకీభవించి నిర్ణయించినప్రకారము వకనిర్ణయము లేక శాస్త్రమును రచించియుండిరా? అట్లు లేనియెడల వూసరవెల్లి రంగులవలె యెప్పటికప్పుడు మార్చుచుండెదరా. యీవాంశముల కన్నిటికి సరియైన జవాబులు విచారించుకొనినయెడల నేను చక్రవర్తి నైతినని చెప్పుకొనిన యెంతటి ప్రయోజనమో సంఘ సంస్కర్తలమని చెప్పుకొనినను అంతటి ప్రయోజనముగానే యుండును. యేది యెట్లున్నను బ్రహ్మక్షత్రియవైశ్యశూద్ర చండాలాదుల సనాతనధర్మములను సంస్కరించి తీరవలయునను వారలు యిదివరకే సనాతనాచార ధర్మశాస్త్రములును నిర్ణయించిన మహాఋష్యాదులకంటె యేయే విషయములలో తాముగాని ఆయామతకర్తలుగాని అధికులో చరిత్రాంశముల వలనగాని ప్రత్యక్షముగాగాని ఋజువుచెయ్యవలసియుండును. అట్లు ఋజువుచెయ్యలేకపోయిన యెడల వారి మాటలప్రకారము వర్తించువారలు "మసగొని రేగుబండ్లకును మౌక్తికముల్ వెలబోసినట్లు"గ నుండును. యెట్టి యోగ్యతలేని సామాన్యుల దగు సనాతన ధర్మ సంస్కరణకుబూనుట అవివేకము. గనుక త్రికాలవేదులు అతీంద్రియద్రష్టలు, నిగ్రహానుగ్రహసమర్థులు, మానవాతీత మహిమాన్వితులు కందమూల ఫలాహారులైయుండి ఖ్యాతిలాభ పూజల నపేక్షింపక కేవల లోకోపకారముకొరకు మాత్రమే వ్యాపింపజేసిన సనాతనధర్మ ప్రచారకులైన మహాఋష్యాదుల నిర్ణయములను నమ్మి వర్తించినయెడల ఇహ పరసౌఖ్యము లభించును. ఒకవేళ మహాఋష్యాదులు అట్టిశక్తి గలవారలని మేము నమ్మమనువారలు, వారలుచెప్పెడు మతకర్తల చరిత్రాంశములనుగాని వారిమాటలనుగాని నమ్మవలసిన విధాయకమెట్లుండును. భ॥ గీ॥ 4 అ 40 శ్లో॥ అజ్ఞశ్చాఽశ్రద్ధ ధానశ్చ సంశయాత్మావినశ్యతి । నాయంలోకోస్తి నపరో నసుఖం సంశయాత్మనః॥ గ్రహించలేనివాడును, అశ్రద్ధపరివర్తనుడున్నూ, ప్రతి విషయములోను

సందేహ మనస్కుడును చెడిపోవుదురు. అట్టి సంశయ మనస్సు గలవార లకు ఈప్రపంచము విషయమున్నూ లేదు - పరలోకమున్ను లేదు, సుఖ మున్నూ లేదు. భ.గీ 16.అ24 శ్లో॥ తస్మాచ్ఛాస్త్రంప్రమాణం తే కార్యా కార్య వ్యవస్థితౌ। జ్ఞాత్వా శాస్త్ర విధానోక్తం కర్మ కర్తు మిహార్హసి॥ కావున శాస్త్రములను ప్రమాణములను నమ్మి శాస్త్రసమ్మతములైన కర్మలను శాస్త్రబాహ్యములైన కర్మలను తెలుసుకొని శాస్త్రోక్తము లైన కర్మలనే చెయ్యదగియుండును. గనుక శృతిస్మృతి ఇతిహాసము లనుబట్టియు లోకానుభవమునుబట్టియు యుక్తిననుసరించియు వస్తు గుణమునుబట్టియు యిదివరలో వ్రాయబడిన హాంశములను విమర్శిం చగా వాచ్యా, అవాచ్యములు, అనగా నోట వచించవలసినవి వచించ గూడనివి. శ్రావ్యాశ్రావ్యములు అనగా వినతగినవి వినతగనివి స్పృశ్యా స్పృశ్యములు అనగా తాకవలసినవియు తాకగూడనివియు వీక్ష్యావీక్ష్య ములు అనగా చూడవలసినవి చూడగూడనివి భక్ష్యాభక్ష్యములు అనగా తినవలసినవి తినగూడనివి అఘ్రాణములు, అనాఘ్రాణములు అనగా వాసనచూడవలసినవి వాసనచూడగూడనివి, ఈప్రపంచములోనుండు వస్తుసముదాయములోగలవని నిరూపించబడెను. వాటినిబట్టి ఆసేతు హిమాచలపర్యంతము జరుగుచున్న అస్పృశ్యతానివారణ లేక అంట రానితనమును నిర్మూలించుటకు యెంతమాత్రము అవకాశము లేదని సూక్ష్మబుద్ధిగలవారలు గ్రహించగలరు. ఒకవేళ బుద్ధిమాంద్యజనితో న్మాదులైన స్థూలబుద్ధి గలవారలుకొందరు అస్పృశ్యతానివారణ చేయ్యవలసినదేనని చెప్పేయెడల దానితోపాటు అవాచ్యతా నిర్మూల నము అనగా నోటికివచ్చినవెల్ల వచించవచ్చుననియు అస్పృశ్యతా నిర్మూలనము అనగా ఈ ప్రపంచములోనుండు అన్నివస్తువులను మను ష్యాదులను అందరిని తాకవలసినదేననియును, అవీక్ష్యతా నిర్మూలనము అనగా అన్నివస్తువులు చూడతగినవేయనియు అభక్ష్యతా నిర్మూల నము అనగా అన్నిపదార్థములు తినవలసినవేననియు అనాఘ్రాణ

నిర్మూలనము అనగా అన్నివస్తువులు మూర్కొనవలసినవేననియు చెప్పి నట్లేయగును. అందుచేత పవిత్రతకోరునట్టి దేహధారియైన ప్రతివాడును పైవాటియొక్క అన్నిటి పవిత్రవస్తు స్పర్శలవలననె నిత్యము జీవించ వలసియుండును. గనుక అందుకు వ్యతిరేకముగా అపవిత్ర వస్తు స్పర్శాదులు ఆచరించుటకు శిద్ధపడినయెడల అపవిత్రుడగుటే గాక ఒకప్పుడు ప్రాణాపాయముకూడా సంభవించును. సనాతనులు అట్టి శాస్త్రయుక్తి అనుభవములకు విరుద్ధముగానున్న అస్పృశ్యతానివారణ ఎంతమాత్రము అంగీకరించకూడదు.

జ్ఞానవాసిష్ఠము క॥ హరిణ, కరి, ఝష, శలభ, మధుకరములు నొక్కొకటగ్రాగ నిందియముల్ బరువడినన్నియు నిన్నన్ బొందినడపగనెట్లు సుఖము బొందెదు మనసా॥ అనునట్లుగా వేటకాని ఘంటానాదము వినునట్టి శబ్దానందముచే జింక వేటకానికిజిక్కిచచ్చు నట్లును ఏనుగు మైథునాపేక్షియై స్త్రీ యేనుగువెంటజని స్పర్శ సుఖ ముకొఱకు వేటకాని గోతిలోబడునట్లును, నేత్రదృష్టికి ప్రకాశమాన ముగానుండు మంటయొక్క రూపానందముకు సంతసించుచు మిడత మంటలోబడి చచ్చునట్టి మిడుతవలెను, రసగ్రహణముగు జిహ్వేంద్రియ చాపల్యముచే తేనెనుగూడబెట్టి తుదకువేటకాని మంటలోబడి చచ్చు నట్టి తేనెటీగవలెను, గాలముయొక్క మొంటికొన యందుండెడు యెఱ్ఱ యొక్కమాంసవాసనను ఘ్రాణేంద్రియముచే గ్రహించి గాలము మ్రింగి చచ్చునట్టి చేపవలెను, ఒక్కొక్క ఇంద్రియముచేతనేనాశనమగుచుండగా అన్ని ఇంద్రియములను స్వేచ్ఛ స్పర్శగా నడపిన యెడల నాశనమగు టకు సందియముండునా?

యాజ్ఞవల్క్యఋషి శ్లో॥ విహితస్యాన్న నుష్ఠానాన్ని షిద్ధస్యచసే వనాత్ । అనిగ్రహాశ్చేంద్రియాణాం నరః పతనమృచ్ఛతి॥ అనగా శాస్త్ర విహితములైనవి చెయ్యకపోవుటయును శాస్త్రనిషిద్ధములను చేయుట యును ఇంద్రియములను నిగ్రహించలేనట్టిన్ని మనుష్యుడు నరక ములో పడును.

స్పర్శసుఖాస్పదమైన పాణిగ్రహణమును గురించి.

స్త్రీపురుషులు అన్యోన్యస్పర్శ సుఖానుభవజన్యమైన సత్సంతానము బడయుటకుగాను ఉపస్థేంద్రియ నియమనిగ్రహసాధనమగు సనాతన ధర్మశాస్త్రీయ నిబంధనయేది కలదో దానిని పాణిగ్రహణము అనిన్ని వివాహము, ఉద్వాహము అను మొదలగు పర్యాయపదములచే వాడబడుచున్నది. అట్టి పాణిగ్రహణము ధర్మప్రజావృద్ధికొఱకుగాని కేవల రత్యర్థముగాదు గనుక స్వకులాచార ధర్మయుక్త యోగ్యసంతానము బడయగోరువారందరు నారదపరివ్రాజకోపనిషత్తు శ్రుతి "స్వకులానురూపాభిమతకాన్యావివాహ్యా-అను ప్రకారంసమాన జాతీయరూపురేఖావిలాసినియగు కన్యనే వివాహ మాడవలయునని యున్నది. శ్లో॥ అష్టవర్షాద్భవేద్గౌరి నవవర్షాతురోహిణీ, దశవర్షాద్భవేత్కన్యాఅత ఊర్ధ్వం రజస్వలా, అను పారాశర్యవచనాను సారము కన్య అనగా రజస్వలకానిది అనియే తేలుచున్నది. సనాతన ధర్మప్రకారం రజస్వలకాని కన్యనే వివాహ మాడవలశిన దని విధియున్నది. క్రీస్తు మత గ్రంథమగు బైబిలులో లేవియాకాండము 13 కీర్తన ఆమెకన్యాత్వమందాతడు భార్యగా స్వీకరించ వలయును. భర్తచనిపోయిన స్త్రీనిగాని భర్తతో పరిణయము సంబంధము గలిగి విడిచినస్త్రీనిగాని యపవిత్రమైన దానినిగాని లంజెనుగాని యాతడు స్వీకరించగూడదు. ముందుగానాతడు స్వప్రజలలోని యొక కన్యను భార్యగా స్వీకరించ వలయును. Livictus 21,23,14,13, అనియున్నది. మహమ్మదీయ మతములోకూడ రజస్వలగాని కన్యనే వివాహమాడుట ముఖ్యధర్మముగా నుండుటచేతనే మహమ్మదు, బాలికనువివాహమాడెను. యిట్లు సనాతన మతవిరుద్ధమును యితరమత విరుద్ధమును అగునట్టిన్ని స్త్రీలు ప్రథమ యవ్వనమందు భ్రష్టస్వేచ్ఛా ప్రవర్తకులగు నట్టిన్ని రజస్వలానంతర వివాహము అనదగినట్టిన్ని 14 సం॥ ములకు లోపున స్త్రీలకు వివాహము చెయ్యగూడదని శారదా శాసనము ప్యాసుచేయించి

యుండుట అనాలోచన ప్రజాభిప్రాయ మూలకమైన అన్యాయము- ప్రాణిగ్రహణము అనగా చేతినిగ్రహించుట, లేక చెయ్యిపట్టుకొనుట. అను సామాన్యార్థమును తీసుకొని విపరీతవాదులు కొందరు యితర మంత్రతంత్రములతో ప్రయోజనమేమనిన్ని చేతిని పట్టుకొనిన చాలును అనిన్ని చెప్పుటసరికాదు- అదే అర్థముచేసే యడల యేస్త్రీ చెయ్యి అయినను లేక పురుషుని చెయ్యి యైనను పట్టుకొనిన వివాహమగు ననిన యడల హాస్యాస్పదమగును. ఏమనగా దానము చేయువాటిని బట్టి శ్లో॥ అశ్వే కర్ణే గజేదంతే దాసీకేశే అజాగళె, గృహ, స్తంభ గాంపుచ్ఛే కన్యాకాకరవత్సాన్యష్టానిదానానిబట్టన్నేవనసంశయః॥అను ప్రకారంకన్యా దాతలైన తల్లిదండ్రులు తగినవరునకు కన్యాదానము చేయునప్పుడు "కన్యకాకరె" అను ప్రకారం కన్యయొక్క చేతినిపట్టుకొని వరుని చేతి యందుంచుటచే అట్టి దానపూర్వకముగా లభించిన కన్యయొక్క హస్తమును గ్రహించునది గనుక పాణిగ్రహణము అని వాడబడు చుండెను. యిట్లే యితర వివాహాది శబ్దములకున్నూ, విశేషార్థము లుండును "సోమః ప్రథమో వివిదెగంధర్వో వివిద ఉత్తరః తృతీయో అగ్నిష్టేపతిస్తురీయస్తే మనుష్యజాః" అను మంత్రమునుబట్టి స్త్రీకి ముగ్గురు భర్తలైరి. మనుష్యుడు నాలవవాడనియు చెప్పుచు కొన్నిమంత్రము లకు విపరీతార్థప్రసంగముతో స్త్రీ పునర్వివాహము చేసికొన వచ్చునని చెప్పసాహసించు చున్నారు- అదిసరికాదు- శ్లో॥ కామకాలేతు సంప్రాప్తే సోమోభుంక్తేతు కన్యకాం। రజఃకాలే తుగంధర్వో వహ్నిస్తుకుచదర్శనే। తస్మాదుద్వాహ యేత్కన్యాం యావన్నఋతుమతీ భవేత్॥ అనిసంవర్తుని వచనానుసారము కామకాలము అయిన యెనిమిదవ సంవత్సరము సుమారున మనోకారకుడగు చంద్రుడు అనుభవించు చున్నాడనగా భర్త్రాభిలాష కామసంకల్పము మనస్సులో కలుగుననియు, రజః కాల సామీప్యమగు తొమ్మిదవ సంవత్సరము సుమారున గంధర్వానుభవ వివాహమువలె పురుషాలింగనాది అభిలాషిణియగుననియు అగ్నిచే

ననుభవముఅనగా కుచ దర్శనారంభమగు పదియవ సం॥రం సుమారున కామేచ్ఛచే మన్మథాగ్ని కలుగుననియు పది సం॥రములు దాటిన రజస్వలగానెంచ బడుటయు కొందరు రజస్వల లగుటయు జరుగును అట్లుగాక సోముడు, గంధర్వుడు, అగ్నియు, స్త్రీని భర్తవలెఅనుభవించుచున్నారనుట భావ్యముగాదు- మనోసంకల్పము కలుగును. శ్లో॥ గౌరీం దదన్ నాకపృష్ఠం వైకుంఠం రోహిణీం దదన్ కన్యాందదన్ బ్రహ్మలోకం రౌరవంతు రజస్వలాం, అనుబృహస్పతి వచనానుసారము, గౌరీ దానమువలన నాకపృష్ఠము, రోహిణీ దానము వలన వైకుంఠమున్ను, కన్యా దానము వలన బ్రహ్మలోకమున్ను రజస్వలా దానముచే రౌరవాదినరకానుభవమున్ను కలుగును గనుక స్త్రీలకు తుదకు రజశ్వల కాకపూర్వమైనను వివాహము చేసితీరవలెను అట్లుచెయ్యని యెడల శ్లో॥ మాతాచైవ పితాచైవ జ్యేష్ఠభ్రాతా తథైవ చ త్రయస్తే నరకంయాంతిదృష్ట్వాకన్యాం రజస్వలాం॥ అనిపారాశర్య వచనప్రకారం తల్లియు, తండ్రియు, జేష్ఠసోదరుడు యీముగ్గురు నరకమునుఅనుభవించ వలసియుండును- రజస్వలయైన స్త్రీ యాజుషీయ కఠోపనిషత్ శ్రుతి॥ దర్శనం స్పర్శనం కేళిఃకీర్తనం గుహ్యభాషణం సంకల్పోధ్యవసాయశ్చక్రియానిర్వృత్తి రేవచ, ఏతన్మైథునమష్టాంగం ప్రవదంతి మనీషిణః విపరీతంబ్రహ్మచర్య మనుష్ఠేయంముముక్షుభిః అనుప్రకారంబ్రహ్మా [illegible] లోకమగు కామమోహితురాలై అన్యపురుషుని చూచుటయైనను సంభవించునట్టి దుష్టసంకల్పము మనస్సులో కలుగకపూర్వమే వరనిర్ణయము చేసియుండిన ఆభర్తయందే అనురాగము గలదై యుండునని యెంచి రజస్వలాత్పూర్వమె వివాహము నిర్ణయించి యుండిరి. ఆకారణము చేతనేఆదివరకు మనస్సులో వరించిన సత్యవంతుని అల్పాయువు గలవాడని తెలిసియుండియు సావిత్రి పెండ్లిచేసుకొనియెను. స్వయంవరములో జయించి తెచ్చిన అంబయను కన్యను అదివరకే యితరుని మోహించి మనోదుష్టయగుటను గ్రహించి భీష్ములవారు వదలివేసిరి.

రజస్వలమైన స్త్రీ శ్లో॥ పూర్వాం పశ్యే దృతుస్నాతాయాదృశే నరముంగనా, తాదృశం జనయేత్ పుత్రం భర్తారందర్శయేదతః॥ స్నాతానార్యాదన్యపురుషం యదిపశ్యేత్ప్రమాదతః । పతిరూపం నివస్వాంతం పశ్యే తద్దోషశాంతయే॥ అను ప్రకారం ఋతుస్నానానంతరము మొదటగా నెట్టిపురుషుని మోహాదృష్టితో జూచునో అట్టి సంతానము కలుగు ననియు అందువల్ల భర్తనుగాక ప్రమాదముచే అన్యపురుషుని దర్శన దోష నివృత్తికై ప్రత్యక్ష పతి స్వరూపముగా భావించి సూర్యదర్శన ప్రార్థనాదులు యిప్పటికిన్ని సనాతన స్త్రీలు ఋతుస్నానానంతరము చేయుచుండుటకు కారణముగానున్నది. అందువల్ల రజస్వలాత్పూర్వమే భర్తను వరించి యుండినయెడల 'రజసా స్త్రీ మనోదుష్ట' అను ప్రకారం మనోదుష్ట కాకుండి భర్తనే కామించుటచే సంతాన సాంకర్యము కాకుండునని అట్లు నిర్ణయించబడెను.

ఇదివరలో బాలికలకు 14 సం॥రములకు లోపున వివాహము చెయ్యగూడదని శారదా శాసనమును ప్రభుత్వము వారిచే ప్యాసు చేయించి యున్నవారిలో ప్రధానుడగు శ్రీ శారదాగారే రజస్వలానంతర వివాహము లనదగిన 14 సం॥రములు దాటి స్త్రీలకు వివాహము చేయుట శాస్త్రీయము గాదని నేటికి గ్రహించగలిగినందుకు దృష్టాంతముగా శారదా శాసనమును ఉల్లంఘించి తను కుటుంబములోనే తమ సోదరుని కుమార్తెకు 12 సం॥రములకు లోపున వివాహము జరిగించి యుండిరి. ఇందువలన కూడ శారదాశాసనము దోషారిష్ట దాయకమని దృఢముగా రుజువగుచున్నది. శాస్త్ర సమ్మతముగా వివాహమయిన స్త్రీ యెవరియొక్క వంశవృద్ధికొరకు పూర్వజన్మ కర్మానుగుణ్యముగా బద్ధురాలై అనేకమంది యోగ్యులయిన పెద్దలచే విచారించి నిర్ణయించబడి ఆయా దేవతావాహన మంత్రపూర్వకముగా అగ్నిహోత్ర సన్నిధియందు ధర్మేచ, అర్థేచ, కామేచ, నాతిచరామి అను మొదలైన ఘోర ప్రమాణములు చేసికొనునట్లుగా బంధముయేర్పర్చుకొని

నదీవివాహాబాధముగా నున్నది. అందుకు విఘ్నముగా తన పూర్వజన్మ దుష్కృతమువలన కం॥ సతిపతుల నెడలు బాపిన యతివలు కౌమారసమయములందున వినిర్గత భర్తృకలై యుండుదురు సతతము త్రిసప్తజన్మములందున్॥ అను ప్రకారం 'అవశ్యమనుభోక్తవ్యంకృతకర్మశుభాశుభమ్' అను ప్రకారం భార్యభర్తలకు యెడబాపినదోషముచే వైధవ్యము సంభవించి యిరువదియొక్క జన్మల వరకుగాని కొన్నిజన్మలవరకుగానిఅనుభవించుదురని యున్నది. అట్టి దుష్కర్మ అనుభవించక తప్పునా? గనుక తిరిగి ముందు జన్మకు అట్టి ప్రమాదము రాకుండ ప్రాయశ్చిత్త పూర్వక సుకర్మలనే చేయుచు తనకున్నూ, భర్తకున్నూ సద్గతి కలుగునట్టి సత్కర్మలనే చేయుచుండవలెను. ఈ జన్మయందు భర్తమరణించినను నపుంసకుడైనను సన్యసించినను, దేశాంతరగతుడైనను మొదలయినవి వాగ్దత్తవిషయములోను అపద్ధర్మములనుబట్టిన్ని కలియుగ నిషేధము యినట్టిన్ని వాటిని పురస్కరించుకుని స్త్రీలు పునర్వివాహము చేసుకొనుటకు గాని వివాహ విచ్ఛేదము కొనుటకు గాని వీలు లేదు. యేమనగా శ్రుతి॥ 'అర్ధోవా ఏష ఆత్మనో యత్పతి రితితస్య విప్రస్యస్త్రీ పురుష ద్వయాత్మకం యచ్ఛరీరం తస్యశరీరస్యార్ధం స్త్రీరూపం' అను ప్రకారం స్త్రీ పురుషుని యొక్క అర్ధశరీర మనుటలో స్త్రీ పురుషులు యిద్దరున్నూ కలసిన యేక శరీరముతో సంతానము బడయవలసియుండుటచే యేకశరీరులనదగియున్నారు. అందువల్లనే భార్య గర్భిణితోనుండునప్పుడు శ్లో॥ క్షౌరం శవాను గమనం నఖకృంతనంచ యుద్ధాదివాస్తుకరణం త్వతిదూరయానం ముద్వాహ ముపనయనం జలధేశ్చగాహః మాయుః క్షయార్థమితిగర్భిణి కాపతీనాం॥ అనగా క్షౌరము చేయించుకొనకుండుట, శవానుగమనము చెయ్యకుండుట అను మొదలయిన నియమములు భర్తకున్నూ వుండుటకు కారణమైయున్నది. స్త్రీ పురుషులు దాంపత్య విచ్ఛేదము కొన్ని జన్మలవరకున్ను లేకుండి పుణ్యపాపములు వకరివి వకరికి సంక్రమింపజేసుకుని తుదకు మోక్షము

నందు వారుగా నున్నారు. యేపాణిమైనను అన్యోన్య సహాయము లేకుండ జననాది మరణ పర్యంతమున్నూ మరణానంతరము ఉత్తర జన్మ ప్రాప్తి హేతువగు పిండోదకక్రియలు చేయుటలోనున్నూ అన్యోన్యసహాయముతోనే యుండవలసినవారై యున్నారు. బ్రహ్మోత్తర ఖండములో దాశరాజు తనభార్యయైన కుముద్వతికి చెప్పిన ప్రకారము వారు ఉభయులు యెనిమిది జన్మములవరకు పారంపర్యము దాంపత్యవిచ్ఛేదము నొందక భార్యాభర్తలుగా జన్మించుచుండి తుదకు మోక్షము నందినట్లున్నది. శ్రీ మహాభాగవతములో దేవకీ వసుదేవులు పూర్వజన్మవృత్తాంతము శ్రీకృష్ణుడు వారికి చెప్పుటలో బృశ్నియను మహాపతివ్రత దేవకియు, సుతపుడను ప్రజాపతి వసుదేవుండును అయియుండి సంతానార్థము తపస్సుచెయ్యగా వారి యందుండు అను గ్రహార్థము బృశ్నిగర్భుడను పేరుతో జన్మించియుంటిననియు, ఆతను వాయి జన్మయగు రెండవసారి దేవకి వసుదేవులు అదితి కశ్యపులుగా జన్మించిన మీదట వామనావతారముగా తాను జన్మించితిననియు మూడవ జన్మయగు దేవకీ వసుదేవులయి జన్మించిన మీయందు నేను శ్రీకృష్ణుడనుగా జన్మించితి ననియు యికమీదట మీవుభయులకు జన్మలేదనియు వచించియుండెను. యిట్లు కొన్నిజన్మలవరకు వదలని దాంపత్యము యిప్పుడు కొందరు వ్రాసుకొను అగ్రిమెంటుకంటె అధిక గౌరవముగల పైన వివరించిన వివాహబంధమును ఈజన్మయందే దాంపత్య విచ్ఛేదము చేసుకొనుటకు స్త్రీ పురుషులలో యెవరికిన్ని అధికారములేదు. శ్లో॥ పాణిగ్రహస్య సాధ్వీ స్త్రీ జీవతోవామృతస్య వాపతిలోకమభీప్సంతీ నాచరేత్కించిద ప్రియం॥ అను మనువచనాను సారము పాతివ్రత్యస్త్రీ భర్త సజీవుడయి యుండినను మరణించినను భర్తతోపాటు పరలోకమందు వర్తించుటకు దగిన యోగ్య కర్మలనే చేయుచుండ వలెనేగాని కొంచమయినను అప్రియముగా నుండకూడదని యున్నది. పూర్వము అంధుడైన చ్యవనుడను మహాఋషికి సుకన్య

యనునది భార్యగా యియ్యబడియు మహాపతి వ్రతయైయుండెను. రాజ్య హీనుడై అనేకకష్టముల పాలుజేసి తుదకు మహారణ్యములలో వంటరిగా వదలివెళ్ళిన నలమహారాజును యెన్నికష్టముల కోర్చియైనను పాతివ్రత్య ప్రభావముగల దమయంతి భర్తను విడువకుండెను. భర్త మరణించుటయు నపుంసకుడగుటయు, కుష్ఠురోగి మొదలైన దుర్లక్షణములు గల వారలు సంభవించుట పూర్వజన్మకృత పాపాధిక్యము చేతనేనని గ్రహించకపోవుట అవివేకము. నారదవశిష్ఠాది స్మృతులు కొన్ని వివాహావిచ్ఛేద, పునర్వివాహములకు, తావిచ్చుచున్న వనుటపొరపాటు. కన్యాదానము క్రియాదత్తకాక పూర్వము వాగ్దత్త విషయములో వర్తించదగిన "నష్టే,క్లీబే, ప్రవ్రజితే" అను మొదలైనవాటిని విపరీతార్థ కల్పనతో అందరి స్త్రీలకు వర్తించు ననుటకూడదు. లేక అట్లే కూడు ననే యెడల పూర్వము పునర్వివాహముగాని వివాహావిచ్ఛేదముగాని జర్గియున్నట్లు గ్రంథ దృష్టాంతము లేకపోవుటకు కారణ మేమి? పూర్వము స్త్రీలకు పునర్వివాహముగాని వివాహ విచ్ఛేదముగాని యుండినయెడల అర్జునుడు భ. గీ.1 అ 42 శ్లో॥ అధర్మాభి భవాత్కృష్ణ ప్రదుష్యంతి కులస్త్రియః। స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః॥ సంకరో నరకాయైవకులఘ్నానాంకులస్యచ। పతంతి పితరో హ్యేషాం లుప్తపిండోదక క్రియాః॥ దోషైరేతైః కులఘ్నానాం వర్ణసంకర కారకైః। ఉత్సాద్యంతే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః॥ అను ప్రకారం అధర్మవృద్ధియైనయెడల కులస్త్రీలు చెడుదురనియు స్త్రీలు దుష్టులుఅయిన యెడల వర్ణసంకరమగుననియు అందువల్లపితృదేవతలకు పిండోదకక్రియలు చేయువారుండరనియు యెన్నటికి మార్పుజెందని శాశ్వత మయిన బ్రాహ్మణాది వర్ణములున్నూ వారలలో అంతశ్శాఖలలోని ధర్మములున్నూ చెడుననియు విచారపడవలసిన ప్రసక్తియుండదు.

అనేక రహస్యవిషయములను సగా అర్జునునికి బోధించిన శ్రీ కృష్ణుడు స్త్రీలకు పునర్వివాహములుగాని, వివాహావిచ్ఛేదముగాని

యుండగా నీవు విచారింపవలసినదేమని నుడువకుందువా? గనుక భగవద్గీతలనుబట్టి విచారించినను స్త్రీలకు పునర్వివాహముగాని వివాహవిచ్ఛేదముగాని లేదని తెలియుచున్నది. ఉత్తర రామాయణములోనున్న ప్రకారమ్ము అధర్మప్రవర్తకుడగు రావణాసురుడు అనేకులయిన యితర స్త్రీలను చెరబట్టుటకు వెళ్ళియున్న సమయములో సహోదరియగు కుంభీనస అనువానిని మధుడను రాక్షసుడు బలాత్కరించి రాక్షస వివాహ విధిచే గొనిపోయెను. అంతట రావణాసురుడు వచ్చిన వెంటనే క్రోధావేశముచే మధుడను వానిని చంపుటకు దండెత్తి వెళ్ళియుండగా సహోదరియగు కుంభీనస శోకాక్రాంతచిత్తయై ఉ॥ కన్నుల శోక బాష్పములు గ్రమ్మఁగ బల్కె మధుండు బల్మి నన్నిట దెచ్చుకొన్నపుడె నావిభుండయ్యె నతండు క్రూరుఁడైనన్ నన్నుఁజూచి తాల్చుటయే నాయకుఁ గాదని త్రుంచితేని నోయన్న సహింపనేర్తు నటియన్న మహావిధవాత్వ దుఃఖముల్॥ అని రావణుని మధుని చంపవద్దని వేడుకొనుటయు వానిని చంపినయెడల తాను వైధవ్య దుఃఖము అనుభవించ లేననుటయు అంతట రావణుండు సమ్మతించి వానిని సంహరించక వదలివేయుటయుబట్టి విచారించగా అప్పటికి స్త్రీలలో పునర్వివాహముండిన యెడల కుంభీనస వైధవ్యయోగము భరించ లేనని దుఃఖించకనియుండునా? రావణుడైనను తనపరాక్రమముకు సహించగూడనంతటి క్రూరుడైన మధుడను వాడు చేసిన అక్రమముకు వానిని వధించియుండిరేని నీకు మరియొక యోగ్యుడైన భర్తను చేసెదనని చెప్పలేకపోవుటచే వివాహవిచ్ఛేదము అనునది కూడ లేదనియె తెలియుచున్నది. పూర్వము సనాతనులలోనెగాక అక్రమ ప్రవర్తకులగు రాక్షసులలో కూడ స్త్రీపునర్వివాహముగాని వివాహవిచ్ఛేదముగాని లేనట్లు స్పష్టమగుచున్నది. పైన వివరించిన అనేక కారణములచే స్త్రీలకు రజస్వలానంతర వివాహములుగాని పునర్వివాహములుగాని వివాహ విచ్ఛేదములుగాని వర్ణసంకర వివాహములుగాని చేయుట సనాతన ధర్మవిరుద్ధముగాన చేయకూడదు. పూర్వపు ధర్మశాస్త్రకర్తలు నియ

మ యుక్తములైన సాత్విక సంతానవృద్ధియైన యెడల లోకోపకారు లగుదురనిన్ని రజోతమోగుణ సంతాన వృద్ధియైన యెడల లోకనాశకు లగుదురనిన్ని తలంచి అట్టి నిబంధనల నేర్పరచిరి.

సనాతనధర్మ నియమ వర్తులైన స్త్రీపురుషులకు స్వర్గానందమూలమైన సత్సంతానము కలుగు విధానమును గురించి.

సత్సంతానము కలుగు విధానమును వివరించబడుచున్నది. గర్భధారణ యోగ్యత కలుగునట్టి ఋతుకాలనిర్ణయ గుర్తుగా ప్రథమ రజస్వలయైన స్త్రీ ఋతు నియమముల ప్రకారంవర్తించని యెడల సంతాన భంగ కరములగు ఋతు శూలాది రోగ గ్రస్తులగుదురు. ఋతు నియమములనగా పగలు నిద్రించుట, ఏడ్చుట, పరుగెత్తుట, విశేషముగ మాట్లాడుట, హెచ్చుగనవ్వుట, మొదలైనవికూడదు. మధురపదార్థములున్నూ ఋతు రక్తస్రావసాధనములగు నువ్వులుచిమ్మిలి, పులగము మొదలైనవి మాత్రమే తినుట నియమములు పాటించవలెను. స్త్రీలురజస్వల లగుటకున్నూ అప్పుడు వారిని అస్పృశ్యులుగా యెంచి దూరముగా నుంచుటకున్నూ కారణమేమనగా విశ్వరూపుడగు పురోహితునిని ఇంద్రుడు చంపగా సంభవించిన బ్రహ్మ హత్యాదోషమును నాలుగు భాగములు చేసి భూమియందును, వృక్షములయందును, నదులయందును, స్త్రీలయందును, ఒక్కొక్క భాగమును వుంచి వరదాన పూర్వకముగా వారలను భరించునట్లు చేసెను. అట్టి బ్రహ్మ హత్యాదోషము భూమియందు గడ్డిపోచయైనను మొలవని ఊసరక్షేత్రముగను వృక్షములయందు జిగురు రూపముగను నదులయందు కర్కాటక మాసములో అతికల్మషమగు నురుగు రూపమునను, స్త్రీలయందు నెలకు మూడు రోజులు రజోరూపమునను బయలుదేరెను. అవిబ్రహ్మహత్యాదోష జనితములుగాన స్పర్శాదులు నిషేధించబడెను. రజస్వలా స్త్రీలకు మొదటి మూడురోజులు విశేష దోషయుక్తములగుటనుబట్టియింటికి దూరముగా నుంచుటయే గాక దేవతాకార్యములందు దర్శన సంభాష

ణాదులు కూడ వర్జించబడెను. శ్లో॥ ప్రథమే హని చండాలీ, ద్వితీయే బ్రహ్మఘాతిని, తృతీయే రజకీ ప్రోక్తా చతుర్థే హని (శుద్ధ్యతి) శూద్రికా భవేత్॥ అనగా రజస్వల ప్రథమ దినమందు చండాల స్వభావము గలవారల నుత్పత్తికా తగిన రక్తస్రావము గలదిన్నీ ద్వితీయ దినమందు బ్రహ్మహత్య చేయదగిన వారల నుత్పత్తికాదగిన రక్త స్రావము గలదిన్నీ తృతీయ్య దినమందు గ్రామచండాలు రనదగిన చాకలవాని స్వభావము గలవారల నుత్పత్తికాదగిన రక్తస్రా వము గలదిన్నీ యగును. నాలుగవ దినమందు స్నానాదులచే కొంత పవిత్రత కలిగినప్పటికి శూద్ర స్వభావముగల వారినిన్ని అల్పాయు వయు, దరిద్రముగలవారల, నుత్పత్తిజేయు రక్తస్రావము గలదిన్ని అగును గనుక ఆదినమందున్నూ హవ్యకవ్యాదులయందు అప విత్రముగా నెంచబడెను. పై కారణములచే మొదటినాలుగు దినములు సంభోగముకూడదు. ఋతురాత్రులైన పదహారుదినములలో పదకొండవ రోజున్నూ పదమూడవరోజున్నూ సంగమించిన యెడల దుర్మార్గ ప్రవ ర్తకు రాండ్రున్నూ వర్ణసంకర కారకులున్నూ అగు స్త్రీలు జనించు దురు గాన ఆరెండు రాత్రులున్నూ సంభోగముకూడదు. తక్కిన బేసి దినములగు అయిదు, ఏడు, తొమ్మిది, పదిహేనవదినములు స్త్రీసంతా నోత్పత్తి కాదగిన అధికరక్తోత్పత్తియగుటచే స్త్రీ సంతానము కలుగునట్టివిగానున్నవి. సమ దినములగు ఆరు, ఎనిమిది, పది, పన్నెండు, పదునాలుగు, పదహారు, అల్పరక్తోత్పత్తిగల దినములగుటచే పురుష సంతానము కలుగునట్టివిగ నున్నవి. పదునాలుగు పదహారు రాత్రుల యందు నిలిచినగర్భమునందు బ్రహ్మవిద్యాధురంధరులు జన్మించుదురు- పగలు, సంధ్యాకాలము నిశిరాత్రియుసంగమించిన యడల లోకాప కారులున్నూ రాక్షసకృత్యములు గలవారలున్నూ జన్మించుదురు- గనుక సంగమించకూడదు. కృష్ణాష్టమి, ఏకాదశి, కృష్ణచతుర్దశి, అమా వాస్య పూర్ణిమసంక్రాంతి,వ్యతీపాత మొదలగుపర్వ దినములయందుసంగ

మించిన యెడల పురుషుడు వీర్య హీనుడుగనుండును. వీర్యములనందు సత్వము లేకుండుటచే దుర్బల సంతానము గాని అల్పాయుర్దాయులు గాని జన్మించుదురు గనుక ఋతు రాత్రులైనప్పటికి పర్వకాలములం యందు సంగమించ గూడదు. భాగవతము తృతీయస్కంధములోనున్న ప్రకారం కశ్యపుని భార్య దితిసాయం సంధ్యాకాలమందుబలాత్కరించి రమించుటచే అతి క్రూరులైన హిరణ్యాక్ష హిరణ్యకశిపులు జన్మించిరి- ఉత్తర రామాయణములోనున్న ప్రకారం విశ్రవసుబ్రాహ్మణుడు కైకసి సంతానార్థియై సాయం సంధ్యా కాలమందు మోహాదృష్టితో దర్శించుటచే క్రూరులైన రావణ కుంభకర్ణులు జన్మించిరి. శ్రీమద్రామాయణము యుద్ధకాండలో వివరించిన ప్రకారం శ్రీ ధాన్యమాలినియను దేవతా స్త్రీని రజస్వలా ప్రథమదినమందు రావణుడు బలాత్కరించి రమించుటచె దేవబ్రాహ్మణ విద్వేషియై క్రూరుడైన అతికాయుడుద్భవించెను. పైన వివరించిన వివిధములయిన నియమములు పాటించ లేనివారికి దుష్ట సంతానము కలుగును అని మనువు వచించియున్నాడు.

పురుషుడున్నూ ఆరోగ్య దృఢగాత్రులై యుండి బ్రహ్మచర్యమును పాటించుచు యోగ్యదినముల యందే సంగమించవలెను. గర్భోపనిషత్తులో వివరించినప్రకారం శుక్లమ్ము అధికముగాను ఉండిన పురుషుడున్నూ రక్తము అధికముగానుండిన స్త్రీయును శుక్లము రక్తము సమముగా నుండిన నపుంసకుడున్నూ జన్మించుదురు. శ్రుతి "వ్యాకులతమనోభ్యా" అనగా భయము, దుఃఖము మొదలైనవాటిచేవ్యాకులతమనస్సుగలవారలు సంగమించిన యెడల గ్రుడ్డివారును కుంటివారును మరిగుజ్జువారును పొట్టివారును అంగవికలురును జన్మించుదురు గనుక సంగమయోగ్యములగు ఋతు రాత్రులలో పర్వకాలములను వదలి భార్యాభర్తలు సంతోషచిత్తులై సంపూర్ణ ఆరోగ్యవంతులై యుండి సంగమించిన యెడల దృఢకాయులున్నూ యోగ్యమైన సంతానమున్నూ కలుగును. పదరు నియమములకు లోబడిన రోజులు నెలకు పదకొండు దిన

ములకంటె అధికముగా దొరకుట దుర్లభమగుటచే ఆప్రకారమువర్తిం
చు స్త్రీపురుషుల ఆరోగ్యము చెడకుండ దృఢకాయులుగ నుందురు.
స్త్రీలు ప్రథమరజస్వలలై నప్పటికి సంపూర్ణ యవ్వనము రానిదీ గర్భా
ధానము చెయ్యగూడదనియు అట్లు చేసిన యెడల దుర్బలులై సంతానము
కనుటలో ప్రసవించ లేక మరణించుట గాని దుర్బలసంతానముకలుగు
ననిగాని తెలంచి గర్భాధానము చెయ్యగూడదనుట ఆలోచనాంశము
కాదు. ఏమనగా గర్భధారణకాల నిర్ణయ గుర్తుగానుండి ప్రథమ రజ
స్వలయైన స్త్రీని గర్భాధానము చెయ్యకుండ యెంతకాలముంచినను
రోగాదులచే దుర్బలురాలై యుండినస్థితిలో సంగమించుటచే గర్భధార
ణ యగు నెడల అల్పాయుజగును. తుదకు పూర్ణ యవ్వన ప్రౌఢాస్త్రీ
యైనను రోగాదులచే బలహీనురాలై యుండిన స్థితిలో సంగమించగా
గర్భధారణయగు నెడల ప్రసవకష్టముచే మరణించుటగాని తత్తుల్యా
కష్టముగాని అనుభవించక తప్పదు. యిట్టి కేసులు అనుభవములో
అందరు యెఱిగియే యున్నారు. పై సంగతి సందర్భములన్నియు వారి
వారి బాధ్యస్తులైన తల్లి దండ్రులుగాని వారలలోవారలుగాని యో
చించుకుని స్త్రీపురుషులు సంగమించవలసియున్నది. అట్లుగాక స్త్రీ
పురుషులు వుభయులు సంపూర్ణ ఆరోగ్యవంతులై యుండినట్లు డాక్టరు
సర్టిఫికెట్టు పొందనిది సంగమించ కూడదను నిర్బంధశాసనము చేయిం
చినట్లుగ నేప్రథమరజస్వలానంతరము గర్భాధానము చెయ్య గూడదనుట
యునట్లేయుండును. నిష్కపటహృదయముతో నిజమును తెలుసు కొన
ప్రయత్నించుస్త్రీపురుషులందరుతమకు యేవయస్సులో కామేచ్ఛ గలిగ
యెట్లువర్తించిరో జ్ఞప్తియుంచుకొనిఅట్టిరహస్యవిషయములనుసగా
ఆయామతకట్టుబొట్లచే నియమించబడవలసినవియే గాని బహిరంగ
ప్రభుత్వశాసన మూలముగా నిర్బంధించజూచుట అసాధ్యమనియు
గ్రహించకపోరు. "స్త్రీక్షేత్రంబీజినోనరాః" అనుప్రకారంస్త్రీక్షేత్రము
వంటిది. పురుషుడు బీజముగా నున్నాడు. క్షేత్రబీజగుణములు రెండును

సంతానమునకు పట్టుబడును. జీవశక్తిగల పురుషునియొక్క అనేక రక్త బిందువులు కలసిననే వక శుక్లబిందువగును. అట్టి శుక్లమును నియమాతిక్రమణ సంభోగాదులచే క్షయింపజేసుకొనిన యడల పురుషులు దుర్బలులగుదురు. అట్టి దుర్బలులకు కలుగు సంతానమున్నూ దుర్బలులగుదురు. యిదివరలో తెల్పిన ఆ యా ఋతుకాలయోగ్యదినముల యందు ఆరోగ్యవంతులై యుండి బుద్ధిపూర్వకముగా సంగమించక మానినయడల భ్రూణహత్యాదోషము నెందును. వివిధములుగాయున్న యిట్టినియమముల ప్రకారం వర్తించలేక ఇంద్రియలోలురై ఆరోగ్యము యిదివరకే చెడియుండి తిరిగి పూర్ణ ఆరోగ్యము యెట్లు కలుగునని పరితపించుచూ నూతిలోనీరుతోడుటకు త్రాడుచాలకుండిన నూతిని పూడ్వవలయునను రీతిగ సంతాన నిరోధముకావలె, జిహ్వేంద్రియ అనిరోధము కావలెననే సనాతనధర్మ వ్యతిరేక శ్వేచ్ఛాభిప్రాయులై అనేక నిర్బంధశాసనములు చేయించ జూచుట రాక్షసకృత్యము. శ్లో॥ "అళీ, వళీ, కర్కట, వేణు, రంభా, వినాశకాలేఫల ముద్భవంతి" అను ప్రకారము మున్ను "అధర్మం ధర్మమితియా మన్యసేతమసావృతః అను గీతావచన ప్రకారముగానున్నూ తుమ్మెదకున్నూ, తేలుకున్నూ, వెుదిరికాయకున్నూ, వెదురుకున్నూ, అరటిచెట్టుకున్నూ, మరణమాసన్నమైననే సంతానము కలుగును. అందుకు వ్యతిరేకముగా మాతృనాశన కాలమాసన్నమగుటను బట్టియే సహజధర్మమును, అధర్మముగాతోచి తమోగుణ ప్రధానులు కొందరు సంతాన నిరోధము చెయ్యవలసినదనిన్ని అందువల్ల స్త్రీలు ఆరోగ్యవంతులు, దృఢకాయులున్నూ అగుదురనే మొదలగు సంగతులు చెప్పుచూ ప్రచారము చేయుచున్నారు. శ్రుతి॥ 'ప్రజాతంతుం మావ్యవచ్ఛేత్సీః' అనగా సృష్ట్యాదినుండి పారంపర్యముగావచ్చు ప్రజాతంతువును తెంచి వేయకుము' అనగా సంతానవిచ్ఛిత్తి చేయకుము. అను ఆజ్ఞాపూర్వకమయిన విధి నిరూపించుచున్నది. దానినిబట్టి శాస్త్రీయవివాహ బంధ

ముతోనున్న స్త్రీ వలన సంతానము కనవలెనని తెలుచున్నది. గాని యొకటి రెండు సంతానములు కనిన పిమ్మట నిరోధించవలయునని విధి యెక్కడను లేదు. లేక అసలే నిరోధించమనే యెడల ప్రజావృద్ధియే కాకపోవును. కొందరి స్త్రీలకు సక్రమమాత్రము ప్రయత్నము లెన్ని జేసినను సంతానము కలుగకుండుటయు, కొందరికి అల్పసంతానము కొందరికి బహుసంతానము కలుగుచున్నది. "ఋణానుబంధ రూపేణ పశుపత్నిసుతాదయః" అను ప్రకారంపూర్వులలో యెందరు జన్మలకు రానైయున్నారో మనము తెలుసుకొన సాధ్యముకాదు గనుక శాస్త్ర విధి ననుసరించి సంగమించుటయే మానవవిధియైయున్నది. అట్లు అందరు శాస్త్రవిధి ననుసరించుచున్నారా అనిగాని అట్లు నిర్బంధముగా నుండ గలరా యనిన, అట్లు ఆచరించువారలే యోగ్యసంతానము బడయుదురు. అశక్తులు యెంతవట్టుకు ఆచరించగలిగిన అందుకు తగినమిశ్రము సంతానమునే బడయుదురు. బహుమంది సంతానము కలుగుచున్నది గదాయని దానిని ఓషధులు మొదలైనవాటిచే నిరోధించుట సాధ్యమగు నని నిష్కర్షగా చెప్పవీలులేదు. ఒకవేళ అట్లు నిరోధించగలిగినను యితర విధమయిన జబ్బులు కొన్ని కలుగకమానవు. సంభోగమును వర్జించినయెడల సంతాననిరోధము కలుగును. సంభోగమును వర్జించ గల దృఢీకృత మనస్కులుండుటయరుదు. ఇంద్రియ లోలురై ఋతు నియమావళులను పాటించక ఆయా ఋతుధర్మము ననుసరించి ఆయా కాలములయందే తప్ప యితర కాలములయందు సంగమించని పశ్వాదుల కంటెను అక్రమముగా సంచరించువారలు సంభోగము వర్జించగలరా? అయినను తాను మొదట ధర్మప్రజావృద్ధికొరకని వివాహము చేసు కొనుట యనుదానికి భిన్నముగా యికముందు, జన్మలకు రావలసిన వారిని రాకుండ నిరోధించినట్టి పాపకారణులగుదురు. సంతానార్థము సంభోగించుచున్న పార్వతి పరమేశ్వరులకు విఘ్నము కలుగజేసిన దోషమువలన శాపగ్రస్తులై దేవతలందరు సంతానహీనులైనను

సంభోగ సౌఖ్యము ననుభవించువారుగ నున్నారు. వారిలో దేవతా భోగ స్త్రీలగు రంభ, వూర్వసి తిలోత్తమ మేనకాదులు నిత్యయవ్వనులై స్వేచ్ఛాసంభోగముల ననుభవించుచున్నారు. వారివలెనే సంతాన నిరోధము చేసుకొనినయెడల చిరకాల సంభోగ సౌఖ్యము లనుభవించ గలమనుకొనుటకూడ అవివేకము గానున్నది. యేమనగా ఈశరీర మున్నూ నిత్యమయినది కాదు. 'స్త్రీణాంయవ్వనమధ్రువం' అనుప్రకారం యవ్వనమున్నూ స్థిరముగా నిల్చునది కాదు. మబ్బువేసినదిగదా వర్షము కురియునని తలంచి చెరువులోని నీరును పోగొట్టినట్లగును.

జ్యోతిశ్శాస్త్రము ననుసరించి పూర్వజన్మయందు చేసుకొనిన సంతాన నాశనకరములగు వివిధములైన పాపములచే సంతాన నాశన మగునని వివరించుటలో అట్టి దోషములలో నొకటియగు క్రూరజంతువు లైన సర్పముల విషయములో శ్లో॥ సర్పసంహార దోషేణ కులక్షయ రంభవేత్, ఏకమాసశిశోర్నా శమేకాబ్దశిశునాశనం। శతద్వయోర్ధ్వ సర్పశ్చతు శ్చత్వారి సంఖ్యకం। అండం సర్పస్య విజ్ఞేయం దోషస్యా దండనాశనే। ఏకాండం నాశనేచైవ ఏకగర్భస్య నాశనం, తాధా సర్పస్యచాండస్య ఏకైకస్య యధాక్రమం -అనుప్రకారం పూర్వజన్మల యందు సర్పములను సంహరించిన దోషముచే కులనాశన మగుననియు ఒకమాసముగల సర్పశిశువును సంహరించిన ఒక సంవత్సరము వయస్సు గల సంతానము నష్టమగుననియు, రెండు మాసముల సర్పశిశువును సంహరించిన రెండు సం॥రముల వయస్సుగల సంతానము నష్టమగునని యు యిట్లూహ్యంబులు. సర్పము రెండువందల నలుబదినాలుగు గ్రుడ్లు పెట్టుననియు అట్టివానిలో యెన్నిగ్రుడ్లను నాశనము చేసియుండిన తన సంతానములో భార్యకు అన్ని గర్భస్రావము లగుననియు, అదిఒక జన్మలో పూర్తికాని యెడల కొన్ని జన్మలవరకు అనుభవించవలయు ననియు మొదలైన సంగతు లున్నవి. వాటినిబట్టి చూడగా క్రూరజంతు వగు సర్పాండనాశన దోషముకే ఘోరమగు యింత పాపానుభవమగు

చుండగా సంతాన నిరోధము చేసియుండి సంభోగ సౌఖ్యము మాత్రమే యనుభవించ కోరువారికి అన్నిజన్మలలో నుత్తమమయిన మనుష్య జన్మకారణ బీజమగు శుక్ల రజోస్థలనరూపమయిన యెన్ని భ్రూణ హత్యలు చేసియుండి యెట్టిపాపము అనుభవించవలయునో నిర్ణయించ సాధ్యముకాదు గనుక ఘోరపాపమున్నూ రాక్షసకృత్యమునగు సంతాన నిరోధము చేయుట కూడదు. శ్లో॥ ఆహార నిద్రాభయమైథునాని సామాన్యమేతత్ పశుభిర్నరాణాం । జ్ఞానీ నరాణా మధికో విశేషః జ్ఞానేన హీనపశుభిస్సమానః॥ అనగా ఆహారము, నిద్ర, భయము, మైథునము, వీటియందు కోరిక, మనుష్యులకున్నూ పశువులకున్నూ సమానముగానే యుండును గాని విశేషమేమనగా వాటివాటియందు యుక్తాయుక్త జ్ఞానముతో సంచరించు మనుష్యులు యోగ్యులుగా నున్నారు. అట్టి జ్ఞానముయుండక స్వేచ్ఛా ప్రవర్తకులగు వారలు పశువులతో సమానమగుదురనియు ఉత్తర గీతావచన మున్నది.

అస్పృశ్యులగు చండాలాదులు పవిత్రమగు దేవాలయములో ప్రవేశించ గూడదనుటగురించి.

యీ విషయములో విమర్శించుటలో (1) దేవాలయములు అనగా నెట్టివి (2) అస్పృశ్యజాతులు అనగా నెట్టివి (3) అట్టి అస్పృశ్య జాతులు పవిత్రదేవాలయములలో ప్రవేశించకూడునా అను హంశములు వకదాని తర్వాత నొకటి విమర్శనీయములుగా నున్నవి.

(1) దేవాలయములు అనగా నెట్టివి. దేవాలయములలో కొన్ని అనాదిగా పేర్కొనబడిన శ్రీకాశీ మొదలయినవి స్వయంవ్యక్తములనియు గురువాయూరు మొదలయినవి కొన్ని దేవతా ప్రతిష్ఠితములును కొన్ని మహాఋషిప్రతిష్ఠితములును కొన్ని మనుష్య ప్రతిష్ఠితములును మొదలయినవి వకదానికంటె వకటి న్యూనతేజోశక్తి కలవిగా నున్నవి. అవి ప్రతిష్ఠించినవారి తపోశక్తిని బట్టి న్యూనాధిక తేజోవంతములుగా నున్నవి. ఏయే దేవాలయములు ఎవరు ప్రతిష్ఠించి

ష్టాపన్నను శ్రుతి స్మృతి, పురాణ, ఆగమశాస్త్ర విధులచే ప్రతిష్ఠించిన స్థానిక దేవాలయములుగా నెన్నబడును. తదితరములు దేవాలయములుగా పరిగణించబడవు. అట్లు ప్రతిష్ఠించబడు దేవాలయములు సగా అధమము త్రిరాత్రమైనా దీక్షచేసి ఆయా సమయముల యందు లభించువారిలో యోగ్యులయిన బ్రాహ్మణులను నియమించి ఆయా దేవతామూర్తి స్థిరీకరణార్థమున్నూ, అందుకు సంబంధించిన యితర పరివార దేవతాదుల యొక్కయున్నూ, మంత్ర జపయంత్ర తంత్రములచే దేవతా సాన్నిధ్యము, లేక పవిత్ర తేజస్సును లేక ఈశ్వరశక్తిని కలుగజేసి ఆయా దేవతా మూర్తులను శాస్త్రపద్ధతిని ప్రతిష్ఠించ బడియున్నవి. అట్లు ప్రతిష్ఠించిన వాటి యందు ఆయా దేవతా మూర్తివంతము లేక పవిత్ర తేజస్సును కలదని శ్రుతి, స్మృతిపురాణ ఆగమశాస్త్ర దృష్టమేగాని యెవరికిన్ని దృష్టిగోచరముగాదు. అట్టి శ్రుతి, స్మృతి పురాణ ఆగమశాస్త్రాదుల యందే అస్పృశ్యజాతులు దేవాలయములలోపల ప్రవేశించగూడదని విధించిన ప్రకారము వర్తించకయున్నా వాటియందు బొత్తుగానమ్మకము లేనివారున్నూ, అయిన అస్పృశ్యజాతులకు అవి దేవాలయములే కాక పోవలసి యుండును. అట్టిస్థితిలో ఆయాదేవాలయములలోనికి వెళ్ళి ఆయా దేవతామూర్తులను దర్శించకోరుట నిష్ప్రయోజనమే గాక వాటి పవిత్రతకుకూడా భంగము కలుగజేసినవారగుదురు. మరిన్ని శివాలయముల లోనికి వైష్ణవులును, విష్ణ్వాలయములలోనికి శైవులును, ప్రవేశించరు. కొన్ని దేవాలయములలోనికి అర్చకులేతప్ప యితర బ్రాహ్మణులు సగా ప్రవేశించరు. యిట్టి ప్రవేశార్హతానర్హతలు బ్రాహ్మణులలోనే కలిగి యుండగా తదితరులున్నూ అస్పృశ్యజాతులున్నూ తమ్మును దేవాలయములలోనికి రానివ్వలేదని నిందించుట న్యాయముకాదు.

(౨) అస్పృశ్యజాతులనగా నెట్టివి. అస్పృశ్యులు అనగా తాకుటకు తగనివారని యర్థము. వారలు సృష్ట్యాదినుండి యిప్పటివరకు

పారంపర్యము అస్పృశ్యులుగా యేర్పడి గ్రామ బహిః ప్రదేశముల యందు నివసించుటయు, వారలు తమ అస్పృశ్యత నివారించుకొను యిష్టము కోరుచుండుటయు కారణములచే చిరకాలానుభవముగ అస్పృశ్యులుగా నున్నారనుట నిర్వివాదాంశము. వీరలను గురించి యిదివరలో వ్రాయబడియున్న అస్పృశ్యతాంశములువలన తెలియ గలదు. మరియు పరాశరుడు శ్లో॥ ఆసనాచ్ఛయనాద్యానాద్భాషణాత్, సహభోజనాత్ సంక్రమంతిహి పాపాని తైలబిందుమివాంభసి॥ అనగా యేప్రకారము నీటిమీద తైలబిందువు వేసినయెడల శీఘ్రముగా అంతటా వ్యాపించునో అదేవిధముగా కలసి కూర్చుండుటయు, పరుండుటయు, నడచుట, మాటలాడుట, కలసి భోజనము చేయుట అనువీటివలనవకరిపాపము వకరికి సంక్రమించు ననియు చెప్పియున్నారు. తమకు అన్నివిధముల నుపచరించు భార్యను సగా బహిష్టు అగుట తోడనే శాస్త్ర మర్యాద ననుసరించి దూరముగా నుంచు చుండుటచే చండాలురయందలి అస్పృశ్యత ద్వేషమూలకము అనతగదు.

అయినను "ఆచార భ్రష్ట దేహానాం భవేద్ధర్మ పరాఙ్ముఖః" అనునట్లుగా యిదివరకే ఆచారభ్రష్ట దేహులయిన అస్పృశ్యత పాటించని వారలు కొందరు వాదించు విధమేమనగా బ్రహ్మభావమునందు దృఢీకృత మనస్కులగుటకుగాను వదలవలసిన కర్మలు యేవియో బోధించినట్టి భ॥ గీ॥ 5 అ॥ కర్మసన్న్యాసయోగములో చెప్పబడియున్న 18 శ్లో॥ విద్యా వినయ సంపన్నే బ్రాహ్మణే గవిహస్తిని, శునిచైవ శ్వపాకేచ పండితాస్సమదర్శనః॥ అనగా ఉత్తమ, మధ్యమ, అధమ నిర్ణయక్రమముగాను, హరించబడి యున్న విద్యా వినయ సంపన్నుడైన బ్రాహ్మణునియందును, గోవుయందును, ఏనుగుయందును, కుక్కయందును, కుక్కమాంసము సగావండి తినునట్టి స్వభావముగల చండాలుని యందును, పండితులు బ్రహ్మమును దర్శించు వారగుదురు. అనునట్టి అర్థమునకు వ్యతిరేకముగా యిక్కడి సమశబ్దమునకు బ్రహ్మపరముగా

నర్థము చెయ్యక సమానము అని అర్థము చెప్పుదు పై వాటి అన్నిటి యందు పండితులు స్పర్శాది భేదములేక శ్వపాకాదులతో సమానముగా వర్తింతురనియు అట్టి భేదము నెంచువారలు పామరులేననియు విపరీతముగా వాదము చేయుచుందురు. అది యేమాత్రము యోగ్యము కాదు. అట్టివారి వాదము ప్రకారమైనను అవి అన్నియు యే యే విషయములలో సమానములో యోచించ తగియున్నది. వాటివాటి శబ్ద, స్పర్శ, రూప, రస, గంధంబులలో వేటియందును సమానములు గాక వివిధ భేదములు గలిగియున్నవి. ఆహార విహార జల పానాదుల యందును, శరీరబలమునందును సమానములు గావు. వాటిలో గోవు వలన సంభవించు పంచగవ్యములు అనగా పాలు, పెరుగు, నెయ్యి, మలము, మూత్రము అతి పవిత్రములుగా అనుభవించునట్లు; కుక్క మొదలగు తక్కిన వాటిని అనుభవించుటకు అయోగ్యములు, అపవిత్రములు, నిషేధయులుగా నున్నవి. ఏనుగు దంతములు శల్యములు గ్రహించునట్లుగా తక్కిన కుక్క మొదలగు వాటి శల్యాదులను యెవరును గ్రహించరు. పరిశుద్ధము చేసిన గోచర్మమువలె తక్కినవాటి చర్మములుపయోగించవు. ఏనుగును స్పర్శించుటలో మనుష్యాదులకు ప్రాణాపాయము రాజాధిరాజులు వాహనముగా నుపయోగించు ఏనుగువలె తక్కినవి ఉపయోగించవు. యికను వేటియందో సమానముగా నెంచుదురో వూహించజాలము. యెవరికిన్ని దృష్టిగోచరముగాని అన్నిటి ఆత్మలు సమానమేనని చెప్పుచు అంతమాత్రముచే వాటి వాటి శుక్ల శోణితములచే జన్మించి పరిశుద్ధాపరిశుద్ధములు పవిత్రా పవిత్రములు ప్రత్యక్షముగా కనిపించుచున్న వాటివాటి దేహములన్నియు సమానము అనుట అవివేకము లేక నిజముగా అట్టి దృష్టికృతులైన వారలు పైవాటిలో నిదే యగు కుక్కనుగాని యే యితర విగ్రహమును గాని భక్తి శ్రద్ధలతోను, స్పర్శాదులతోను, ఆరాధించక తిరిగి చంచల మనస్కులై బ్రాహ్మణాదులను తాకుటకున్నూ వారి

చేతనే ప్రతిష్ఠించబడిన పవిత్రమైన దేవాలయములలో ప్రవేశించుటకున్నూ, అస్పృశ్యజాతులను ప్రవేశపెట్టుటకున్ను యత్నించుట ద్వేషమూలమనుటకుసందేహము లేదు. పైనవివరించినశ్లోకార్థమునువివరముగా రూఢియగునట్లు బ్రహ్మభావమునందుమనస్సునుదృఢీ కృతముగానిల్పుటను వివరించినట్టి భ. గీ. 6 అ. ఆత్మ సంయమ యోగములో 29 శ్లో॥ సర్వభూతస్థ మాత్మానంసర్వ భూతాని చాత్మని। ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః॥ అనగా సర్వభూతములయందు తనను తనయందు సర్వభూతములను యోగయుక్త మనస్సు గలవారలు అంతటను బ్రహ్మభావముతో చూచుచుందురు అని యున్నది గనుక అట్టి బ్రహ్మభావముతో వాటి వాటిని దర్శించుటయందు మాత్రమే సమానములుగాని తక్కిన స్పర్శాదుల వేటియందు సమానములనుటకు వీలు లేదు. అట్లు బ్రహ్మజ్ఞానులు మాత్రమే దర్శించగలుగుదురు గాని సామాన్యులందరికి శక్యముకాదు. అట్టి బ్రహ్మజ్ఞానులు ప్రపంచ విషయమైన అన్నికర్మలయందును విముఖులుగానే యుందురు. అయినను అట్టి వారితో సామాన్యులందరు పోల్చుకొనకూడదు. గనుక జన్మచేతనే జాతి నిర్ణయము అనుటలో అస్పృశ్యజాతులు పారంపర్యక్రమాగతమైన జన్మచేతనే అస్పృశ్యులుగా నున్నవారనుట నిర్వివాదాంశము.

(3) అట్టి అస్పృశ్యజాతులు పవిత్ర దేవాలయములలో ప్రవేశించకూడునా ? అనునది విమర్శించ బడుచున్నది. అస్పృశ్యజాతులు చాతుర్వర్ణ్యులకు స్పర్శకు అర్హులు కారనియు, వారలయందు దుష్ట తేజస్సు కదలనియు, వివరించియుంటిని. దేవాలయములు పవిత్ర తేజస్సుకలవనియు, వాటిపవిత్ర తేజస్సునకు భంగము లేకుండునట్లుగా ఆయాజాతులకు తగిన శాస్త్రబద్ధదూర వ్యవస్థతతో దర్శించ వచ్చును. అట్లు శాస్త్రబద్ధులు గాక అస్పృశ్యులు దేవాలయములలో ప్రవేశించిరేని వారికి పుణ్యము లేదుసరేకదా, విశేష పాపము సంభవించును. ధర్మసింధువు వృద్ధమనుస్మృ శ్లో॥ గర్భాగారాద్బహి స్థిత్వ తథా ప్రాకారాత్తోంతతః। చండాలాన

నా త్సద్యః ద్దేవోద్బింబా త్కలాయతే॥ అనగా చండాలురు దేవాలయ ములలో ప్రవేశించి గర్భగృహమునకు వెలుపలనుండి దేవుని చూచి నను దేవతా బింబమునుండి దేవతా సాన్నిధ్యము తొలగిపోవును. అని యున్నది. కారణాగమము ప్రాయశ్చిత్తకాండములో శ్లో॥ రుద్రస్యవా థవిష్ణోర్వా ప్రాకారాభ్యంతరేయది। రజస్వలావధూశ్చైవ చండాలస్య సమాగతః। తతో గ్రామోత్సవే హస్త శతాభ్యంతరతోయది। తద్దేశస్య కళాహానిః రాజ్ఞో మరణమేవచ॥ తద్గ్రామస్యక్షయం ప్రోక్తం సస్యానాం నాశనంధ్రువం॥ అనగా శివ విష్ణు దేవాలయముల ప్రాకార ముల లోపల రజస్వల అయిన స్త్రీగాని చండాలుడుగాని, ప్రవేశించి ననూ, గ్రామోత్సవము లందు 50 గజముల దూరముకు లోపుగా వచ్చిననూ ఆదేవతకు కళాహానియు గ్రామమునకు, పంటలకు; రాజు నకు కీడు సంభవించుననియు మొదలయిన శాస్త్రస్పష్టములు అనేక ములు గలవు. గ్రంథ విస్తర భీతిచే విరమించడమయినది. అంత మాత్ర ముచే చండాలాదులకు దేవతా దర్శనము కూడదనికాని, పుణ్యము సంపాదించు కొనగూడదని కాని శాస్త్రములయందు విధించలేదు. ఏమనగా కారికావృత్తి నీలకంఠాచార్య సంగృహీతము శ్లో॥ వైశ్యా నామపి శూద్రాణాం భద్రమంటపసేవితం। యితరేషాం తువర్ణానాం గోపురంతు విధీయతే। చండాల పతితాదీనాం గోపురాద్బహిరేవహి। అనగా వైశ్యులు శూద్రులు భద్రమంటపమునందుండి దేవుని సేవించ వలెను. చండాలురు పతితులు మున్నగువారు గోపురమునకు వెలు పలనుండియే స్వామిని సేవించవలెను. యిదివరలో చెప్పిన ప్రకారం గ్రామోత్సవములందు 50 గజముల దూరములోనుండి స్వామిని సేవించ వలెను. ఒక ప్రభువును దిగువ ఉద్యోగులున్నూ, ప్రజలున్నూ యెట్టి తారతమ్యతతో దర్శించుదురో అట్లే దేవుని దర్శించు వ్యవస్థలున్నూ యేర్పరచబడినవి. 'శ్రీశైల శిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే' అను ప్రకారము బ్రాహ్మణాది చాతుర్వర్ణులు నగా గోపుర దర్శనము

చేతనే పునర్జన్మ లేదని యున్నది. అట్లు శాస్త్రమర్యాద నతిక్రమించుట చండాలురు మొదలయినవారలు దేవుని సేవించిన యెడల తక్కిన వారితో పాటు దేవతానుగ్రహము కలుగుననియు అవి దేవాలయములుగా ప్రతిష్ఠింపబడిన శాస్త్రములలోనే విధించబడియుండగా శాస్త్రయుక్తి అనుభవములకు విరుద్ధముగాను దేవాలయ ప్రవేశము జేసెదమను అస్పృశ్యజాతులను వారిని దేవాలయములలో ప్రవేసింపచేయుటకు ప్రయత్నించువారును శాస్త్ర నమ్మకము లేనివారుగా నున్నారు.

అట్టి శాస్త్రనమ్మకము లేనివారి యోచనకు అవి దేవాలయములే కావని గూఢాభిప్రాయముతో నున్నట్లు యెంచదగియున్నది. అట్లు శాస్త్రనమ్మకములేని అస్పృశ్యజాతులు మొదలగువారు తమకు దేవతా భక్తియున్నట్లు నటించుచూ దేవాలయములలో ప్రవేశించుటకు సిద్ధపడుట విచారించగా పవిత్ర దేవాలయములను అపవిత్రత చేయుటకున్నూ బ్రాహ్మణాది చాతుర్ వర్ణ్యులను తాకి అపవిత్రత కలుగ చేయుటకు మాత్రమే చేయ పన్నుగడగాను అక్రమ చర్యగాను ఉన్నది. ఏమనగా ఆయా దేవాలయములు కట్టించి ప్రతిష్ఠించిన వారలు అస్పృశ్యజాతులు దేవాలయములలో ప్రవేశించ కూడదను నమ్మకముతో మండి తదాది యిప్పటివరకు జరుగుచున్న వారి అభిప్రాయములకు వ్యతిరేకముగా జరిగించుటకు యిప్పటి ధర్మకర్తలకున్నూ అధికారములేదు. ఒకవేళ ఆదేవాలయములు ప్రతిష్ఠించిన వారలె యిప్పుడు ధర్మకర్తలుగా నున్నను మొదట యెట్టిశాస్త్ర నియమములకు లోబడి ప్రతిష్ఠించిరో దానికి విరుద్ధముగా యెప్పుడు అస్పృశ్యజాతులను ప్రవేశ పెట్టుటకు వారికిన్ని హక్కులేదు. ప్రభుత్వము వారున్ను ఆయాధర్మములు పూర్వము నిర్దేశించబడిన పారంపర్య క్రమాగతమైన హక్కులు కాపాడి పాలించుటే న్యాయము. అస్పృశ్యజాతులు దేవాలయ ప్రవేశమును గురించియు అస్పృశ్యతా నివారణ మొదలగు వాటిని గురించియు బిల్లులు పెట్టువారును అట్టివాటిని

ఆమోదించుటకు సిద్ధపడువారున్నూ సనాతనులుగారు. కేవల సనాతన ధర్మవిరోధులగు ఆర్యసమాజ, బ్రహ్మసమాజ, తత్వజ్ఞాన సమాజాదు లలో గూఢముగా చేరియుండి పైకి సనాతనులమని నటించుచూ సనాతన ధర్మ విధ్వంసకులుగా నున్నారు. శాశ్వతమగు మతవిషయమైన చర్చలు ఓట్లమీద పరిష్కరించబడుట న్యాయముకాదు. అట్లయినను యితర మతస్థుల ఓట్లమీద పరిష్కరించ బడుట కేవలంఅన్యాయము. సదా ఇంద్రియ నియమములనే బోధించు సనాతన ధర్మ ప్రచారకుల ఓట్లధికమై ఆప్రకారము వర్తించవలసిన విధి యేర్పడిన యెడల ఇదివరకే ఇంద్రియ లోలురై సంచరించు తక్కిన సమాజముల వారికి యెట్టి ప్రాణసంకటముగా నుండునో అట్లే యితర మతస్థుల ఓట్లధికమై ఆప్రకారము వర్తించవలసి యుండిన యెడల సనాతనులకు కూడిరాని ఘోరకష్టము నష్టము సంభవించునని గ్రహించక పోవుట యెట్టి అహింసా సిద్ధాంతమో నిర్ణయించ సాధ్యము కాదు. సనాతన ధర్మాధారములగు శృతి, స్మృతి, ఆగమ శాస్త్రాదులకు విరుద్ధముగా ఓట్ల నిచ్చుటకు సిద్ధపడువారు నేతిబీరకాయ యనునట్లుగా సనాతనులమని చెప్పుకొనుట మోసకృత్యము. నిజమైన సనాతన ధర్మాభిమాని శాస్త్ర విరుద్ధముగ ఓట్ల నివ్వడు. సర్వజనామోదకుల మని చెప్పుకొను కాంగ్రెసువారలు సర్వజనాభిప్రాయమునకు విరుద్ధములగు దైవశాసన రాజశాసన నోల్లంఘునాది అక్రమ చర్యావ్యామోహిత భ్రష్టులైన వారలలో కొందరు ప్రస్తుతము నిర్వాహకులుగ నుండ జాలక అస్పృశ్యజాతులను బలాత్కారముగా ప్రోత్సహించి. మీకు మహోపకారము చేసెదమని భ్రమింపజేసి దేవాలయ ప్రవేశమని అస్పృశ్యతా నివారణమను మొదలైనవి అనేకములు కల్పించి ప్రజా ప్రభుత్వ వైషమ్యములు దెచ్చిపెట్టుచున్నారు. ఇందువల్ల ఐకమత్యసాధనముగాని అస్పృశ్యజాతులకు కలుగు ప్రయోజనముగాని యేమియు్ని లేదు. వారలనుద్ధరించెదమను నెపముచే వసూలుచేయునట్టిలక్షలకొలది

చందాద్రవ్యమును తాము స్వేచ్ఛగా అనుభవించుట మొదలగు దుర్వినియోగము చేయుట ద్రోహకార్యముగా నున్నది. శాస్త్రయుక్తి అనుభవములకు విరుద్ధముగా అనాదినుండి లేని హక్కులను స్థాపించు కొనగోరువారు అస్పృశ్యజాతులుగా నున్నారు. అనాదినుంచియున్న పారంపర్య క్రమాగతమైన హక్కులను యథాస్థితిగా నిల్పుకొనగోరి ప్రయత్నించువారు సనాతనులుగా నున్నారు. ఈ రెండిటిలో యేది సహజధర్మమో పాఠకులే గ్రహించగలరు. యెన్నివిధముల యోచించి నను సనాతన ధర్మమును ననుసరించి అస్పృశ్యజాతులకు పవిత్రమగు దేవాలయములలో ప్రవేశించుటకు యోగ్యత కలుగదు. ఇట్టి శాస్త్ర, యుక్తి అనుభవములకు విరుద్ధములగు కారణములు కల్పించుకుని అస్పృశ్యులు సనాతనులను ద్వేషించుట భావ్యముకాదు. పాపము శాంతించుగాక!

తే॥ కసవుచే నీటిచే మోదకలనచేత । బ్రతుకు మృగమీన సజ్జన ప్రకరమునకు । శబర కైవర్త సూచక జనులు జగతి । కారణము లేని పగవారు గాదె తలప॥

హింసా జీవనవిధిలో సనాతనధర్మ నిర్ణయము అను అహింసా సిద్ధాంతము.

మనుష్యాదులచే చేయబడు వివిధములైన హింసలు యెవియో పూర్ణముగా విమర్శించిన పిమ్మటనే అహింసా సిద్ధాంతము చెయ్యదగి యున్నది. హింసయనగా యెనుబది నాలుగులక్షల జీవరాసులలో యే ప్రాణికిగాని చేతిచేనైనను చేతిలో ధరించబడు ఆయుధాదులచేనైనను భక్షణార్థము నోటిచేనైనను కాలిచేనైనను దేహముచేనైనను కఠినముగా స్పర్శించుట మూలముగా మరణముగాని మరణతుల్యమైన బాధనుగాని కలుగ చేయుటయై యున్నది. మనుష్య కృతములగు హింసలలో జ్ఞాన కృతములు అజ్ఞానకృతములు అని ద్వివిధములుగా నుండును. అజ్ఞానకృతములు యేవనగా మనకు తెలియకుండ నడచు నప్పుడును, పరుండు

సత్వాద్యును యితర యేవనులైనను చేయునప్పుడు ప్రమాదముచే క్రిమి కీటక జంతుమనుష్యాదులు మరణించుటయు లేక మరణతుల్యమైన బాధనొందుటయు నైయున్నది. యికను జ్ఞానకృతములైన హింసలు. అనగా ప్రత్యక్షముగా తెలిసియుండియు చూచుచుండియు అనేక ప్రాణులకు మరణమును కలుగజేయుటయు లేక మరణముకంటె అధిక బాధను కలుగజేయుటయునై యున్నవి. వాటివాటి వివరమేమనగా మనుష్యనివాసార్థము గృహనిర్మాణాదులయందు భూమిని త్రవ్వుట చెట్లునరకుటలో గతించు అనేక క్రిమికీటకాదులున్నూ, దేహరక్షణార్థము శత్రు, సర్ప, వృశ్చిక, వ్యాఘ్ర, పిపీలిక, మశక, మత్కుణాదులనున్నూ మనుష్యోపయోగముగానున్న ద్రవ్య, ధాన్య, రక్షణాదుల కొరకు చోర క్రిమి, కీటక మూషకాదులనున్నూ, దేహపోషణార్థము ఓషధులు బీజములు, పశుపక్షిమృగాదులను భక్షణమూలముగానున్నూ వ్యవసాయ దార్లు మొదలయినవారలు భూమిని దున్నుటకు బండ్లు లాగుటకు మొదలగువాటికి వృషభ అశ్వాదులనున్నూ ధాన్యాదులు మొదలగు ఆహారపదార్థములు పండించుటలో భూమిని నాగలితో దున్ననపుడున్నూ, లేక త్రవ్వినపుడున్నూ, లెక్కపెట్టలేని పిపీలిక, క్రిమికీటకాదులున్నూ, సస్యరక్షణలో అనేకక్రిమి, పక్షి, వానర, శూకరాదులున్నూ అట్లుపండించిన ధాన్యము ఆహారార్థ ముపయోగించుటలో ఖండినీ, పేషిణీ, చుల్లీ, ఉదకుంభీచ, మార్జని, అనగా వాటిని తరుగుట, నూరుట లేక దంచుట, ప్రొయ్యిమీద నుడుకబెట్టుట, నీళ్ళకొడవలుంచుట, ఊడ్చి చల్లుట, అను ప్రతిదినమున్నూ సంభవించు పంచసూనదోషములనున్నూ ఆహారము పచనానంతరము అన్నాదికముభుజించుటలోగా దాని రక్షణకొఱకు పిపీలిక, మార్జాల, శునక, వాయసాదులనున్నూ, ప్రాణాపాయకరములగు విషూచి, మశూచి మొదలగు రోగరూప బాధితశ్వాసకత్తులకు ప్రాణాపాయము తప్పించుకొనుటలో భూతాది శక్తులు మొదలగువాటిని జాతరలందును యితరకాలములయందును

బలిరూపముగానున్న రాజులు రాజ్యరక్షణార్థమున్నూ, శిష్టరక్షణ్కు, దుష్టశిక్షణార్థము యుద్ధములయందు అనేక నరాశ్వగజాదులనున్నూ గోబ్రాహ్మణ రక్షణార్థము వేటలయందు వ్యాఘ్రమృగాదులనున్నూ ప్రపంచభోగములకంటె అనేకరెట్లు యోగ్యమయినట్టిన్ని ఈశ్వరాజ్ఞా రూపములగు శ్రుతి స్మృత్యాదులలో విధించిన ప్రకారము దార్ బ్రాహ్మణ్య నివృత్తికారకమున్నూ ప్రజాకామ, భూతికామ, శత్రుజయాది సాధనార్థముగానున్న వివిధయజ్ఞాదులయందు పశ్వాదులను వధించుటయున్నూ, జ్ఞానకృతములైన అసంఖ్యాతములగు జీవహింసలుగానున్నవి. జీవహింసాపూర్వక కేవల మాంసాహారముచేతనే జీవించు వ్యాఘ్ర, జంబుక, సర్ప, వృశ్చిక, మండూక, బకాదులు అనేకములు కలవు. పైన వివరించిన అనేకవిధములయిన హింసలలో జాతరలందుగాని, యజ్ఞములయందుగాని, జరుగు అత్యల్పహింసల నాక్షేపించుటయేగాని తక్కిన పైన వివరించిన హింసలలో వేటనిన్ని నాపుజేయుటకు ఎట్టి దయామయునికైనను శక్తిచాలదు. ఎందుచేతననగా శ్లో॥ ప్రాణస్యాన్నమిదం సర్వం ప్రజాపతిరకల్పయత్ । స్థావరం జంగమంచైవ సర్వం ప్రాణస్య భోజనం॥ అను మను వచనానుసారము ఈ ప్రపంచములో స్థావరజంగమాత్మకములైన పదార్థములన్నియు ప్రాణులకు ఆహారముగా బ్రహ్మచే కల్పింపబడియుండెను. మరియు ప్రాణి సమూహములో పుణ్యప్రాణులు క్రమముక్తినందునట్టి, అర్చిరాదిమార్గము అనిన్ని పాప తారతమ్యమునుబట్టి తిరిగి అనేకసార్లు జన్మించుచుండు అనేక జీవులకు ధూమాదిమార్గము అనిన్ని కలవు. అందులో ధూమాది మార్గము ద్వారా క్రమక్రమముగా జన్మలకువచ్చు జీవులు చంద్రలోకమునుంచి శృతి॥ ఛాందోగ్యోపనిషది పంచమ ప్రపాఠకం దశమఖండః పంచమ షష్ఠ అనువాకః॥ తస్మిన్ యావత్సంపాతముషిత్వాథైతమేవాధ్వానం పునర్నివర్తంతే యథేత మాకాశ మాకాశాద్వాయుం వాయుర్భూత్వా ధూమోభవతి ధూమోభూత్వా అభ్రంభవతి॥౫॥ అభ్రంభూత్వా మేఘో

భవతి మేఘో భూత్వా ప్రవర్షంతి । త ఇహ వ్రీహియవా ఓషధివనస్పతయస్తిల మాషా ఇతి జాయంతేఽ వైఖలు దుర్నిష్ప్రపతరం యోయో హ్యన్నమత్తి యో రేతస్సించతి తద్భూయ ఏవ భవతి॥౬॥ అను ప్రకారము ధూమాదిమార్గములో తిరిగి చంద్రలోకమునుంచి జన్మలకు వచ్చు జీవులు ఆకాశములోను ఆకాశమునుంచి వాయువులోను ఆ వాయువు ధూమముగాను, ఆ ధూమము మేఘముగాను, ఆ మేఘము ఉన్నతప్రదేశములయందు వర్షించుటచేతను వర్షధారా రూపముగా పడి జీవులు శేషకర్మను అనుభవించుట చిత్ర విచిత్ర పరిణామస్వరూపముగా నుండును. గనుక యిందువలన వర్షధారా రూపముగా పడిన ఉదకములో మన దృష్టికి కనుపించని అనేక ప్రాణులు కలవని తేలుచున్నది. అంతట ఆజీవులు వ్రీహి, యవాదిఓషధులు, వనస్పతులు, తిలలు మాషములు, మొదలైనవిగా పుట్టును. యింకను అధికపాపము జేసిన జీవులు పర్వతములమీదను, చెరువులు, నదులు మొదలగు వాటిలో వర్షించిన్ని సముద్రములో కలిసిన్ని అందులోని జలచరములచే త్రాగబడి సముద్రములో అనామకములై తిరిగి మేఘములద్వారా వర్షింపబడుచు కొన్ని శిలలు మొదలగు వాటియందు వర్షించి అనామకములై నశించుటయు జరుగును. వ్రీహ్యాది జన్మలుగా వచ్చుటకూడ దుస్తరమై కొన్ని మృగ, సర్ప, వృశ్చికాదులచే దావబడి అపాత్రజన్మలు కలుగును. వీర్యహీనులయిన బాలులు నపుంసకులు మొదలగు వారిచే దావబడి నశించుటయు తుదకు రేతోరూపముగా పరిణమించి మనుష్యదేహము నొందుట దుర్లభముగానుండును. కాకతాళీయన్యాయముగా వ్రీహియవాది భక్షణరూపముగా మనుష్యరేతస్సుగా పరిణమించి యెట్టివారల రేతస్సు స్త్రీలయందు ప్రవేశపెట్టబడునో అట్టియాకృతిగలవారలుగా జన్మించుదురు. జీవశక్తిగల అట్టి పురుషరేతస్సువలన గర్భోత్పత్తి కలిగి కర్మానుసారముగా ఆయాయోనులయందు జన్మలు కలుగుచున్నవి. వ్యవసాయదారుడు తరిమెరిగి బీజము నాటునట్లు అట్టి రేత

స్సును గర్భోత్పత్తికాదగిన ఋతుకాలములు కనిపెట్టి స్వభార్యయందు సత్సంతానార్థము వుంచుటకు ప్రయత్నించవలెను. అట్లు స్వభార్యయైనను స్వేచ్ఛగా యితర కాలములయందు సంగమించినయెడల జీవోత్పత్తి కాదగిన రేతస్సు అను బీజమును వ్యర్థము చేయుటచే భ్రూణహత్యా దోషము సంభవించును. అనగా మనుష్యోత్పత్తి కాదగిన రేతస్సును వ్యర్థపరచుటయును హింసాదోషమునకు పాత్రుడగును. ఒకవేళ అట్టి రేతస్సును. కామాధిక్యముచే యితర నీచ యోనులందుగాని వియోనులయందుగాని వుంచుటచేతకూడ ఆజీవుల్లను హింసించుటయే యగును. శ్లో॥ అశ్వమేధికే॥ శూద్రాయోనౌపతద్బీజం హాహా శబ్దం ద్విజన్మనః। కృత్వాపురీషగర్తే షుపతితోస్మీతిదుఃఖితః మామధః పాత యన్నేష పాపాత్మా కామమోహితః అధోగతిం వ్రజేత్క్షిప్రమితిశప్త్వాపతేద్ధృవం॥ శూద్రాది నీచయోనులయందు రేతోబీజరూపజీవుడు పడుటలో హాహాయని దుఃఖించుచు కామమోహముచే పాపాత్ముడు నన్ను అమేధ్యపుగోతిలోపల వేయుచున్నాడు గనుక వీడు వెంటనే అధోగతినొందుగాకయని శపించును. పైనవుదహరించిన సంగతులవల్ల జీవుల కుండుజన్మపరంపరలు సూచనగా తెలుసుకొనుటచే జీవహింసచేయకుండ జీవించుట సాధ్యముకాదనియు అన్నిప్రాణులు జీవిని జీవి భక్షించుట మూలముగా జీవించక విధిలేదనియు కనిపించుచున్నది. ప్రపంచభోగములున్నూ, స్వర్గాదిభోగములున్నూ వర్జించి కేవల జన్మరాహిత్యమునకు ప్రయత్నించు బ్రహ్మజ్ఞానులైన సన్యాసులునుగా యేవిధమైన జీవహింస చెయ్యకుండా ఈ ప్రపంచములో నటించలేరనిస్పష్టపడుచున్నది. ఇట్టిస్థితిలో ఇహపరభోగములను కోరు సంసారులు యేవిధమయిన జీవహింస చెయ్యకుండ జీవించలేరని వేరే చెప్పవలయునా? గనుకనే అన్నిప్రాణులు హింసాజీవన విధిలోనివే యనవలసి వచ్చినది. ఈశ్వరాజ్ఞారూపములగు శ్రుతిస్మృత్యాదులలో విధించిన ప్రకారము యజ్ఞముల యందును జేయు ఛాగాదిపశువధయున్ను వేదాధికారములేని

శూద్రాదులకు ఆగమశాస్త్రాదులలో విధించినప్రకారము కాళీ మొదలగు క్రూరశక్తులను ఆరాధించుటలోనున్ను జాతరలందు గ్రామ దేవతలు మొదలగు క్షుద్ర దేవతలను ఆరాధించుటలోను వారి వారికి ప్రీతికరములగు మధుమాంసాదులను నివేదించుటయు పశ్వాదులను బలిరూపముగా వధించుటయు సనాతనాచారముగా నున్నది. యిదివరకు వివరించియున్న స్వేచ్ఛాహింసాపూర్వక జీవనవిధిలో యజ్ఞముల యందును జాతరలు మొదలగువాటియందును జేయుబడు పశ్వాదిహింసలు యెట్టి స్వల్ప దోషముగ నుండునో యితరులందరు స్వేచ్ఛగా జేయు అసంఖ్యాతములగు హింసలలో ఈశ్వరాజ్ఞానుసారము జేయు హింస యెట్లు దోషముగలదగునో గ్రహించ లేనివారు పామరులను భ్రమింప జేయుటకు పైకి పరమదయాళువులవలె నటించుచు సనాతనులను పరిహసించుట యెట్లున్నదనగా క॥ కరచరణంబులుగలిగియు। కరచరణవిహీనుచేత కడుదుర్బలుడై జల। చరము పట్టుబడెనని। శిరహీనుడు నవ్వెనట్టి చిత్రముగలదే॥ కాలుచేతులు కలిగియుండిన్ని నీటిలో సంచరించగల కప్ప, చేతులు కాళ్లు లేనట్టి సర్పముచే మిక్కిలి దుర్బలుడై పట్టుబడుటను జూచి తలకాయ లేని మొండెమువలె నుండునట్టి ఎండ్రకాయ పరిహాస పూర్వకముగా నవ్వినదట. అట్టి చిత్రము గలదా యనినట్లుండును. యేమనగా అట్లు ఎండ్రకాయ నవ్వినమాత్రముచే తనకు సహజమైన ఆహారముగా నేర్పడిన కప్పను పాము మ్రింగుట మానునా? పూర్వజన్మ పాపకర్మానుగుణ్యముగా అట్టి హీనజన్మ కలిగిన కప్పకు ఆసర్పమునుంచి తప్పించుకొనునట్టి అధికశక్తి కలుగునా? అట్లు జీవహింస చేయు సర్పమును నివారించి కప్పను రక్షించునంతటి శక్తి ఈ తలలేని మొండెమువలెనుండు ఎండ్రకాయకు సమర్థత కలుగునా? లేక అట్లు పరిహసించు ఎండ్రకాయ సైతము తనకంటె తక్కువదర్జాలో నుండు క్రిమికీటకాములను హింసించి భక్షించకుండ జీవించగలుగునా? తుదకు తానుకూడ నక్కలు మొదలగువాటిచే చంపి భక్షింపబడకుండ

తప్పించుకొనగల్గునా ఈ మొదలగు సంగతులు విమర్శనాశక్తిలేని తలలేని ఎఱ్ఱకాయల సమూహామువలెనే సనాతనులను పరిహాసించు వారును అగుదురు. యజ్ఞములనగా ఇహసంబంధమైన దోషములకు పాపపరిహారక ప్రాయశ్చిత్తపూర్వకముగా పవిత్రులగుటకుగాను కేవల ఉత్తమఫలమగు స్వర్గాదులనిమిత్తం ఈశ్వరాంశాసంభూతులగు ఇంద్రాది దేవతా తృప్తికొరకు చేయునవిగా యున్నవి. సంధ్యావందనాది నిత్య కర్మలు సప్తపాకయజ్ఞములు, సప్తహవిర్యజ్ఞములు, సప్తసోమయజ్ఞ ములు, దేవయజ్ఞ, పితృయజ్ఞ, భూతయజ్ఞ, మనుష్యయజ్ఞ, బ్రహ్మ యజ్ఞములున్నూ యింకను అనేకములైన యజ్ఞభేదములు కలవు. వాటిలో కొన్నిగా యున్న భ. గీ. 4 అ. 28 శ్లో॥ ద్రవ్యయజ్ఞా, స్తపో యజ్ఞా, యోగయజ్ఞా స్తథాపరే, స్వాధ్యాయజ్ఞా నయజ్ఞాంశ్చ యతయ స్సంసితవ్రతాః॥ అను ప్రకారము ద్రవ్యయజ్ఞము అనగా శ్రీకాశ్యాది పుణ్యక్షేత్రములలో ధనధాన్యాది ద్రవ్యములను యోగ్యులయిన వారికి దానముచేయుట, తపోయజ్ఞమనగా మనోవాక్కాయములచే త్రివిధ తపస్సులు చేయుట, యోగయజ్ఞమనగా భగవదారాధనకు యోగ్యమగునటుల చిత్తమును నిరోధించు సాధనములగు ప్రాణా యామాదులనభ్యసించుట, స్వాధ్యాయజ్ఞాన యజ్ఞమనగా అర్థజ్ఞానవిచా రణపూర్వకమయిన వేదాధ్యయనముచేయుట, సంసితవ్రతాఃకఠినములైన వ్రతములు అనగా యజ్ఞములందు పశుహింసాపూర్వక నియతవ్రతులగు యుకూడ నొకటిగానున్నది. అందువలన క్రమక్రమముగా ఉత్తమ జన్మలుపొంది తుదకు మోక్షమునందునవిగాయున్నవి. ఇట్టి అనేక విధ ములైన యజ్ఞములలో కర్తయొక్క సాత్త్విక రాజస తామసశక్తి తార తమ్యము ననుసరించి వారి వారికి సాధ్యములగునవి చేయుబడుచున్నవి. వాటిలో ద్రవ్యసాధ్యమగు అన్నాది భక్షణ పదార్థములచే తృప్తి పొందించునట్టి ధాన్య ఫలాదులనుసంపాదించుటకుగాను తానుగాని అట్టి ధాన్యములు పండించువారుగాని యునపక్రములో వేయబడిన నాగలితో

భూమిని దున్నుట, లేక త్రవ్వుట మొదలగు పనులు చేయుటలో యర్రలు, పిపీలిక, క్రిమి, కీటకాదులు అనేకములు భిన్న దేహులై మరణించుటయు మరణముకంటె మిక్కిలి కష్టమగు వికలాంగములతో బాధ నొందుటయు, ప్రత్యక్షముగా అందరికి కనుపించును. శ్లో. సంవత్సరేణ యత్ పాపం మత్స్యఘాతీ సమాప్నుయాత్। అయోముఖేన కాష్ఠేన తదేకాహ్నేన లాంగలీ॥ ఒక సంవత్సరకాలము చేపలు పట్టువానికెంత పాపమో అంతటి పాపము యినప కర్రుతో వేసినకొయ్య నాగలితో భూమిని దున్ను వానికి వక్కరోజు దున్నుటతోనే సంభవించును అని యున్నది. అట్లు భూమిని దున్నుటకు యేర్పడిన మనుష్యులకు యెడ్లు మొదలైన వాటికి ముక్కలు నాటుకూలిలకున్ను అర్ధాహారముగా నయినా సరిపోనికూలి వగైరాలు యిచ్చుచూ వారి వారి జీవితకాలములోనే విరామము అనగా యెట్టిసౌఖ్యము యెరుగక ఆమరణాంత ఘోర కష్టమువారిచే చేయించుచు మధ్య మధ్య వాటిని క్రూరదండన సగా చేయుచుండుట మరణముకంటె అధిక హింసగా నున్నది. మరియు బండ్లు లాగుటలోను యెడ్లు గుర్రములు, మొదలగు వాటిని స్వేచ్ఛగా హింసించుచు వాటికి కాలునొప్పో, కడుపునొప్పో, ఆహారాదికము కావలెనో కనిపెట్టక ఆమరణాంతము హింసించుట ఘోర పాపమే యగును. అట్లు వాటిని హింసా పూర్వకముగా కష్టపెట్టుటకంటె అట్టి కష్టములో పాల్గొనుటకు దయామయ నటకుడైన తాను గాని తనకొడుకులుగాని తన తండ్రులు గాని లేక దయామయులైన యితరులు గాని యెవరున్ను అంగీకరించరు. గాని వాగాడంబరముగా అహింసా ప్రచారము మాత్రము చేయుదురు. మరియు ధాన్యాదులు పండి యింటికి వచ్చులోగా చోర పశు పక్షిమృగాదులను, హింసా పూర్వకముగా నష్టపడకుండ జాగ్రత్త పెట్టని యెడల ఆధాన్యాలు యింటికిరాకనే నష్టమగును.. ధాన్యాదులు యింటికి తెచ్చినపిమ్మటకూడ యెలుకలు మొదలగు వాటివలన నష్టము కాకుండ హింసా పూర్వకముగా జాగ్రత

పెట్టవలసియే యుండును. అట్టి ధాన్యాదులను ఆహారముగా నుపయోగించుటలో బాగుచేయుట,దంచుట,పిండివిసరుటలోను మొంతజాగ్రత్తగా కాపాడుచున్నను అనేక సూక్ష్మజంతువులగు పిపీలికాదులు మరణించుచునే యుండును. వాటిని అన్నాది రూపముగనో భక్ష్యరూపముగనో సిద్ధముచేసిన పిమ్మట యోగ్యులయిన వారికి భుజింపజేయులోగా శునక మార్జాల వాయసాదులచే హింసాపూర్వకముగా రక్షణ చెయ్యక తప్పదు. "నాన్నోదక సమందానం" అను ప్రకారము అట్లు అనేక హింసాపూర్వకముగా సిద్ధపర్చిన అన్నాదికమును కాశ్యాది పుణ్యక్షేత్రములయందు సత్పాత్రయందు వినియోగించుట మొదలగు ద్రవ్యయజ్ఞము అయియున్నది. పైన వివరించిన హింసలు తాను స్వయముగా చెయ్యపోయినను అట్టి హింసాపూర్వకముగా సంపాదించిన ద్రవ్యమును తానుపయోగించుటచే హింసాదోషము లేదను కొనుట పొరపాటు అయినను అట్టిహింసాకృత్యములలో యేకొంతభాగము అయినను తానున్న స్వయముగా అచరించకున్నా విధితప్పదు. తపోయజ్ఞ యోగయజ్ఞాదులవలన యెట్టిహింసలు లేకపోవచ్చునను కొనుట పొరపాటు. యేమనగా తానుతపస్సు లేక జపము చేయుటకునిర్ణయించుకొను ప్రదేశమునందు అందుకు విఘ్నకారకములగు పిపీలిక మశక మత్కుణాదులున్నా, సర్పవృశ్చిక వ్యాఘ్రముష్టాది బాధ నివారణరూపమగు హింసగాని వధగాని చెయ్యకుండా నిర్మలస్థలము లభించుట దుర్లభము. అట్టి హింసలు తాను స్వయముగా కొన్ని చెయ్యకపోయినను రాజులు మొదలగు వారిచే తాను చేయించినను హింసాకృత్యము కాకపోదు విశ్వామిత్రుడు తనయజ్ఞరక్షణార్థము శ్రీరామునిచే తాటకి మొదలగు వారిని సంహారింపజేయుటచే హింసాకృత్యము కాకపోవునా? మరియు తపస్సుచేయుటలో శీతాతపవర్షాదులనుంచి రక్షణ నిమిత్తము శాలలేక గృహమునిర్మించుటకు భూమిని త్రవ్వుటలోను చెట్లునరకుటలోను లెక్కపెట్టసాధ్యముకాని పిపీలిక క్రిమికీటకాదులు మరణించును. ఋష్యా

దులచే భక్షించబడు ధాన్యఫలశాకాదులున్నూ ప్రాణిసమూహములోనివే అయివున్నవి. యిట్లు బీజరూపప్రాణులను నిత్యము యెన్నిటిని భక్షణ మూలముగా హింసకలుగ జేయుచున్నారో లెక్కించ సాధ్యముకాదు. ప్రత్యక్షముగా ప్రాణముగలపశుపక్ష్యాదులను యేదోవకానొకటి తప్ప తక్కినవన్నిటిని స్వేచ్ఛగా భక్షించ సిద్ధపడునట్టి వివిధ తెగల మనుష్యులు కలరు. పూర్వము రాక్షసులు మనుష్యమాంస భక్షకులుగానున్నారు. ప్రస్తుతము కూడా కొన్ని ద్వీపములలో మనుష్యమాంస భక్షకులు కలరనివినికిడికలదు. పైన వివరించిన హింసలుగాక యింకను సూక్ష్మ విచారణచే గాని బోధపడని అనేక హింసలు చేసి యే ప్రాణిసమూహము జీవించుచున్నది.

జపసిద్ధి కొరకుపయోగించు కృష్ణాజిన వ్యాఘ్రాజినాదులు జీవ హింసా పూర్వకముగా లభించునవై యున్నవి. 'యతయ స్సంసితవ్రతాః' అను ప్రకారం పశుహింసా పూర్వకమైన యజ్ఞాదులు చేయుటచేతను ఇంద్రాది దేవతా తృప్తికలిగి స్వర్గాదులు లభించును. శ్రు। తరతితరతి బ్రహ్మ హత్యాం యోశ్వమేధేన యజతే॥ మన మునివసించు భరతఖండము లేక భారతదేశము అను నామము వహించుటకు ఆధారభూతుడైన శ్రీ భరత మహారాజు బ్రాహ్మణ పురస్సరముగా 133 అశ్వమేధ యాగములు చేసియున్నట్లు భాగవతములో ప్రమాణముకలదు. యికను పూర్వము అనేకులు పశుహింసా పూర్వక యాగములను చేసి యున్నారు. గ్రంథవిస్తర భీతిచే విరమించడమైనది. జీవులందరికి పూర్వ జన్మకర్మానుభవ రూపతారతమ్యమయిన జన్మలు కలుగుచున్నవి. యెట్లనగా "స్వామిద్రోహరతాయేచ కుక్కుటజన్మ మాప్నుయుః" స్వామిద్రోహము చేసినవారు కోడిజన్మ నొందుదురు. "అదత్వాచాగ్ని విప్రేభ్యః ప్రాశనాద్భుజగో భవేత్" బ్రాహ్మణులకును అగ్నిహోత్రము నికి యివ్వకుండ భుజించినవాడు సర్పమై పుట్టును. "విశ్వాసహర్తాతు నరోమీనో జాయేతదుర్మతిః" నమ్మినవానిని చెరుచువాడు చేపజన్మము

నొందును. "ఖరో వై బహు యాచిత్వా కాకో మంత్రిత భోజనాత్" అపరిమితయాచనచే జీవించువాడు గాడిదయై పుట్టును. ఆమంత్రణ లేనిదే వెళ్లి భుజించువాడు కాకియైపుట్టును. యిట్టివారివారి దుష్కర్మల చేపశ్వాది జన్మలు కలుగును. అట్టి దుష్కర్మయొక్క న్యూనాధిక మును బట్టి జీవులు వకసారిగాని అనేకసార్లుగాని ఆయా పశ్వాదులలో గాని అంతకంటె హీనజన్మలుగాని యెత్తుచు యితరులచే హింసించబడి దుర్మరణము నందుచుండును. విశేషము తెలియగోరువారు కర్మ విపా కము చూడనగును.

నందీపురాణే॥ నరకేషు క్రమేణైన బ్రహ్మహా పాచ్య తేనరః;కల్పం కల్పంత తశ్చాంతే స్థావరశ్చ ప్రజాయతే । తృణగుల్మలతావల్లీ వీరుద్రుమ విభేదతః । లతాభే దాశ్చనిస్సంఖ్యావల్లీ భేదా స్త థైవచ, వీరుర్భేదా దసంఖ్యాతా అసంఖ్యా ద్రుమజాతయః తేషాంచ దేశభేదేన పునః కష్ట త్వముచ్యతే । తతఃకేనాపి కాలేన నానాస్థావరయోనితః । కర్మభుక్త్వా క్రమేణైవ భవంతి చసరీసృపాః, వృక్షవల్క లభేదే న వాప్యథ, సరీసృ పాది భేదేనతత్ర భుక్త్వాతు పాతకం । మృగేషు జాయతో మర్త్యో భేదైరగణి త స్తతః తత్రాపిభుక్త్వా స్వ్వంకర్మ జాయతే పశుయోనిషు తత్రాపి భౌతికం భోగం భుక్త్వాంతే గోత్వమాప్యతు ముచ్యతే పశు జన్మాతస్తతో జాయేతమానుషే, తత్రాపి నియమోనాస్తి శ్వప చాదిషు జాయతే విపాంతేషు మనుష్యేషు జాయతే పాతకీనరః ॥ అనగా బ్రహ్మహత్య మొదలగు ఘోరపాపములు జేయువారలు వక కల్పపర్యంతం స్థావరములుగా జన్మించుటలో గడ్డిపోచలు పొదలు తీగెలు వృక్షములు వాటివాటిలోనుండు అనేక భేదజాతులలో జన్మించుచు ఆపిమ్మట సరీసృపాదులుగా వాటిలో అనేకభేదజాతుల జన్మించుచు ఆపిమ్మట మృగజాతులలో జన్మించుచు ఆపిమ్మట పశుజాతులలో జన్మించుచు తుదకు గోవులలో జన్మించును. గోవు జన్మలో అనుభవించిన పిమ్మట మనుష్యులలో జన్మించును,

ఆమనుష్యులలో చండాలాదులలోగాని శూద్రాదులలోగాని మనుష్య లలో ఆఖరు దిన్ని ఉత్తమమున్నా అగు బ్రాహ్మణ జన్మగాని యిట్లు క్రమక్రమముగా పొందును. బ్రాహ్మణుడుగానుండి సత్కర్మలు చేసినయడల దేవాది జన్మలు కలుగును. దుష్కర్మలు చేసిన యడల తిర్గి పశ్వాదులలో జన్మలు కలుగుచుండును. యిట్లు జన్మించు నట్టి గడ్డిపోచ మొదలగు పశుమనుష్యాదులలో తిరిగి ఉత్తమ మధ్య మాధమ భేదములనుబట్టి జన్మించుచు ప్రపంచములో ప్రాణులకు అనేక సార్లు ఆహారరూపముగనో, ఆచ్ఛాదన రూపముగనో, శరీర స్పర్శారూపముగనో, గృహనిర్మాణ రూపముగనో వాహనరూపము గనో, భృత్యరూపముగనో, భార్యాభర్త సుతాదిరూపముననో దాన రూపముగనో, ప్రాణరక్షణ రూపముననో, దేవతాప్రీతి కరములగు పనుల రూపముననో బలిరూపముననో అగ్నియందు హోమము రూపముననో యజ్ఞాదులయందు, జాతరలందు వధారూపముననో, అనేక సార్లు శత్రుత్వముగనో, మిత్రత్వముగనో, అన్యోన్య ఉపకారాపకార ముల మూలముగా మరణముగాని మరణతుల్యమైన హింసగాని పొందు చుండును. అట్లు హింసనొందుటలో శ్రేష్ఠమగు దేవబ్రాహ్మణ గవాదు లకు సహాయపడి మరణించునట్టి జీవులు ఉత్తమలోకములు పొందితిరిగి ఉత్తమ జన్మలు కలుగును. కిరాతకులు గోబ్రాహ్మణ హంతకులు మొదలగు వారికి సహాయపడుట మూలముగా మరణించు జీవులందరు నరకాదులను పొంది యింకను నీచ జన్మముల నెత్తుచుందురు. గనుక యజ్ఞములు మొదలయిన దేవతా ప్రీతికొరకు వధించబడు పశ్వాదులు సద్గతినందుటయేగాక యజమానునికి కూడ స్వర్గాదులు కలుగజేయు నవిగాయున్నవి. శ్లో॥ బ్రాహ్మణార్థే గవార్థేవాయస్తు ప్రాణాన్ పరిత్య జేత్ । ముచ్యతే బ్రహ్మహత్యా యాగోప్తాగో ర్బ్రాహ్మణస్యచ॥ అను పారాశర వచనాను సారము బ్రాహ్మణుల కొరకుగాని గోవులకొరకు గాని యెవరిప్రాణములు విడువబడునో అట్టివారికి బ్రహ్మహత్యాది

పాపములు తొలగి సద్గతికలుగును. అనునప్పుడు ఇంద్రాదిదేవతా తృప్తి కొరకు యజ్ఞములయందు వధింపబడుట అధికపుణ్యమే యగును. "అర్థిసమర్థో విద్వాన్ జాతపుత్రః కృష్ణ కేశోనిరోగ" అను ప్రకారము అట్టి లక్షణములుగల యొకానొక యోగ్యుడైన బ్రాహ్మణుడే చేయునుగాని ప్రతివాడును చేయుటలేదు. అట్లు చేయుటకు ఈశ్వ రాజ్ఞలగు వేద విధిననుసరించి దేవతా ప్రీతికొరకు యజ్ఞములయందు పశువధ జర్గించుగాని స్వేచ్ఛగా తానుమాంసాహారము చేయుటకుగాదు ఈశ్వరుడు తానుజేసిన సృష్టిలో పృథివి జలాగ్ని వాయు ప్రళయాదులచే గతించు జీవ్రులయొక్క హత్యాదోషము ఈశ్వరునికిగాని ఇతరులకుగాని యెట్లు చెందదో అట్లు ఈశ్వరాజ్ఞలగు శృతిస్మృత్యాదులలో విధి చ బడిన పశు వధవలన దోషముజెందదు. శ్లో॥ యజ్ఞార్థం పశవస్సృష్టాః స్వయమేవస్వయం భువా। యజ్ఞోస్య భూత్యై సర్వస్య తస్మాద్యజ్ఞే వధోవధః॥ ఓషద్యః పశవో వృక్షాస్తిర్యంచ పక్షిణస్తథా। యజ్ఞార్థం నిధనప్రాప్తాః ప్రాప్నువంత్యు త్సృతీః పునః॥ అను మనువచనాను సారము స్వయంభువైన బ్రహ్మచే యజ్ఞార్థముగా పశువులు సృష్టించ బడి యుండుటచేత యజ్ఞములయందు చేయు వధ వధగా నెంచబడదు. ఓషధులున్నూ, పశువులు, వృక్షములు, తిర్యక్కులు, పక్షులు, మొద లగు వాట్కి యజ్ఞార్థముగా మరణము సంభవించె నేని తిర్గి ఉత్తమ జన్మలు కల్గును. వారు వారు జేయు నేరముల తారతమ్యమును బట్టి ప్రభువుచేతను శిక్షానుభవముగా విధించబడు దెబ్బలుకొట్టుట, ఖైదు విధించుట, లేక మరణదండన విధించుట యనునవి వారు వారు అనుభ వించకుండ తప్పించుటకు సిద్ధపడు వారియందు ప్రభువుకు యెట్లు ఆగ్ర హము కలుగునో అట్లే పూర్వజన్మయందు పశువుగా బుట్ట తగిన దుష్కర్మ చేసియుండినట్టి శిక్షా రూపముగా మరణము నొందుటను అనుభవించకుండ తప్పించ సిద్ధపడువారి యందు ఈశ్వరాగ్రహము కలుగును. "ఆత్మవత్సర్వ భూతాని" అనువాదు నైతము అజ్ఞానముచే

హింసించబడు జీవులుగాక బుద్ధి పూర్వకముగా యెరిగి యుండియు
వక్క దినమయినను జీవహింస చెయ్యకుండ నుండగలమని ప్రతిజ్ఞ
చేయువారు లేరు. అట్లు సర్వ భూతములు సమానమేనని న్యాయము
తప్పక సంచరించువారు యెట్టిప్రాణిని హింసించకుండ నుండుట దుస్తర
మగుటచే అట్టి వాటిదోషముకు మరణాంత ప్రాయశ్చిత్తము చేశికొని
నను సరి తూగకుండును. అనిత్యమగు ఈ దేహ రక్షణలో ఇహ సుఖ
ముల కొంకు నిత్యమున్నూ లెక్కలేని జీవహింసా పూర్వకముగా
జీవించుచుండుటకంటె అనేకరెట్లు యోగ్యతవహించినట్టి స్వర్గాదిభోగ
ముల కొరకుగాని ఇంద్రాది దేవతా తృప్తి కొరకుగాని పరసుఖము
కోరి యజ్ఞాదులయందుచేయు అతిస్వల్ప పశువధాదులు దోషములనుట
భావ్యముగాదు. అపాత్రులదేహ పోషణకొరకు ప్రయోగించుటలో దుర్మ
రణము నొందుటకంటె ఇంద్రాది దేవతాతృప్తికొరకు ప్రయోగించు ప్రాణు
లున్నూ అట్లుపయోగింపజేయు కర్తలున్నూ ఉత్తమలోకములను
పొందుదురు.

'ఆత్మవత్ సర్వభూతాని' అనుప్రకారము అన్నిభూతములనుతన
వలెనే చూడవలెనని బోధించుటయేగాని అట్లుజరిగించువారు లేరు.
యేమనగా పశ్వాదులకు గడ్డిచెట్లు మొదలగు ఆహారమిచ్చి తాము
వాటివల్లనే సంభవించిన పాలు, పెరుగు, నెయ్యి మొదలగు మంచి
అహారము అనుభవింతురు. యెడ్లు గుర్రములు మొదలగు వాటిని బండ్లు
లాగుటకు నాగలి దున్నుటకు నుపయోగించి వాటిచే విరామము
లేని కష్టమును చేయించుచుందురు. తుదకు తమనొకరుక్కసగా అధిక
కష్టము చేయించుచు తమతో సమానముగా ఆహారమియ్యక తాము
మృష్టాన్నమును భుజించుచుందురు. అప్పుడు పైదాని అర్థమును మరతు
రేమో వూహించజాలము. యికను వేటివేటియందు సమబుద్ధిగా జూతురో
తెలియదు. ఒకవేళ నిజముగా వారుతలంచే సమత్వము జ్ఞాపకమునకు
తెచ్చుకున్నయడల వాటిచే చేయించబడు కష్టమునుజూచి నిర్దయుడు

గా నుండక వాటిచే దున్నబడునాగలినిగాని బండినిగాని తాముగాని తమబంధువులుగాని బుజముమీద వేసుకొని ఆపనిని నిర్వర్తించుట యున్నా నవుకర్ను కష్టపెట్టక ఆపనిని తామె నిర్వర్తించుచున్నయెడల పైదాని అర్థమును సార్థకపరచినవా రగుదురు. అట్లు జరిగించనియెడల సర్వభూతములయందును పరమదయాళుడవని చెప్పుకొనగలుగునా? పైప్రికారము జర్గించ సాధ్యము కాదనిన్ని వాటివాటి పూర్వజన్మ కర్మానుసారము అట్టికష్టపుజన్మలు కలుగుననిన్ని అట్టికష్టమును అనుభవించక తీరదనిన్ని గ్రహించగలవారలు 'ఆత్మవత్ సర్వభూతాని' అను దానికి భ. గీ. 6 అ 29 శ్లో॥ సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని। ఈక్షతే యోగ యుక్తాత్మా సర్వత్ర సమదర్శనః॥ అను ప్రకారము ఎల్లభూతములయందు సమదర్శియగు యోగముతో గూడిన మనోయుక్తుడగువాడు సమస్తభూతములయందు తననున్నా తనయందు సమస్తభూతములనున్నా జూచుచుండును అనగా సర్వభూతములను బ్రహ్మభావముతో జూడవలెనని అర్థము జేసికొందురు. భగవద్గీతలలో శ్రీకృష్ణుండు అనేక సందర్భములలో అర్జునునకు అహింసను బోధించి యుండెను.

స్వజనమైన ముఖ్యబంధువులను గురువు మొదలయినవారిని సంహారించిన యెడల దోషము సంభవించుననని అర్జునుడు విచారించగా భ. గీ. 2 అ. 31 శ్లో॥ స్వధర్మమపిచావేక్ష్య నవికం పితుమర్హసి। ధర్మ్యాద్ధియుద్ధాచ్ఛ్రేయోన్యత్ క్షత్రియస్య నవిద్యతే॥ అనగా నీస్వధర్మము అయిన యుద్ధమును గురించి విచారించుట భావ్యముగాదనిన్ని క్షత్రియునికి ధర్మయుద్ధముకంటె శ్రేయోదాయకమైన వేరొకకర్మ లేదనిన్ని బోధించెను. మరియు భ. గీ. 3 అ. 9 శ్లో॥ యజ్ఞార్థాత్ కర్మణోన్యత్ర లోకోయం కర్మబంధనః। తదర్థం కర్మ కౌన్తేయ ముక్తసంగ స్సమాచర॥ అనగా ఈశ్వరార్పణముగా యజ్ఞావల్ల నిమిత్తము చేయునట్టి కర్మబంధకము కాదనిన్ని అట్టిదానిని సంగరహితుడవై

చెయ్యమనిన్ని బోధించెను. అట్లు బోధించుట మాత్రమేగాక తాను స్వయముగా సారథ్యము వహించి అర్జునిచే యుద్ధమునందు అనేక నరాశ్వగజాదులను చంపించియుండెను. యిందువల్ల ధర్మయుద్ధాదుల యందును యజ్ఞాదులయందును చెయ్యబడు హింసలు హింసలుగా పరిగణించవీలు లేదని భగవద్గీతలవలన కూడ తెలియుచున్నది. పారాశరస్మృతి శ్లో॥ యంయజ్ఞసంఘైస్తపసాచవిప్రా స్వర్గైషిణోవాత్రయథైవ యాంతి క్షణేనయాంత్యే వహిత్రశూరాః ప్రాణాంసు యుద్ధేషు పరిత్యజంతః॥ అనగా యజ్ఞాదులవలనను తపస్సువలనను బ్రాహ్మణులు యెట్లు స్వర్గాదుల నొందుదురో అట్లే యుద్ధములయందు రాజులును, రాజులకు సహాయపడి వెనుదియ్యక మరణించిన శూరులున్నూ వక్క క్షణములోనే స్వర్గాదులను పొందెదరు అని యున్నది. మరియు భ. గీ. 18అ. 48 శ్లో॥ సహజం కర్మకౌన్తేయ సదోషమపినత్యజేత్ । సర్వారంభాహిదోషేణ ధూమేనాగ్నిరివావృతాః॥ అనగా యెవరు యేపని చేయుటకు ప్రారంభించినను పొగచేత కప్పబడి కనుపించకనుండు అగ్నివలెనే దోషములతో కూడియున్నవి. గనుక పూర్వజన్మకర్మాను గుణమయిన ఈ సృష్టిలో యెవరికి యేకర్మ సహజముగా నిర్ణయించబడి యున్నదో అట్టి కర్మదోషయుక్తమైనప్పటికిన్ని విడువకూడదు అని యున్నది గనుక జ్ఞానకృతములైన జీవహింసలలో కూడ సాధ్యమయినంతవరకు తప్పించుకొనుచున్నూ విధితప్పని జీవహింసలు చేసి జీవించుచు వాటికి సగా దైవప్రార్థన పూర్వకముగా నిద్దుర లేచినది మొదలు తిరిగి రాత్రి నిద్రించువరకు వివిధప్రాయశ్చిత్తాదులు చేసుకొనుచున్నూ, అజ్ఞానకృతములైన వాటికిని ఆయా సందర్భానుసారము ప్రాయశ్చిత్తాదులు చేసుకొనుచున్నూ, జీవయాత్ర గడపుకొనుచుండుట సనాతన ధర్మ నిర్ణయమై యున్నది. వాటిలో అజ్ఞానకృతములైన హింసలకు సైతను దోషము లేదనగూడదు. యేమనగా నిప్పును చూడకుండ ద్రొక్కిన బాధ లేకుండునా? అట్టి వాటికి కొంచెము క్షమాపణార్థముగ

నుండును. ఆ దోషమును తాను చేయు యితర పుణ్యకార్యములవలన పోగొట్టుకొన వలయును. ప్రథమములో వ్రాయబడిన జ్ఞానకృతములైన హింసలన్నిటికి యథామతిగా ప్రాయశ్చిత్తాదులు తెలుపబడుచున్నవి. అట్టిప్రాయశ్చిత్తాదులు తెలుపుటకు ముందు ప్రాయశ్చిత్తాదుల వలన పాపపరిహారమగునా యనునది విచారించవలసియున్నది. హింసాదోషములు మొదలయిన వాటివలన పాపముకలదని యెట్టి ధర్మశాస్త్రములను నమ్మెదరో అట్లే పాపపరిహార ప్రాయశ్చిత్తములు కూడ కలవని వివరించబడిన ధర్మశాస్త్రములను నమ్మక విధిలేదు. విష్ణుధర్మోత్తరే శ్లో॥ ప్రాయశ్చిత్తైశ్శమంయాతికృతం పాపం నసంశయః । ప్రాయశ్చిత్తవిహీనాయే రాజభిశ్చాప్యతాడితాః । నరకంప్రతిపద్యంతి తిర్యగ్యోనింతథైవచ । మానుష్యమపిచాసాద్యం భవంతీహతథాంకితాః । ప్రాయశ్చిత్తమతం కార్యం కల్మష శ్చాపమత్తయ॥ అనగా చెయ్యబడిన పాపము ప్రాయశ్చిత్తము వలన శమించుటకు సందేహములేదు. ఒకవేళ అట్టి పాపముకు ప్రాయశ్చిత్తము చేసికొనక గాని రాజుచేత దండనమైనా పొందకయుండి గానియున్నవాడు నరకానుభవము చేసిన పిమ్మట కొన్నాళ్ళకు తిర్యగ్యోనులయందు జన్మించుచు మరికొన్నాళ్ళకు దుర్లభమైన మనుష్యజన్మ పొందియున్నప్పటికి తాను మొట్టమొదట యెట్టి హింసాకృత్యము చేసియుండెనో ఆయాజన్మలలో అట్టి గుర్తుగలవాడుగా భూమియందు జన్మించుచుండును. గనుక పాపపరిహారము కొరకు తప్పక ప్రాయశ్చిత్తము చేసుకొను చుండవలెను.

ఒక ప్రభువుకు దిగువనుండు వారందరు అవశముచే రాజ్యప్రజలలో కొందరికి హాని మొదలగు కార్యములు చేసినప్పటికి దానికి కెట్టింపుతిరిగి అనేక యుక్తకార్యములుచేశి ప్రభువుకు ప్రజాద్రవ్య నష్టములు లేకుండ వృద్ధిచేశినయడల యెట్లు సంతోషించునో అట్లేఅవశముచే ఘామచేయు హింశలకు ప్రాయశ్చిత్తరూపమైన సత్కర్మలవలన ఈశ్వరానుగ్రహము కలుగుననుటకు సందేహములేదు. దేహాపాయరక్షణార్థ

మున్నూ, ద్రవ్యధాన్య రక్షణార్థమున్నూ చేయబడు హింసలు దీనా నాథరక్షణాదులచే పోగొట్టుకొనవలెను. గృహనిర్మాణాదుల వలన కలుగు జీవహింసా దోషమును వాస్తుపూజాదులచేతను బలి భోజ నాదులచేతను పోగొట్టుకొనవలెను. ధాన్యాది ఆహారపదార్థము ఉత్పత్తి జేయుటకు భూమినిదున్నుటకున్నూ బండ్లు లాగుటకున్నూ వుప యోగించు అరోగ దృఢగాత్రములగు వృషభాదులను స్నానాదులు చేయించిన్ని తగిన ఆహారాదికమిచ్చిన్ని వాటిని హింసించిన దోషము తొలగుటకు, "పారాశరస్మృతి శ్లో॥ జప్యం దేవార్చనం హోమం స్వాధ్యాయమ్ చైవ మభ్యసేత్ । ఏక, ద్వి,త్రి చతుర్విప్రాన్ భోజయేత్ స్నాతకాన్ ద్విజః॥ అను ప్రకారము జపముదేవ పూజ మొదలగు చేసి కార్యగౌరవము ననుసరించి వకరు, యిద్దరు ముగ్గురు గాని నల్గురు స్నాతకులయిన బ్రాహ్మణులను భుజింపజేసిగాని అందుకు తగనివారు ద్రవ్యమిచ్చిగాని తృప్తినందించవలెను. యజ్ఞార్థము ద్రవ్యము కోరు వాడును యజ్ఞాదులయందు ద్రవ్య వినియోగముచేసి దరిద్రుడైనవాడును వంశవృద్ధి కొరకు వివాహార్థము యాచించువాడును, తెరువరియు, మొదలయిన వారు స్నాతకులన బడుదురు. వ్యవసాయము చేయుటలో చెట్లు నరకుటలోను భూమిని దున్నుటలోను సంభవించు అనేక జీవ హింసాదోషములను తొలగుటకు "పారాశరస్మృతి శ్లో॥ వృక్షాంఛిత్వా మహీంభిత్వా హత్వాతుక్రిమికీటకాన్ । కర్షకః ఖలయజ్ఞేన సర్వపాపైః ప్రముచ్యతే॥ పండించిన ధాన్యానులుండు కళ్ళములోనికి వచ్చిన బ్రాహ్మణాదులకు ధాన్యాదులు దానముచేసి అట్టిదోషమును పోగొట్టు కొనవలెను. ఒకవేళ అట్లు జరిగించనివారలు శ్లో॥ యోనదద్యాద్ద్విజాతి భ్యోరాశి మూల ముపాగతః। సచోరస్సచపాపిష్ఠో బ్రహ్మఘ్నంత వినిర్దిశేత్॥ అను ప్రకారము పంటకళ్లములోనికి వచ్చిన వారికి పెట్ట కుండ ధాన్యాదులు యింటికి చేర్చువాడు చోరుడు పాపిష్టుడు బ్రహ్మ హంతకుడున్నూ, అగును. యింకను కర్మేంద్రియములచే ఛేయబడు

పాపములకున్నూ, ధాన్యాదులు ఆహారముగా నుపయోగించుటలోను మొదలైన వాటివలన నిత్యము సంభవించు దోషములకు ప్రాయశ్చిత్తము లేవనగా శ్లో॥ సంధ్యాస్నానం జపోహోమో దేవతానాంచ పూజనం, ఆతిధ్యంవైశ్యదేవంచ షట్కర్మాణి దినదినె॥ నిత్యషట్కర్మలలో మొదటిదగు సంధ్యావందనములో ఆపోహిష్ఠాది బ్రాహ్మిస్నానానంతరం ప్రాతఃకాలమందు 'సూర్యశ్చ' అను మంత్రము చేతను అభిమంత్రించుట యనగా సూర్యుడును క్రోధాభిమాని దేవతయున్నూ క్రోధనియామకులగు దేవతలును క్రోధావేశముచె చెయ్యబడిన పాపములనుంచి నన్ను రక్షించెదరు గాక గతరాత్రియందు మనస్సుచేతను వాక్కు చేతను, చేతుల చేతను, పాదముల చేతను ఉదరము చేతను గుహ్యాంగముచేతను శాస్త్రనియమములతో నాచరించు కర్మలలో సగా ప్రమాదముచే నావలన దొర్లిన యే కొద్ది పాపము గలదో దానిని రాత్ర్యభిమానిదేవత నాశనమొనర్చు గాక యీ విధమైన పాపములను నాయందు అంతర్గతుడై యుండు నాశరహితమయిన సూర్యతేజస్సునందు వేల్చుచున్నవాడను. యిట్టి తలంపుతో మంత్రపూతముగా సేనొనర్చు యీజలపానము సుహుతమగు గాక అని ప్రాయశ్చిత్తరూపముగా పాపపరిహారమును ప్రాతర్మధ్యాహ్న సాయంకాలముల యందు కొంచెము అర్ధభేదముతోనుండు మంత్రపూతమయిన జలపానము చేసుకొనుచున్నారు. ఆ పిమ్మట దోసెటిలోనుండి అర్ఘ్యోదకములు, గాయత్రిచే అభిమంత్రించి గోశృంగమాత్ర మెత్తి ప్రక్షేపణం చెయ్యగా అవి వజ్రీభూతములై రవిమార్గనిరోధకులగు మందేహానిశాటులను హింసించును. అట్టి హింసాదోషము తొలగుటకు ప్రాయశ్చిత్తమైన ఉద్యంతము అను మంత్రముచే అభిమంత్రించిన ఉదకమునుతనకు చుట్టును ప్రదక్షిణముగా చల్లుకొనబడు చున్నది.

అనంతరం శ్రు॥అసావాదిత్యో బ్రహ్మాఅను ప్రకారం ఈసూర్యుడే బ్రహ్మముగానెంచి గాయత్రి జపము చెయ్యబడు చున్నది "గాయత్రీ

తంత్రాయతెయస్మాద్గాయత్రి తేన కథ్యతే” అను ప్రకారంగానముచేయు వారిని సంసార భయమునుండి రక్షించునదిగనుకగాయత్రియనబడు చున్నది. జపము అనగా జకారము జన్మనాశనము పకారము పాపనాశ నమును సూచించును. పాపనాశన పూర్వకముగా జన్మ రాహిత్యము కలుగు నట్టిదిగ నున్నది. అట్టి సూర్యు నుద్దేశించిన్ని సూర్యాధి దేవత యగు అగ్నిప్రీతి కొరకున్ను స్మార్తాగ్నియందు యవలుగాని తండుల ములుగాని గోధుములుగాని హోమము చేయుటచే బీజాది హింసచే వచ్చు పాపముకు అనాజ్ఞాతాది మంత్ర పఠనము చేయబడు చున్నది. తర్వాత దేవతా పూజయనగా శ్లో॥ ఈశేవిష్ణుర్భాస్కరో వహ్నాదేశె సౌమ్యేశక్తి ర్దక్షిణే విఘ్నరాజః। మధ్యేశంభుర్ముఖ్యతః పూజనీయో పంచాంగోయం పూజితో యంచిదాత్మా॥ ఈశాన్యదిక్కునందు విష్ణు వున్ను, ఆగ్నేయమందు సూర్యుడున్ను, ఉత్తరమందు శక్తియున్ను' దక్షిణమందు విఘ్నరాజున్ను మధ్య, శివునిన్ని, ఉంచి నిత్యము పూజిం చవలెను. యెందుచేతననగా చిదాత్మయె అయిదు అంగములుగా పూజించబడు చున్నది. ఈపంచదేవతలలో యెవరికి యేదేవునియందు అధికభక్తికలదో ఆదేవునిమధ్య యుంచి యితరదేవతలు అంగదేవతలుగా నుంచి పూజించవచ్చును. లేక వకొక్కదేవతనె యితరదేవతా దూషణ వర్జితముగా పూజించవచ్చును.

అట్లు నిత్యము పూజించ శక్తిలేనివారు ఆదిత్యుని జన్మదినమగు ప్రతి మాఘశుద్ధ సప్తమియందున్ను శ్రీమహాశక్తిని సర్వరాక్షస సంహారపూర్వకముగా విజయముగాంచిన ప్రతి ఆశ్వయుజ శుద్ధపాడ్యమి మొదలు దేవీనవరాత్రములలోగాని తుదకు దేవి జన్మనక్షత్రమగు మూలనక్షత్రమందున్ను శ్రీమహావిష్ణువు యోగనిద్రా సమాప్తియగు ప్రతికార్తీకశుద్ధ యేకాదశియందున్ను శ్రీమహాగణపతి జన్మదినమగు ప్రతి భాద్రపదశుద్ధ చవితియందున్ను శ్రీశివస్వరూపుడగు సూర్యుని తేజాధికమగు నుత్తరాయణములో జన్మమాసమగు మాఘమాస

ములో శీఘ్ర క్తిస్వరూపుడగు చంద్రునితో యేకరాశియందు సమాగమ మగునట్టి శుభకరమైన ప్రతి మాఘ బహుళ చతుర్దశి మహాశివరాత్రి యందు శివునిన్ని, ఆయా కాలములయందు ఆరాధించినను ఆయా దేవతారాధకులే యగుదురు. యేమనగా మనకు సంవత్సరముగానుండు కాలము దేవతలకు వక్క రోజుగా నుండును. దేవతానివేదనార్థము మన ముపయోగించు ధాన్యఫలాదులు మనము శ్వేచ్ఛగా పండించుకుని మనలను సర్వవిధముల చోరదుష్టాదులనుండి కాపాడి రక్షించు ప్రభువుకు మనకువచ్చు ఆదాలో ఆరవభాగము కట్నముగా లేక పన్నుగా చెల్లించకుండ అనుభవించినయడల మనలను ఆగ్రహముతో యెట్లు దండించుటకు యత్నించునో అట్లే ఆయా దేవతానుగ్రహమువలననే సంభవించు భోగాదులను పండించు ధాన్యఫలాదులను ఆయా దేవతలకు విధివిధానముగా సమర్పించకఅనుభవించువాడు దొంగయేయగును అనగా శిక్షార్హుండని భావము. భ. గీ 3 అ 12 శ్లో॥ ఇష్టాన్భోగాన్హివోదేవా దాస్యంతేయజ్ఞ భావితాః। తైర్దత్తానప్రదాయైభ్యోయోభుఙ్క్తేస్తేన ఏవసః॥ అని యున్నదిగనుక ధాన్యఫలాదులు ఆహారముగా తయారుచేయుటలో సంభవించు యిదివరలో వివరించబడియున్న పంచసూనదోష పరిహార ప్రాయశ్చిత్త రూపముగా వైశ్వదేవము చేయుట యనగా ప్రపంచాభివృద్ధిసాధనులగు ఆ యా వివిధదేవతల కొరకు భక్షణయోగ్య సాత్విక ధాన్యాదులచే పచనము చెయ్యబడిన అన్నాదికమును బలులుగానుంచుటయు, అట్లె పంచయజ్ఞములు అనగా దేవ, పితృ, భూత, మనుష్య, బ్రహ్మయజ్ఞములను బలులనుంచి పవిత్రమైనదిగా సంస్కరించబడిన అన్నాది పదార్థమును సర్వదోష పరిహారముగా దేవతానివేదన చెయ్యబడుచున్నది. ఆ పిమ్మట యమలోక మార్గమందుండు నీలపురంగును బూడిదరంగును గల రెండు కుక్కల కొరకు మార్గమందు రక్షణార్థమున్నా నాల్గుదిక్కుల యందుండు కాకుల నుద్దేశించిన్ని బలులనుంచి వాటిని కుక్కలు, పాపాత్ములు,

చండాలురు కాకులు క్రిముల నిమిత్తమున్నూ త్యాగము చెయ్యబడు చున్నది. అనంతరము అతిథినిరీక్షణములో ఆసమయమునందు నిష్కపటాతిథిగా వచ్చిన బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులలో యేజాతివాడైనను నిరసించక వానిని వానిజాతికి తగిన నియమవ్యవస్థతో తృప్తిపరచి తాను భుజించుటలో శాంతచిత్తులగుటకు చిత్రగుప్తాదులకు బలుల నిచ్చియు సర్వభూత తృప్తికొరకు పంచప్రాణాహుతులు జిహ్వయందుంచుకొనునట్టి ఆత్మయజ్ఞము చేసియు అన్నాదికము భుజించవలెను. పైనవివరించిన ప్రకారము సాయం సంధ్యావందనానంతరము కూడ వైశ్వదేవాదులు చేసి రాత్రి యియ్యవలసిన నక్తబలిని యియ్యవలెను. యెట్లనగా శ్రుతి॥ యేభూతాః ప్రచరంతి దివానక్తం బలిమిచ్ఛంతోవితు దస్య ప్రేష్యాః। తేభ్యోబలింపుష్టి కామోహరామి మయి పుష్టింపుష్టి పతిర్దధాతుస్వాహా॥ స్మశానవాసియగు కాలాగ్నిరుద్రునకు భృత్యులైనట్టిన్ని బలులను కోరుచుండి రాత్రింబగళ్ళు సంచరించుచున్నట్టిన్ని యేభూత సముదాయముకలదో అట్టివాటికొరకు నాకు పుష్టి కలుగు నిమిత్తము బలిని యిచ్చుచున్నాను. యిందువలన పుష్టి నిచ్చు అధికారియైన కాలాగ్నిరుద్రుడు నాకు పుష్టి నొసంగుగాక అని దివారాత్రులు సంచరించు భూతముల నుద్దేశించి బలియియ్యబడుచున్నది. ఆపిమ్మట అతిథ్యాది తృప్తిమూలముగా భుజించుచున్నారు. యిట్లు ప్రతిదినము దివారాత్రులు జరిగించునవి నిత్యకర్మలుగా యున్నవి. నిత్యకర్మలుగాక యితరకాలములయందు చేయునట్టి కొన్ని యజ్ఞాదులున్ను-కలవు. నూతన ధాన్యాదులు అనేక జీవహింసా పూర్వకముగా పండి వచ్చినవగుటచే వాటిని వృథాగా భుజించకూడదు. అందుకు ప్రాయశ్చిత్తముగా వర్షఋతువులో వచ్చు నూతన ధాన్యాదులకు శ్యామాకాగ్రయణమున్ను శరదృతువులో వచ్చు నూతన ధాన్యాదులకు వ్రీహి ఆగ్రయణమున్ను వసంత ఋతువులోవచ్చు నూతన ధాన్యాదులకు యవాగ్రయణమున్ను అను యజ్ఞాదులు చేసిన్ని ద్విజాతులు

నూతన ధాన్యాదులు అనుభవించవలెను. పైన వివరించినవన్నియు శూద్రాదులున్నూ వేదమంత్ర రహితముగా చెయ్యవలశియే యున్నది. వివిధమాంసాహారులై మూర్ఖులైన కొండకోయలు నాయకులు మొదల యినవారలు సగా యిప్పటికిన్ని నూతన ధాన్యాగమకాలములయందు యేదో వకరోజున గూడెంలో వారలందరుకలిసి కొత్తలువేయుటయను కార్యము చేయుటలో నూతనధాన్యాదులుపచనము చేసి వారు ఆరాధించే యేకొండదేవతకో నివేదనలేక సమర్పణ చెయ్యనిదే నూతనధాన్యాదులు అనుభవించరు. భూమిమీాద ప్రాకెడి అనేక జ్ఞానాజ్ఞానకృత జీవహింసాదోష నివృత్తికొరకు ప్రాకెడి జంతువులలో అగ్రగణ్యముగానున్న సర్పాదుల నుద్దేశించి శ్రావణపూర్ణిమ మొదలు మార్గశిరపూర్ణిమ వరకు నిత్యము ధానా, సక్తు మొదలయినవాటిచే బలుల నిచ్చుచుండుటయున్నూ సర్ప బల్యుత్సర్జనమున్నూ జరిగించెదరు. అట్లు జరిగించలేని సామాన్యులందరు ప్రతి కార్తీక శుద్ధమందు నాగుల జన్మదినముందుగాని శ్రీసుబ్రహ్మణ్య జన్మదినమగు ప్రతి మార్గశిర శుద్ధ షష్ఠియందుగాని సర్పబలి ప్రత్యామ్నాయము సర్పపూజ జరిగించబడుచున్నది. ప్రతి మార్గశిరపూర్ణిమయందు శ్వానబలి ప్రత్యామ్నాయము కుక్కలకు కుడుములు వెయ్యబడుచున్నది. మరియు పైదోషాదుల న్యూనతారతమ్య ప్రాయశ్చిత్త సర్వభూతతృప్తికొరకు శ్రుతి॥ "ఈశాన స్సర్వవిద్యానా మీాశ్వరస్సర్వభూతానాం" అను ప్రకారము సర్వభూతాధిపతియగు ఈశానునిగురించి హోమాదులున్ను ఈశానబలిన్ని యియ్యబడుచున్నది. ఈ మొదలయిన సూక్ష్మాతి సూక్ష్మములగు దోషములకు సగా ప్రాయశ్చిత్తాదులు చేసుకొనుచుండునట్టి ఒకానొక సమర్థుడైన ద్విజుడు మాత్రమేచేయు అనేకవిధములయిన యజ్ఞాదులలో పశువధారూపమయిన శ్రుతి॥ యదగ్నిషో మీాయం పశుమాలభతే వా_ర్త్రఘ్న ఏ వాస్య సతస్మాద్వాష్యం । అస్యార్థః । అగ్నిషోమీాయం అగ్నిషో మదైవత్యంపశుం ఆలభతేహంతీతియత్ తత్ అస్యయజమానస్య

పాప్ర్తిఘ్నః పాపహారీతస్మాత్ తస్మాత్కారణా దేవావస్యం భక్ష ణార్హం అగ్నిషోమీయ పశ్విడామాంసభక్షణీ యమితి యాజుషశ్రుతి॥ అనగా అగ్నిషోమీయ పశ్వునుజంపుట యజమానుని పాపముచు జంపుట గావున అగ్నిషోమీయపశ్విడామాంసము అవస్యము భక్షణీయ ముగా నున్నది. అట్టి యజ్ఞాదులు చేసినన్ని తిరిగి వాటిలో సంభవించు జ్ఞానాజ్ఞాన కృతములగు దోషములకు ప్రాయశ్చిత్తార్థముగా దక్షిణ సహితాన్నదానాదులు చేయుచున్నారు. శ్లో॥ అన్నహీనోదహేద్రాష్ట్రిం మంత్రహీనం తథర్త్విజం ఆత్మానం దక్షిణాహీనః నాస్తియజ్ఞ సమో రిపుః॥ అను మత్స్యపురాణోక్త వచనము ప్రకారము మంత్రద్రవ్యాద్య శక్తులు పిష్టపశుయజ్ఞము చెయ్య నిర్ణయించుకొనిన మాత్రముచేతను పై విషయములలో సమర్థులయినవారలు కొందరు మాత్రమే యజ్ఞాదుల యందు చేయుపశువధ దోషమనుట భావ్యముకాదు. సనాతనులు మరణ పర్యంతము తాముజేయు హింసాపూర్వక జీవనవిధిలోనివియగు అనేక దోషములకు ప్రాయశ్చిత్తరూపములగు అనేకవిధములయిన యజ్ఞాదు లలో యథాశక్తిగా యేకొన్నియైనను చేయుచు భ - గీ 4 అ 31 శ్లో॥ యజ్ఞశిష్టామృత భుజోయాంతి బ్రహ్మ సనాతనం। నాయం లోకో స్త్య యజ్ఞస్యకుతోన్యః కురుసత్తమ॥ యజ్ఞశేషమగు పదార్థము అమృతమును భుజించుచుండుటచే క్రమక్రమముగా పవిత్రవంతులై సనాతనమైన బ్రహ్మపదము నొందుదురు. అట్టివాటిలో యేమిన్ని జేయని వారికి ఈలోకమే లేదు. అట్టివానికి పరలోక మెక్కడిది? యజ్ఞాదులు చేయుట స్వర్గమునందు ఊర్వశి రంభాదుల సంభోగార్థమే నని పరిహ సించుట భావ్యముకాదు. యజ్ఞములు చేశినవారందరు స్వర్గమునందు ఊర్వశి రంభాదులతో సంభోగించి తీరవలయునని విధిలేదు. స్వర్గమునకు వెళ్లినవారిని కామవిరాగ దృఢీకృతబుద్ధి యోగ్యత పరీక్షార్థము రంభా దులు నియమించబడి యుండిరి. అట్టికామ భోగములకు లోబడక దృఢ మనస్కులై యున్నవారలు ఉత్తమ పదవులగు దేవత్వ ఇంద్రత్వాదులు

పొందుదురు. కామలంపటులై అట్టి భోగముల కాసించిన వారలు తిరిగి హీన జన్మలకు పాత్రులగుదురు. యిందుకుదాహరణ మేమనగా అరణ్యవాసములోనున్న పాండవులలో అర్జునుడు ఇంద్రలోకముకు వెళ్లినప్పటికిన్ని ఊర్వశిచే భోగార్థము కోరబడినన్ని చిత్త చంచలనములేక నిరాకరించి గౌరవ పాత్రుడాయెను. నూరుయజ్ఞములు చేసి ఇంద్రపదవి సంపాదించుకొనిన నహుషుడు కామేచ్ఛచే పతివ్రతయైన శచీదేవిని మోహించి ఇంద్రపద భ్రష్టుడై అజగరజన్మ పొందెను. గనుక ధర్మవిరుద్ధముగల కామేచ్ఛ ప్రపంచములోనున్న స్వర్గాదుల యందున్నూ యింత నిగ్రహించగలిగిన అంత యోగ్యత కలుగును. భ. గీ. అ 9 శ్లో 20 త్రై విద్యామాం సోమపాః పూతపాపా యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయంతే॥ అనగా సోమపానముచేశి పాపపరిహారము చేసుకుని పవిత్రులైన వారలు స్వర్గాది భోగములనుభవించి 'త్రైగుణ్యవిషయా వేదా' అనునట్టి త్రిగుణములనే బోధించు త్రైవిద్యాను వర్తులు "క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి" అనగా తమపుణ్యము మగియుటతోడనే తిరిగి మర్త్యలోకములో జన్మించుచున్నారు. యిట్టికర్మలు చేసి విరామము లేని జన్మలనెత్తుటకంటె కేవల జ్ఞానవంతులై యుండగూడదాయనుట సరికాదు. ఏమనగా భ. గీ 3 అ 4 శ్లో॥ నకర్మణా మనారంభాన్నైష్కర్మ్యం పురుషోశ్నుతే। నచసన్యసనాదేవసిద్ధిం సమధిగచ్ఛతి॥ అనగా కర్మల ననుష్ఠించకపోవుట వలననే పురుషులకు మాన్యతకలుగదు. కర్మలను విడచినమాత్రము ననే జ్ఞాననిష్ఠగలుగదు కాబట్టి భ. గీ. 18 అ 5 శ్లో॥ యజ్ఞదానతపః కర్మనత్యాజ్యంకార్యమేవతత్। యజ్ఞోదానం తపశ్చైవ పావనాని మనీషిణాం॥ యజ్ఞములు దానములు తపస్సు అనువాటిని వదిలిపెట్ట కూడదు. అవిమనుష్యులను పవిత్రులనుగా జేయును. అట్లు పవిత్రులై క్రమక్రమముగా నుత్తమోత్తమ జన్మల నెత్తుచుతుదకు మోక్షమును నొందుదురు. యజ్ఞములు, తపస్సును, యిదివరలో వివరించబడెను. యికను దానము అనగా యితరులకు అన్నాది పదార్థముల యిచ్చు

టమై యున్నది. ఆహారముగా నుపయోగించు వ్రీహి, యవాది రూపముగానున్న సాత్వికప్రాణులను బ్రాహ్మణుల కుపయోగించుటచే గాని యితరులచే బ్రాహ్మణులకు యివ్వబడిగాని సద్గతినొందును. కిరాతకులకు హీనజాతులకు అపాత్రులకు ఆహారముగా నుపయోగించబడిగాని యితరులచే నియ్యబడిగాని దుర్గతినందును. ఆప్రాణులు అపాత్రుల కొరకివ్వబడితిమిగదాయనిదుఃఖించును. అందుకు కారకులెవ్వరో ఆహింసాదోషమును అనుభవింతురు గనుక పాత్రతయెరిగి దానము చెయ్యవలయును ఉ. గీ 3 అ 21 శ్లో॥ తస్మాద్బ్రహ్మ విదేదేయం యద్యస్తి వస్తుకించిత్ । కుక్షౌతిష్ఠతి యస్యాన్నం యోగాభ్యాసేన జీర్యతే । సనిస్తరతిదాతారం దశపూర్వాన్ దశాపరాన్॥ అనగా బ్రహ్మవిదులైన వారలకు యివ్వబడు అన్నాదిపదార్థములు యిచ్చువారికి తనతో గూడ దశసంఖ్యతో గూడినపూర్వాపరులు తరించుదురు. ఒకవేళ హీనజాతులకు అన్నాదికమివ్వవలసి వచ్చినయెడల వారలచే యేస్వల్పకార్యమునైన చేయించి యివ్వవలశిన విధియైయున్నది. యింకను విశేషముగా చర్చించవలశియున్నను విరమించుటయైనది.

గ్రామదేవతలు, జాతఱలు.

శూద్రాదులు "ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజంతే తామసాజనాః" అను గీతావచన ప్రకారం క్షుద్రశక్తులు మొదలగువాటినిన్ని ప్రాణిలయ కారకములగు కాళి, దుర్గ మొదలగు ఉగ్రశక్తులనున్నూ ఆగమశాస్త్రవిధుల ననుసరించి ఆరాధనచేసి వాటివాటికి ప్రీతికరములగు మధుమాంసాదులు నివేదించి వారలు భుజించుట సనాతనాచారముగానున్నది. మరియు ప్రతిగ్రామముగానిపట్టణముగానిప్రథమములో నిర్మించు నప్పుడు గ్రామదేవత యను వకశక్తిని ప్రతిష్ఠించి వివిధనామములతో పేర్కొనుచు ఆరాధించుచుండుట ఆసేతుహిమాలయపర్యంతము ఆచరణలో నున్నది. పూర్వము కూడ రావణునిలంకా పట్టణ గ్రామదేవతయగు లంకిణి యనునది సుందరకాండ తృతీయ్యసర్గ శ్లో॥

30॥ అహంహీనగరీ లంకాస్వయమేవ ప్లవంగమ, సర్వతః పరిరక్షామి హ్యేతత్తేకథితం మయా॥ అనుప్రికారము నేను యీలంకాపట్టణము రక్షించునట్టి కామరూపముగు శక్తినైనాచేత రక్షించబడు చున్నదని చెప్పుచు శ్రీ హనుమంతుని అడ్డగించెను. యిదివరలో చెప్పిన శృతి 'ఏభూతాః' అనువచనాను సారము భూతనాథుడగు కాలాగ్ని రుద్రుని పరివారములగు అసంఖ్యాతములగు శక్తులు పగలురాత్రియు బలి నపే క్షించి తిరుగుచుండును. గరుడపురాణము 21 అధ్యాయములో నుదహ రించిన ప్రికారము ప్రాణులప్రాణాపహరణాధి కారముగల యమాజ్ఞా వశవర్తనులై వివిధరోగ రూప బాధకములైన క్రూరశక్తులనేకములు కలవు. అట్టిశక్తులచే 'యమస్య కరుణానాస్తి' అను ప్రకారము విశూచి, మశూచి మొదలయిన రోగరూపబాధకములై ప్రాణులను లయింప జేయుచుండును. అట్టివ్యాధులు ప్రబలిన వెంటనే ప్రజలు ప్రాణభీతిచే గ్రామదేవతా పూర్వకమైన వివిధశక్తులను ఆరాధించివాటిని శాంతింప జేయుటకు జాతరలందు తమప్రాణాపాయ రక్షణార్థము పశ్వాదులను బలియిచ్చుచున్నారు. ప్రాణిసమూహమును పీడించు రాక్షసాంశను గల అనేకపేర్లతో వర్తించుక్రూరశక్తులకు వాటివాటితారతమ్యమునను సరించి ఫలాన్నపశ్వాదులలో వేటినయినను బలిరూపముగా సమర్పిం చిన అవి తృప్తినంది తొలగిపోవును. తనను కరువవచ్చు కుక్క మొద లగువాటికి అన్నాదిపదార్థములు సమర్పించిన తొలగిపోవును. తమ మీదికివచ్చు వ్యాఘ్రాదులకు మాంసాదులుసమర్పించినతొలగిపోవును. ద్రవ్యార్థముతననుహింసించసిద్ధపడుచోరునికితనవద్దనున్న ద్రవ్యమంతయు యిచ్చి వేడుకొనినవాడుసంతసించివెళ్ళును. అదేవిధముగాతమకుమారుగా యివ్వబడిన పశ్వాది బలులచే ఆయాశక్తులుసంతసించి వెళ్ళును. కొంకా యలు మొదలయినవి యిచ్చిన జాలదా జీవహింస మెందుకనిన కొంకా యలు మొదలయినవి ప్రాణిసమూహములోనివె నని యిదివరలో చెప్పి యుంటిమి, అయినను వేటివేటిచే యేయేశక్తులు తృప్తినంది సంతసించి

వెళ్ళునని శాస్త్రాధారము కలదో వాటివాటి చేతనే తృప్తినందించ వలెను. యిదివరలో ప్రభుత్వమువారి రక్షణాసైన్యము వచ్చినప్పుడు వారలు కోరిన ప్రకారము బలిసియున్న చూడిఆవులను సమర్పించక తప్పించుకొన గల్గిరా? బలి నపేక్షించు క్రూరశక్తులైనను మనుష్యులు తినునట్లుగా మాంసాదులను అనుభవించుటలేదు. చూచి సంతసించు నవి గాయున్నవి. ఏమనగా తమ అధికారియైన యమాజ్ఞ ప్రకారము అనేక జీవులను దుష్ట శరీరములనుండి తొలగించ గలిగితిమి గదాయని సంతసించునవిగా యున్నవి. యిదివరకు ద్విజాతులు చేయు యజ్ఞాముల యందలి పశువధాదులవలెనే అట్టి జాతరలు మొదలగు వాటియందు బలిరూపముగా సమర్పించబడిన పశ్వాదులకును ఉత్తమ లోక ప్రాప్తి కలుగును. ప్రాణాపాయ రక్షణలో సయితము పశ్వాదులను బలిరూప ముగా హింసించ వచ్చునా ? యనిన తానుగాక యితరులు యెవరు గతించినను అంగీకరించును గాని "తన చావుమునగము గ్రుంగుట" యనునట్లుగా తనచావున కంగీకరించు వారుండరు. 'జంతునాం నర జన్మ దుర్లభ'మను ప్రకారముగా మనుష్యుడుగానున్న తనకంటె పాపాధిక్యముచే తక్కువ దర్జాలోనుండు పశ్వాదులు బలులచే, తనను రక్షించుకొనిన పిమ్మట పుణ్యాపుణ్య విచారణ జ్ఞానముగల మను ష్యుడు జీవకోటికి అనేకవిధముల తృప్తి గలిగించునట్టి పనులను చేయ గలుగును. యుద్ధాములయందు ప్రభువు తప్ప యితరులు ప్రభువు రక్ష ణార్థము యందరు గతించినను వారిజోలితలపెట్టు వారుండరు యేమ నగా ప్రభువు జీవించియుండిన యడల తిరిగి దేశముకు దేశప్రజలకు అనేక ప్రుపకారరూప పుణ్యము చెయ్యగలుగును. ఏకచక్రపుర వాసులగు బ్రాహ్మణులు బకాసురునిచే శ్వేచ్ఛగా చంపబడుచుండి వానివలని బాధసహించలేక వానిని వేడుకుని యింటివరుస ప్రకా రము రోజుకుఒక్క యింటిలో ఒక్కమనిషినిన్ని యంకను కొన్ని పశ్వాదులు అన్నాదికమున్ను ఆహారార్థము యిచ్చునట్లు కట్టడి చేసు

కొని ఆప్రకారము నిత్యము జప్పించు చుండుటచే వారలు జీవహింసాపరులగుదురా? వివక్షత లేక అందరూ చంపబడుటకంటె అట్టి కట్టుబాటు చేసుకొనుట జీవహింస యగునా? వేదవిధి ననుసరించి బ్రాహ్మణాదులుకూడ అట్టి క్షుద్రశక్తులకు ఆరాధన రూపముగా పశ్వాదుల బలి రూపముగా హింశించవచ్చునా యనిన శ్లో॥ దేశభంగే ప్రవాసేవా వ్యాధిషువ్యసనే ష్వపి రక్షేదేవ స్వదేహాని పశ్చాద్ధర్మం సమాచరేత్॥ అను పారాశరవచనానుసారము ప్రాణరక్షణ చేసుకుని పిమ్మట ధర్మమాచరించ గలుగును. అయినను గౌరి, లక్ష్మి,సరస్వతి మొదలగు శాంత శక్తులనారాధించువారలు క్షుద్రశక్తులకు భయపడనక్కరలేదు. యేమనగా సమస్తశక్తులు వారిపరి వారములుగా నుండును. కలకత్తాలో శ్రీమహాకాళీశక్తికు కుడిచేతిలో ఖడ్గమున్నూ, ఎడమ చేతిలో ఖండించిన మనిషి శిరస్సున్నూ యుండినట్లు ఉగ్రముగా ప్రతిష్ఠించబడియుండి ఇప్పటికిని ప్రతిదినము మాంసనివేదన జరగుచున్నది. గనుక అట్లు పశ్వాదులను బలుల మూలముగా హింసించినను శ్లో॥ తస్యాం యేహ్యుపయుజ్యంతే ప్రాణినో మహిషాదయః। సర్వేతే సద్గతిం యాంతి ఘ్నంతాపాపంనవిందతే। యావన్న చాలయేద్గాత్రింపశుస్తావన్న హాస్యతే నతధాంబలిదానేన పుష్పధూపవిలేపనైః॥ అనుప్రకారము బలియియ్యబడు పశ్వాదులుఅన్నిటికిసద్గతిగల్గును. అయినను దానిశరీరము గగుర్పాటు పొందనిది లేకధుకతాయివ్వనిది దానిని చంపకూడదు అని నిర్ణయసింధువుకం దున్నది. యజ్ఞాదులయందు సంపూర్ణ దక్షిణాసహిత బ్రాహ్మణ సమారాధన యనుశాంతి జరిగించునట్లే జాతరలందును కుంభము అను అపరిమితాన్నపురాశిని పోసి నివేదించి దీనానాథ జనులకు వినియోగించెదరు. మాంసాహారప్రియులైనశూద్రాదులు సగా దైవపితృ కార్యములయందే తప్పయితరకాలములయందు వృథాపశుహింసాపూర్వకమాంసాహారులు కాకూడదు. శ్లో॥ యావంతి పశురోమాణి తావత్కృత్వో౽పమారణం వృథా పశుఘ్న మాప్నోతి ప్రేత్యజన్మని జన్మని॥ అను ప్రకారము

వృథాగా పశుహింసజేయువారలు వాటిరోమము లెన్నియుండునో అన్ని పశుజన్మలు యెత్తితిరిగి అదేవిధముగా మరణించుచుందురు. అట్లు మరణించుటలో కొంత సుకృతవిశేషముచే దేవ పితృ కార్యములకు మరణము సంభవించెనేని సద్గతి కలుగును. యుద్ధాదులయందు ప్రభుపురరక్షణార్థము గతించు అనేక నరాశ్వగజాదులను గురించి యెట్లు తలపెట్టు వారుండరో అట్లే హింసాజీవనవిధియగు ఈ ప్రపంచయుద్ధములో ఆత్మరక్షణార్థము విధితప్పక చేయు హింసాదులను గురించి బ్రహ్మజ్ఞానుల వలె నటించి తప్పించుట ఆలోచనాంశము కాదు. కలరా మొదలగు వ్యాధి నివారణకొరకు వాటికి సంబంధించిన క్రిములను చంపుటకు నూతులు జలాశయములు మొదలగు వాటిలో మందులు కలుపుట కూడదనువారుందురా? ప్రసముకాలేని గర్భిణి స్త్రీవిషయములో మాతృరక్షణార్థము గర్భస్థశిశుచ్ఛేదము నంగీకరించకుందురా? శ్లో॥ అగ్నిదోగరద శ్చైవ, శస్త్రపాణిర్ధ నాపహా । క్షేత్రదారాపహర్తాచషడేతే హ్యాతతాయినః॥ అనగా నిప్పంటించుటకున్నూ విషము పెట్టుటకున్నూ ఆయుధహస్తుడై నరకవచ్చుటకున్నూ ద్రవ్యమును భూమిని భార్యను అపహరించుటకున్నూ సిద్ధపడు వీరలార్గురున్నూ ఆతతాయులన బడుదురనిన ఆపస్తంబవచనాను సారము యిట్టి వీరలను దండించుట రాజులకు విధియైనప్పటికి హఠాత్తుగా అట్టిపనులకు సిద్ధపడువారిని యెట్టి దయామయుడైనను తన శక్తికొలది అట్టివారికి తగిన హింసగాని వధగాని చెయ్యకుండునా? గనుక అవశముగానున్నప్పుడు అధిక దోషములను వదలి స్వల్పదోషములను చేయుచు అట్టి స్వల్పదోషములుగల వాటికిన్ని యథాశక్తి ప్రాయశ్చిత్తాదులు చేసికొనుచు జీవయాత్ర గడుపుకొనుట విధియైయున్నది. రాజులున్నూ రాజాజ్ఞావర్తులున్నూ గోబ్రాహ్మణరక్షార్థము మృగములను వేటాడుటవలన దోషము లేదు. శ్లో॥ క్షత్రియాణాంచ యోదృష్టోవిధి స్తమపిమేశ్శృణు । వీర్యేణోపార్జితం మాంసం యథాభుంజన్ నదుష్యతి । అరణ్యాస్సర్వదైవత్యాః ప్రోక్షితా

స్త్రపసామృగాః । అగస్త్యేన పురారాజన్ మృగయాయేన ప్రోక్ష్యతే । నాత్మానమపరిత్యజ్య మృగయానామ విద్యతే। సమతామేతి సంగమ్య భూతంహన్యాతిహంతివా । అతో రాజర్షయ స్సర్వే మృగయాం యాంతి భారత । నహిలిప్యంతి పాపేన న చైతత్పాతకం విదు॥ రితి శ్రీమహా భారతే యనుశాసనిక పర్వణ్యుక్తం. రాజులు తమశక్తివలనసంపాదించ బడిన మాంసభక్షణవలన దూషించబడరు. సర్వదైవత్యములగు అరణ్య మృగములను అగస్త్యులవారిచే ప్రోక్షించబడెను. వారిచే వేట ప్రసిద్ధి కెక్కెను. తనను విడిచి వేట యనునది లేదు. తాను వాటిని చంపను వచ్చును. అవి తననున్నా చంపవచ్చును. అందువలన రాజర్షులందరు వేటాడుదురు. అందువలన పాపము నొందరు గనుకనే హరిశ్చంద్రాదు లున్నా పూర్వము వేటాడియుండిరి. కుక్కలు మొదలగు వాటిచే వేటాడించినను దోషములేదు. ప్రత్యక్ష వధకంటె గొర్రెలు మేకలు కోడిపుంజులు మొదలగు అన్యోన్యకలహముచే మరణించినవాటినిభక్షిం చిన శూద్రాదులకు దోషములేదు. పుచ్చిన ధాన్యాదులను నల్లులు మొదలగువాటినిన్ని పోగొట్టుటకు యెండలో వేయుటచే దోషములేదు. దోమలు ఈగలు మొదలైన వాటినిగురించి ధూపద్రవ్యము లుపయో గించిన దోషములేదు. దేవమందిరములవద్దను దేవతాప్రీతికొరకున్నా వుంచబడు దీపములలో మరణించు క్రిమిహత్యాదోషము కర్తకు జెందదు. సర్వజనోపయోగమయిన కోనేళ్ళు తటాకములు మొదలగువాటిలో పడి మరణించువారి హత్యాదోషము కర్తకుజెందదు. యిట్లు యింకను సూక్ష్మాతి సూక్ష్మములు గ్రహించుకొనవలెను. యింతవరకు వివరించిన వన్నియు హింసాదులున్నా వాటికి ప్రాయశ్చిత్తాదులున్నా అయి వున్నవి.

యికను అహింసయేదనగా నిర్నిమిత్తముగా యెట్టిప్రాణికిని హింసగాని వధగాని చెయ్యకుండుటయు విధితప్పనినిమిత్తము గలిగి నప్పుడైనను సాధ్యమయినంతవరకు హింసగాని వధగాని చెయ్యక

తప్పించుకొనుచున్నా అట్లు చేయువాటిలోకూడ అధిక దోషములుం గలవాటిని వదలి స్వల్పదోషములుగలవి చేయుచున్నా అట్టి స్వల్ప దోషములకు సగాయిదివరలో ఆయా సందర్భములలో శృతిస్మృత్యా దులలోనుంచి వివరించిన ప్రకారము యథాసంభవముగా ప్రాయశ్చిత్తా దులు చేసికొనుచు కాలము గడపువా రందరున్నూ అహింసాపరులై యగుదురు.

నిత్యమువారు చేయు జీవహింసలు యేవియోవాటికి ప్రాయ శ్చిత్తములు చేసికొనుట యెట్టిదోజీవితకాలములోనే యెరుగని వారం దరు మిక్కిలి దోషయుక్తమయిన హింసాపరులైయగుదురు. ఈప్రపంచ ములో నూటికి 99 గురు జీవహింసాపరులున్నూ వృథా మాంసాహారు లున్నూగానున్నారు. ఇట్టిస్థితిలో జీవహింస చెయ్యకుండ ప్రచారము చేయుటతో తృప్తినొందక ప్రభుత్వమువారిచే శాసనములుకూడా చేయించసిద్ధపడుట అవివేక మూలము.

అనేకవిధములయిన జీవహింసాపరులైన సంగతి తాము గుర్తించ లేకయుండిన్ని సూక్ష్మాతిసూక్ష్ములైన హింసలు సగా కనిపెట్టి అట్టి వాటికి యథాశక్తిగా ప్రాయశ్చిత్తాదులు చేసికొనుచు జీవయాత్రగడపు చుండు అహింసాపరులైన సనాతనులకు అహింసావిషయము బోధించుట యెట్లున్నదనగా ప్రసిద్ధవ్యభిచారస్త్రీ కుల స్త్రీకి పాతివ్రత్యముబోధ చేయ సిద్ధపడినట్లుండును.

ఉ॥ గీ 2 అ. 51 శ్లో॥ యథాఖరశ్చందన భారవాహో భారస్యవాహోనతు చందనస్య ఏవంహి శాస్త్రాణి బహూన్యధీత్యసారం నజానన్ ఖరవద్వహేత్సః॥ చందనపు కట్టెలను మోయుచున్న గాడిదె చందన గంధమును తెలుసుకోనని విధముగ, అనేకములయిన శాస్త్ర ములు చదివిన్ని వాటిసారమునుగ్రహించలేనివాడు గాడిదతో సమానుం డనియున్నది.

శ్లో॥ పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః। త్రాహిమాం కృపయాదేవ శరణాగతవత్సల। అన్యథాశరణంనాస్తిత్వమేవశరణం మమ।తస్మాత్కారుణ్య భావేన రక్షరక్ష సదాశివః

శ్లో॥ స్వస్తి ప్రజాభ్యః పరిపాల యంతాంన్యాయేన మార్గేణ మహీం మహీశాః గోబ్రాహ్మణేభ్యశ్శు భమస్తు నిత్యం లోకాస్సమస్తా స్సుఖినోభవంతు॥

సనాతనధర్మ నిర్ణయ రూపమైన స్మృత్యా
స్మృత్యర్థ వివేకము అను గ్రంథము
సర్వము సంపూర్ణము.
ఓం తత్సత్ బ్రహ్మార్పణ మస్తు.